ఈనాడు

కరీంనగర్ 15-8-2019 గురువారం సిటీ సంపుటి 46 సంచిక 6

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50. పేజీలు 18+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

Reliance Growth is Life

స్టోర్ ఉదయం 9 గంటలకు తెరవబడుతుంది

ఇప్పుడు ఇండియా మారుతుంది

Reliancedigital
PERSONALISING TECHNOLOGY

NOW OPEN AT:
- KHAMMAM, YST MALL, OLD REVATHI THEATRE
- KAMAREDDY, BESIDE MUNICIPAL OFFICE, MAIN ROAD

SHOP ANY ELECTRONICS AT MY JIO STORE | Jio DIGITAL LIFE

డిజిటల్ ఇండియా సేల్

15% క్యాష్‌బ్యాక్*

నేడే ఆఖరి రోజు

మునుపెన్నడు లేని ధరలు

32 (81 cm) LED TV
No Conditions Apply | 2 Year WARRANTY
₹7 990/- EMIs of ₹1 331/-*

32 (81 cm) ANDROID OS SMART LED
No Conditions Apply | 2 Year WARRANTY
₹10 990/- EMIs of ₹1 665/-*

40 (101 cm) 40R300 TCL FULL HD LED
3 Year WARRANTY
• 20W Dolby Sound • HDMI X 3
₹17 990/- EMIs of ₹1 499/-*
FREE** Reconnect Soundbar with sub woofer worth ₹9 990/-

ఎన్నడూలేని ఉత్తమ డీల్స్

SEMI AUTOMATIC 8.2 kg
• Air Dry
• Active Soak • Lint Filter
• Rust and Shock Proof Plastic Body
₹7 990/- EMIs of ₹799/-*

NEW LAUNCH SAMSUNG M40
• 16 cm (6.3) Infinity O Display
• 6 GB RAM + 128 GB ROM
₹20 490/-
AND GET Double Data Offer*

BEST BUY ONEPLUS 7 & 7 PRO
7 Starting from ₹32 999/-
7 PRO Starting from ₹48 999/-
AND GET Jio Benefits worth ₹9 300/-*

10% క్యాష్‌బ్యాక్* + 5% క్యాష్‌బ్యాక్*
HDFC BANK
Debit /Credit Cards & all EASYEMI
నగదు కార్డ్ సులభ ఇఎంఐ

BREAKFAST COMBO
POP UP TOASTER + HAND BLENDER + ELECTRIC KETTLE
~~₹5 597/-~~
₹1 599/-

AMAZON ECHO DOT 3RD GEN
₹2 999/-
FIRE TV STICK WITH ALEXA VOICE REMOTE
₹3 199/-

ఇప్పుడు ఆన్‌లైన్‌లో కూడా షాపింగ్ చేయండి: reliancedigital.in

55 (140 cm) 55R500 TCL UHD SMART LED
3 Year WARRANTY
₹39 990/- EMIs of ₹3 333/-*
FREE** LED TV worth ₹14 990/-

49 (124 cm) LG UHD SMART LED
2 Year WARRANTY
₹49 990/- EMIs of ₹3 999/-*
ADDITIONAL 5% CASH BACK

65 (165 cm) TCL androidtv UHD SMART
3 Year WARRANTY
₹59 990/- EMIs of ₹4 999/-*
FREE** JBL Soundbar worth ₹11990/-

NEW LAUNCH LG W30
• 15.90 cm (6.26) HD+ Dot Display
• 12 MP + 13 MP + 2 MP Triple Camera
• 3 GB RAM + 32 GB ROM
₹10 499/-
AND GET 5000 mAh Powerbank at ₹149/-* + Philips earphone at ₹99/-*

BEST BUY XIAOMI REDMI NOTE 7 PRO
• 16 cm (6.3) FHD+ Dot Notch Display
• 48 MP + 5 MP AI Dual Rear Camera
Starting From ₹14 699/- Including Tempered Glass
AND GET ₹2 400/-* Jio Instant Cashback + Double Data*

LIMITED OFFER + EXCLUSIVE DEAL
OPPO R17
• 16.3 cm (6.4) Waterdrop Screen
• 8 GB RAM + 128 GB ROM
~~₹24 499/-~~
₹19 999/-
AND GET 10000 mAh Powerbank at ₹199/-*

MS Office BEST DEAL INTEL® Core™ i3 LAPTOPS
• 4 GB RAM • 1 TB HDD
• 39.6 cm (15.6) FHD Screen
• Windows 10
Starting From ₹29 999/-* EMIs of ₹3 334/-*
*Net Effective Price

THIN & LIGHT MS Office LENOVO S340 1TIN
• 8 GB RAM
• 1 TB HDD + 128 GB SSD
• AMD Radeon™ Vega 5 Graphics
• 35.5 cm (14) FHD Screen
• Windows 10
3 YRS ADDITIONAL WARRANTY WORTH ₹8990/- @ ₹999/-
₹42 999/- EMIs of ₹4 778/-*
FREE** JBL GO 2 worth ₹2 999/-*

MS Office DELL 3576
• 8 GB RAM
• 1 TB HDD + 256 GB SSD
• 39.6 cm (15.6) FHD Screen
• Windows 10
₹48 199/- EMIs of ₹5 355/-*
AND GET Jio Router Plus Data worth ₹5 440/- at 199/-*

THIN & LIGHT MS Office HP 15 CS1000
• 8 GB RAM • 1 TB HDD
• 2 GB Graphics Card
• FHD Screen
• Windows 10
SAVINGS OF UPTO ₹38 500/-
₹59 999/- EMIs of ₹6 667/-*
FREE** HP Deskjet 2131/2132 AIO Printer & JBL Portable BT Speaker GO 2 & Itek Voice Enabled Smart BT Headphone worth ₹10 264/-

HP 419 INKTANK PRINTER
₹13 499/-
AND GET iTek Headphone MSD Edition worth ₹2 999/- at ₹499/-

SAMSUNG
15% ADDITIONAL CASH BACK*
HDFC BANK | ICICI Bank Credit Cards | AXIS BANK

FRONT LOAD
RECONNECT 6 kg ₹16 990/- EMIs of ₹1 416/-*
LG 6 kg ₹27 990/- EMIs of ₹2 333/-* Under Exchange
IFB 8 kg ₹35 490/- EMIs of ₹2 958/-* Under Exchange

TOP LOAD
WHIRLPOOL 7 kg ₹15 990/- EMIs of ₹1 333/-* Under Exchange
SAMSUNG 6.5 kg ₹18 490/- EMIs of ₹1 541/-* Under Exchange
LG 7 kg ₹21 490/- EMIs of ₹1 791/-* Under Exchange

DIRECT COOL
WHIRLPOOL 190 L ₹12 990/- EMIs of ₹1 083/-* Under Exchange
SAMSUNG 190 L BASE DRAWER ₹15 990/- EMIs of ₹1 333/-* 4 STAR Under Exchange
LG 190 L BASE DRAWER ₹16 490/- EMIs of ₹1 374/-* 4 STAR Under Exchange

FROST FREE
WHIRLPOOL 245 L ₹19 990/- EMIs of ₹1 666/-* Under Exchange
LG 260 L ₹21 490/- EMIs of ₹1 791/-* Under Exchange
SAMSUNG 253 L ₹21 990/- EMIs of ₹1 833/-* Under Exchange

Reliance resQ | వారంటీ పొడిగింపు | సర్వీసింగ్ మరియు మరమ్మతులు | అనేక ఫైనాన్స్ సదుపాయాలు లభిస్తాయి | kotak | HDB FINANCIAL SERVICES | HDFC BANK | IDFC FIRST Bank | BAJAJ FINSERV | TATA CAPITAL

VISIT US AT: KARIMNAGAR: OPP. SRR GOVT. COLLEGE, VIVEKANANDAPURI PH: 0878-2228418/19 • KHAMMAM: RR COMPLEX, BESIDE DISTRICT COURT, VYRA ROAD, KHANAPURAM PH: 0874-2248221/23 • NALGONDA: METRO COMPLEX, PRAKASSAM BAZAR, NEAR MAISAIH STATUE PH: 08682 231170/73 • WARANGAL: JAKOTIA COMPLEX, POCHAMMAMAIDAN, OPP RATNA HOTEL, MGM ROAD PH: 0870 6668100 /200 • HANUMAKONDA: KAKATIYA UNIVERSITY CROSS ROAD, LASHKARSINGARAM VILLAGE, NAYEEMNAGAR PH: 0870 2444400/10 • HANUMAKONDA: ASIAN SRIDEVI MALL, FIRST FLOOR PH: 0870-2461100/56200 • SIDDIPET: OPP GOVT HIGH SCHOOL, MOHINPURA STREET, MEDAK ROAD PH: 08547 225001/ 002 • NIZAMABAD: 2ND FLOOR, REALIANCE MALL, VINAYAK NAGAR PH: 08462-243144/145 • MANCHERIAL: CCC ROAD, THOLLAVAGU PH: 9014190528/ 9014178193 • MAHABUBNAGAR: CLOCK TOWER CIRCLE, BESIDE CMR MALL PH: 08542-242233.

*Terms & Conditions Apply. General: Offers are on selected brands & models only. Product visuals are for representational purpose only. Offers valid till stocks last. Exchange offer at the sole discretion of the company. Prices mentioned above are including all taxes. * Additional 1 Year Warranty on panel Only **Reward points are not applicable on purchases made at My JIO stores. Offers cannot be clubbed. 15% Cashback: 10% Cashback on HDFC Bank: Valid from 10th to 15th August 2019. Valid on HDFC Bank Credit Cards, Debit Cards, Credit Card EMI, Debit Card EMI & Consumer Durable Loan transactions on purchases made above ₹10 000/- at Reliance Digital & My Jio stores only. Max. Cashback of ₹1 750/- on Credit Card & Debit card purchases & Max Cashback of ₹2 500/- on Credit & Debit card EMI & Consumer Durable Loans. This offer cannot be clubbed with Brand EMI Cashback offer. 5% Cashback: 5% Cashback from Reliance Digital & My Jio stores applicable on select brands & models from 10th to 15th August, 2019. Cashback in form of "I Owe You Coupons". The I Owe You coupons can be redeemed from 3rd September to 30th September, 2019 on your next purchase at Reliance Digital or My Jio stores provided the bill value of your next purchase should be 3 times of the coupon value. Finance: EMI offer wherever applicable is at the sole discretion of the financing company. Tenure of EMI varies from company to company. Down Payment & Processing Fees as applicable. 0% Interest available on paper finance only on select models. All disputes are subject to the jurisdiction of the courts in Mumbai only. **GST will be applicable on all the FREE products.

TMC's GRAND ELECTRONICS SALE

TMC
Touching Homes & Hearts

TMC wishes you a glorious Independence Day and a joyful Raksha Bandhan!

₹1* DOWN PAYMENT

HDFC BANK
We understand your world

10% INSTANT DISCOUNT*

Biggest Offer Ever
Get 10% Instant Discount with HDFC Bank Debit & Credit Cards
Min. transaction: ₹17,000; Max. of ₹2,000 per card account. Offer period: 10th - 19th August 2019.
Offer also applicable on EMI Trxn. in the form of Cashback credited within 90 Days.

LED 32" MRP: ₹18,300 — **50% OFF**
Sale Price ₹8,990 + 10% Instant Cashback*

LED 50" MRP: ₹66,990 — **53% OFF**
Sale Price ₹30,990 + 10% Instant Cashback*

LED 55" MRP: ₹68,999 — **55% OFF**
Sale Price ₹36,990 + 10% Instant Cashback*

Single Door — UP TO 25% OFF + 10% Instant Cashback* + get 5 products FREE worth ₹6,987
Orient Dry Iron | iball Earphones | Kitchen Slicer | 4 Non-Stick Pan Set | iball Speaker

Frost Free Starting from ₹19,990 — UP TO 25% OFF + 10% Instant Cashback* + get 5 products FREE worth ₹9,992
Prestige Rice Cooker | iball Power Bank | Kitchen Slicer | 4 Non-Stick Pan Set | iball Speaker

Side by Side Starting from ₹55,990 — UP TO 47% OFF + 10% Instant Cashback* + get 5 products FREE worth ₹9,983
Prestige Rice Cooker | iball Power Bank | Orient Dry Iron | 4 Non-Stick Pan Set | iball Speaker

Semi Automatic Starting from ₹10,990 — UP TO 25% OFF + get 3 products FREE worth ₹2,488
Orient Dry Iron | iball Earphones | Kitchen Slicer

Fully Auto. Top Load Starting from ₹15,490 — UP TO 25% OFF + 10% Instant Cashback* + get 5 products FREE worth ₹6,282
Orient Dry Iron | iball Earphone | Kitchen Slicer | 4 Non-Stick Pan Set | iball Speaker

Front Load Starting from ₹22,500 — UP TO 25% OFF + 10% Instant Cashback* + get 5 products FREE worth ₹6,282
Orient Dry Iron | iball Earphones | Kitchen Slicer | 4 Non-Stick Pan Set | iball Speaker

SAMSUNG — MOBILE A50 4GB 64GB 18,490

vivo — VIVO V15 6GB 64GB, 19,990; VIVO V15 Pro 6GB 128GB, 23,990 + 10% Instant Cashback*

mi — REDMI MOBILE NOTE 7S 3GB 32GB 10,499 + 10% Instant Cashback*

1+ — 6GB 128GB, 32,990; 8GB 128GB, 37,990; 6GB 128GB, 48,990; 8GB 256GB, 52,990 + 10% Instant Cashback*

hp — Pavilion Gaming 15DK0047TX ₹80,990 + + 10% Instant Cashback*

hp Pavilion — 15CS1000TX ₹59,990 + + 10% Instant Cashback*

acer — Intel Corei5/20GB/ 2GB Nvidia Graphics ₹55,590 + + 10% Instant Cashback*

Lenovo — 8th Gen Intel Corei3 81MV008TIN (S145) ₹33,990 + + 10% Instant Cashback*

Up to 10% Additional Cashback: ICICI Bank | HDFC BANK | AXIS BANK | SBI | Standard Chartered

Easy Finance: BAJAJ FINSERV | IDFC FIRST Bank | HDFC BANK

VISIT OUR NEW-LOOK STORES!

HYDERABAD | WARANGAL | VIJAYAWADA | VISAKHAPATNAM | RAJAHMUNDRY | TIRUPATI | GUNTUR | KAKINADA

FREE* DELIVERY — ASSURED* CASHBACK

VISIT OUR SHOWROOM

BEGUMPET Beside Rahul Automobiles.
A.S. RAO NAGAR Sri Raghavendra Chambers, LIG, Main Road.
ABIDS Lenaine Estate, Abids Main Road.
BHEL Beside SBI, Kanukunta, Ramachandrapuram.
SUCHITRA X ROADS Green Park Avenue, Beside Reliance Mart.
L.B. NAGAR Prajay Princeton Towers, Opp. R.R. District Court.
KUKATPALLY Near Mallikarjuna & Brahmaramba Theatres.
MALAKPET Municipal Colony, Main Road.
TOLICHOWKI Brindavan Colony, Tolichowki Main Road.
VANASTHALIPURAM Near Rainbow Children's Hospital.
WARANGAL Opp. SBI, Nakkalagutta, Hanamkonda.
VIJAYAWADA Surya Towers, M.G. Road, Vijayawada.
VISAKHAPATNAM Beside Manoj Textiles, Dondaparthy.
GAJUWAKA Beside Green Apple Hotel, Old Gajuwaka Junction.

Min. transaction: ₹17,000; Max. of ₹2,000 per card account. Offer period: 10th - 19th August 2019. Offer also applicable on EMI Trxn. in the form of Cashback credited within 90 Days.
*Conditions apply. *Cashback will be credited in 90 days on EMI transaction. For details, log on to www.hdfcbank.com. Offer valid only on one card per transactions. Offer applicable on select Brands and Models only. *10% Instant Discount not applicable on Samsung Mobile Phone.

*Conditions apply. **Images shown are for illustration purpose only.** Finance offer applicable at the sole discretion of financier. | **In city limits. | *Cashback on select models only.

ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

కరీంనగర్ 15-8-2019 గురువారం సిటీ సంపుటి 46 సంచిక 6 రూ. 6-50. పేజీలు 18+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో బుధవారం ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో జాతీయ పతాకంతో నటి తాప్సీ

పాఠకులకు, ప్రకటన కర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు 'ఈనాడు' స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మహోగ్ర సంగ్రామం సాగించి.. స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న మహోజ్వల ఘట్టం అది! అందుకే స్వాతంత్ర్య దినోత్సవమనగానే మనసు 'ముప్పన్నెల జెండా' అయిపోతుంది. ఈ స్వతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకం! కశ్మీరంతో సహా దేశమంతా త్రివర్ణ పతాకమే రెపరెపలాడుతుండటం ఒక విశేషమైతే.. మన ప్రజాస్వామ్య సౌధాన్ని సుదృఢంగా నిలబెట్టుకోటానికి.. ప్రతి ఒక్కరూ 'రక్షాబంధన' కంకణధారులూ అవుతుండటం మరో విశేషం!

20న జాబిల్లి చెంతకు చంద్రయాన్-2

చంద్రుడి కక్ష్యలోకి కదులుతున్న ఉపగ్రహం

12లో

జమ్మూ-కశ్మీర్‌కు మేలి మలుపు

- రాష్ట్ర విభజన, 370 అధికరణం రద్దు మంచికే
- దేశవాసులతో సమానంగా హక్కులు, ప్రయోజనాలు
- స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో రాష్ట్రపతి కోవింద్

2లో

ప్రజాకాంక్షలకు అనుగుణంగా

కశ్మీర్ అభివృద్ధి

- ఉగ్రవాదులకే స్వార్థపర శక్తుల మద్దతు
- ప్రధాని మోదీ విమర్శ
- తగ్గిన అవినీతి.. పెరిగిన నమ్మకం
- 75 రోజుల పాలనపై వ్యాఖ్య

యుద్ధం వస్తే దెబ్బకు దెబ్బ

- భారత్‌ను ఉద్దేశించి పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ దురుసు వ్యాఖ్యలు 11లో
- ప్రపంచ వేదికలపై కశ్మీర్ గొంతు వినిపిస్తామని వెల్లడి

మూడు పంటలు పండుతాయి

- కాళేశ్వరంతో రాష్ట్రం సస్యశ్యామలమవుతుంది
- ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశాభావం
- త్వరలో దేవాదుల పూర్తవుతుందని వెల్లడి
- సాగునీటి ప్రాజెక్టులపై వరంగల్ నేతలతో చర్చ
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి పరామర్శ 2లో

ఆరుబయలు అంతర్ధానం

- నూరు శాతం ఓడీఎఫ్‌గా తెలంగాణ
- ప్రకటించిన కలెక్టర్లు
- 66శాతం పంచాయతీల్లో తనిఖీలు పూర్తి 5లో

కాసులేవి కల్యాణలక్ష్మి!

- డిమాండ్‌కు సరిపోని 'ఓటాన్' చెల్లింపులు
- 90,000 మంది లబ్ధిదారుల ఎదురుచూపు

ఈనాడు - హైదరాబాద్

పేదింటి ఆడపిల్లల వివాహానికి సాయం చేయడం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి పథకానికి కాసుల కటకట ఎదురవుతోంది. ఆరు నెలలుగా లబ్ధిదారులు సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఓటాన్ అకౌంట్ కింద పేర్కొన్న నిధులు సరిపోక ఈ పరిస్థితి నెలకొంది. ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన తొలి నాలుగు నెలలు సాధారణ, పంచాయతీ ఎన్నికల కోడ్ కారణంగా దరఖాస్తుల పరిశీలన నిలిచిపోయింది. ఇప్పుడు పరిష్కరిస్తున్నా అందుబాటులో బడ్జెట్ నిధులు సరిపోని పరిస్థితి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా 2019-20 ఏడాదికి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో మూడోవంతు పరిశీలన దశలో ఉన్నాయి. ఈ పథకాల కింద దాదాపు 90,000 లబ్ధిదారులకు

సహాయం అందాల్సి ఉంది. త్వరలో మున్సిపల్ ఎన్నికల కోడ్ మొదలైతే దరఖాస్తుల పరిశీలనకు మళ్లీ ఆటంకం ఏర్పడే అవకాశం ఉంది.

రూ. 1,00,116 చొప్పున సాయం

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద ప్రభుత్వం రూ. 1,00,116 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ ఏడాది ఇప్పటి వరకు 1.60 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వాటి పరిష్కారానికి రూ. 1,581 కోట్లు అవసరమని

కాసుల లెక్కలివి..

కావాల్సిన నిధులు: రూ.1,581 కోట్లు	మంజూరు: రూ.675 కోట్లు
విడుదలై, ఖర్చుచేసిన నిధులు: రూ.620 కోట్లు	అదనంగా కావాల్సినవి: రూ.961 కోట్లు

అంచనా. దరఖాస్తును గరిష్ఠంగా 45 రోజుల్లో పరిష్కరించి, వివాహం సమయానికి సహాయం అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఇప్పుడు నెలలు గడుస్తున్నా సహాయం లభించడం లేదు. కల్యాణలక్ష్మి పథకం ప్రాచుర్యం పొందడంతో దరఖాస్తులు భారీగా పెరుగుతున్నాయి. ఈ పథకానికి ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ ...మిగతా 2లో

అమ్మ కడుపులోనే.. నవ భారత పునాది

సచిన్ సందేశం

పరిచయం అక్కర్లేని పేరు... సచిన్ తెందుల్కర్. తన ప్రవర్తనతో, ప్రతిభతో కోట్ల మంది హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచారు. 73వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా... నవ భారత నిర్మాణానికి ఒక చక్కని సందేశంతో ముందుకొచ్చారు. సుదృఢ భారత్‌కు-పిల్లల పెంపకానికి మధ్య ఉన్న సంబంధాన్ని విడమరిచి చెప్పారు. ఇప్పుడు బాలలకు అందించే పోషకాహారం, ప్రేమానురాగాలే రేపటి శక్తిమంతమైన భారత్‌కు పునాది అని వివరించారు. గర్భంలో ఉన్నప్పట్నుంచే పిల్లల వికాసానికి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల వైద్య నిపుణురాలైన తన సతీమణి నుంచి తెలుసుకున్న విషయాలతో పాటు... ఐక్యరాజ్య సమితి బాలల విభాగం (యునిసెఫ్)తో కలిసి పనిచేసిన అనుభవం తెచ్చిన సాధికారతతో సచిన్... చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన సూచనలు చేశారు. పిల్లల పెంపకానికి సంబంధించి ఎన్నో విషయాలను 'ఈనాడు'తో ప్రత్యేకంగా పంచుకున్నారు. ...వివరాలు 6లో



స్వాతంత్ర్య వేడుకలు పురస్కరించుకొని బుధవారం రాత్రి కాంతులీనుతున్న గోల్కొండ కోట

త్రివర్ణశోభ

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తాత్కాలిక సచివాలయమైన **బూర్గుల రామకృష్ణారావు భవన్** బుధవారం రాత్రి మూడు రంగుల విద్యుత్ కాంతులతో మెరిసింది. భవన్‌కు సామగ్రి తరలింపు ప్రక్రియ మరింత వేగవంతమైంది. దాదాపు వంద వాహనాలతో ఫర్నీచర్, దస్త్రాలను అధికారులు సచివాలయం నుంచి బీఆర్‌కే భవన్‌కు చేరుస్తున్నారు. దాదాపు 60 శాతం సామగ్రి బీఆర్‌కే భవన్‌కు చేరింది. వచ్చే మూడు రోజుల్లో మిగిలిన సామగ్రిని తరలించాలని భావిస్తున్నారు.

-ఈనాడు, హైదరాబాద్

తగ్గిన అవినీతి.. పెరిగిన నమ్మకం

- ప్రజాకాంక్షలకు అనుగుణంగా కశ్మీర్ అభివృద్ధి
- ప్రధాని మోదీ

దిల్లీ: జమ్మూ-కశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాలు స్థానికుల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. కేంద్రంలో వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చి 75రోజుల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా జాతీయ వార్తాసంస్థలతో ఆయన మాట్లాడారు. జమ్మూ-కశ్మీర్, వైద్య సంస్కరణలు, అధికార యంత్రాంగంలో అవినీతి అంతం తదితర అంశాలను ప్రస్తావించారు. ఆ విషయాలు ఆయన మాటల్లోనే..

ఏం సాధించామంటే

ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువకాలంలోనే పిల్లల భద్రత, చంద్రయాన్-2, అవినీతిపై చర్యలు, ముమ్మారు తలాక్ నుంచి ముస్లిం మహిళలకు స్వేచ్ఛ, కశ్మీర్, రైతులు.. ఇలా పలు అంశాల్లో విజయాలు సాధించాం.

వైద్యమండలి ఏర్పాటు..

వైద్యవిద్యా వ్యవస్థ అవినీతికూపంలో మునిగిందని కోర్టులు గతంలో వ్యాఖ్యానించాయి. గత ప్రభుత్వాలు కూడా వైద్యవిద్యను సంస్కరించాలనుకున్నా, చేయలేకపోయాయి. ప్రజారోగ్యం, మన యువత భవిష్యత్తు దృష్ట్యా దీన్ని తేలిగ్గా తీసుకోకూడదని మేం భావించాం. జాతీయ వైద్య మండలి ఏర్పాటు అవినీతిని అంతం చేసి పారదర్శకతను పెంపొందిస్తుంది. పెరుగుతున్న ఆదాయాలు, ప్రజల ఆకాంక్షలు, ఆరోగ్యంపై అవగాహన.. వీటన్నింటి దృష్ట్యా మనకు వేల వైద్యులు అవసరం. దానికి ఇది తోడ్పడుతుంది.

అవినీతి అంతమే పంతం

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ మనల్ని వెనక్కి లాగుతున్న అతిపెద్ద సమస్య అవినీతే. అధికారంలోకి వచ్చిన మొదటిరోజు నుంచే అవినీతిభూతంపై దాడిచేయాలని నిర్ణయించాం. రాజకీయ పరిణామాలనూ లెక్కచేయలేదు. ఇపుడు అవినీతి తగ్గి సమాజంలో నమ్మకం పెరుగుతోంది. ఆదాయపన్ను రిటర్నులు దాఖలుచేసేవారి సంఖ్య ఐదేళ్లలో రెట్టింపైంది. కొందరు పన్ను అధికారులకు తప్పనిసరి పదవీవిరమణ అమలుచేశాం.

370 అచేతనం చేయడంపై..

కశ్మీర్‌పై మా నిర్ణయాలను వ్యతిరేకించిన వారు ఎవరో చూడండి. స్వార్థపరులు, వారసత్వ రాజకీయాలు చేసేవాళ్లు, ఉగ్రవాద సానుభూతిపరులు, ప్రతిపక్షంలోని కొందరు మిత్రులే వ్యతిరేకించారు. భారతీయులంతా జమ్మూ-కశ్మీర్, లద్దాఖ్ విషయంలో తీసుకున్న చర్యలకు మద్దతిచ్చారు. ఏడు దశాబ్దాలపాటు కొనసాగిన యథాతథ స్థితి అభివృద్ధి ఫలాలను ప్రజలకు దూరం చేసింది. ఆదాయవృద్ధికి మార్గాలే లేవు. మేం వారికి అవకాశాలిస్తున్నాం. యువతకు అవకాశాలొస్తాయి. ఇక వ్యతిరేకులంటారా.. నీళ్లిస్తామన్నా, రైలు మార్గం వేస్తామన్నా వ్యతిరేకిస్తారు. వారి మనసెప్పుడూ మావోయిస్టులు, ఉగ్రవాదుల కోసమే తపిస్తుంది. స్థానిక నాయకులు పారదర్శకత, బాధ్యతల నుంచి తప్పించుకోడానికే 370 అధికరణం ఉపయోగపడింది. దాన్ని తీసేయడం వల్ల ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది.

ప్రజాస్వామ్యానికి పాతరేస్తున్నారు

- ఇక న్యాయపోరాటమే: తెజస

వెల్దండ, న్యూస్‌టుడే: మావోయిస్టుల సంస్మరణ సభలను ప్రభుత్వం అడ్డుకుంటోందని, అకారణ అరెస్టులతో ప్రజాస్వామ్య వ్యవస్థకు పాతర వేస్తోందని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ఆచార్య కోదండరాం ఆరోపించారు. ఆయన బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా వెల్దండ రాణాలో విలేకరులతో మాట్లాడుతూ, నల్లమల ప్రాంతంలో యురేనియం తవ్వకాల దుష్ఫలితాలపై జనాభిప్రాయ సేకరణకు వచ్చిన తమను పోలీసులు అడ్డుకోవడం ఇది రెండోసారి అని చెప్పారు. ఇందులో ఆంతర్యం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ముఖ్యంగా డీజీపీ వ్యవహార సరళిని విమర్శించారు. ఇది కేవలం అధ్యయన యాత్ర అని ముందుగానే చెప్పినా, ఫలితం లేకుండా పోయిందన్నారు. తమ రాజ్యాంగ హక్కులను కాలరాయడంపై ఇక న్యాయపోరాటానికి దిగుతామని హెచ్చరించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా అచ్చంపేటలోనే అవగాహన సదస్సు నిర్వహించి నల్లమల ప్రాంతీయుల్లో చైతన్యం కలిగిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోదండరెడ్డిని సైతం వెల్దండ పోలీసులు అడ్డుకున్నారు.

సెప్టెంబరు చివరి వారంలో బడ్జెట్ సమావేశాలు

- ప్రభుత్వ యోచన

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలను వచ్చే నెల చివరి వారంలో నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ గడువు సెప్టెంబరు నెలాఖరుతో ముగుస్తుంది. ఈ గడువు కంటే ముందే మిగిలిన ఆరు నెలల కాలానికి (మార్చి 2020 వరకు) వర్తించేలా పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలను జరపనున్నారు. ఈ నెలలోనే బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని గతంలో ప్రభుత్వం భావించింది. పురపాలక ఎన్నికలు వెంటనే జరపాలని సీఎం కేసీఆర్ భావిస్తున్నారు. మరోవైపు గణేశ్ నవరాత్రి ఉత్సవాలున్నాయి. వాటి తర్వాతే బడ్జెట్ సమావేశాలు జరపాలనుకుంటున్నారు. దీనికి వచ్చే నెల చివరి వారమే అనువైందిగా నిర్ణయించినట్లు తెలుస్తోంది.

ఈనాడు 1869 - 2019 మహాత్ముడి 150వ జయంతి వేడుకలు

స్వతంత్రమంటే..!

భారతదేశానికి నేను సంపూర్ణ స్వాతంత్ర్యం కోరుకుంటున్నానన్నది సుస్పష్టం. కానీ నా దృష్టిలో సంపూర్ణ స్వాతంత్ర్యం అంటే.. అహంకారంతో ఒంటరి వాళ్లం కావటం కాదు, అలాగే ఆధిపత్య ధోరణితో సహాయ సహకారాలకు దూరం జరగటమూ కాదు!

– మహాత్మా గాంధీ

కాసులేవి కల్యాణలక్ష్మీ!

(మొదటి పేజీ తరువాయి)

కింద రూ. 675 కోట్లు పేర్కొంది. కానీ డిమాండ్‌ను బట్టి అంతకు రెండింతలకు పైగా అవసరమని అధికారులు అంచనా వేశారు. కేటాయింపుల్లోనూ రూ. 620 కోట్లే విడుదల అయ్యాయి. ఆ మేరకు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్నారు. మిగతా నిధులు విడుదల చేయాలంటే పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టినపుడే సాధ్యమని సంక్షేమవర్గాలు తెలిపాయి. ఈ పథకానికి అందిన దరఖాస్తుల పరిశీలనలోనూ తీవ్ర జాప్యం జరుగుతోంది. ఎమ్మార్వోల కార్యాలయాల్లో దాదాపు రెండు నెలల వరకు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఎమ్మార్వో ఆమోదం తరువాత ఎమ్మెల్యేల వద్దకు పంపిస్తున్నారు. ఇక్కడ ఆమోదం కోసం నెలరోజులకు పైగా సమయం పడుతోంది. ఆ తరువాత ఆర్డీవో ఆమోదం కోసం మరో 15 రోజులు అవుతోంది. చెక్కు సిద్ధం చేసి పంపిణీకి మరో 15 రోజులు పడుతోంది. ఈ లెక్కన ఒక్కో దరఖాస్తు పరిష్కారానికి దాదాపు మూడు నుంచి నాలుగు నెలలు వేచి చూడాల్సి వస్తోంది.

శాఖల వారీగా లెక్కలివి..

- బీసీ సంక్షేమశాఖ పరిధిలోకి వచ్చే బీసీలు, ఈబీసీలకు కల్యాణలక్ష్మి పథకం కింద చెల్లించాల్సిన సహాయం అంచనా రూ. 961 కోట్లుగా లెక్కతేలింది. ఓటాన్ అకౌంట్‌లో రూ. 350 కోట్లు మాత్రమే ఆర్థికశాఖ పేర్కొంది. అందులోనూ ఇప్పటివరకు రూ. 316 కోట్లు మాత్రమే వచ్చాయి.
- ఎస్సీ సంక్షేమశాఖ పరిధిలో డిమాండ్ రూ. 200 కోట్లు దాటింది. ప్రభుత్వం రూ. 161 కోట్లు మంజూరు చేసింది. ఇందులోనూ ఖర్చుచేసింది రూ. 82 కోట్లు మాత్రమే.
- మైనార్టీ వర్గాల నుంచి 25,000 దరఖాస్తులు వచ్చాయి. కాని ఈ శాఖకు రూ. 250 కోట్లు అవసరం. ప్రభుత్వం రూ. 100 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. అందులోనూ ఇచ్చిన నిధులు రూ. 92 కోట్లు. గిరిజన లబ్ధిదారులకు చెల్లించాల్సిన డిమాండ్ రూ. 170 కోట్లు ఉంటే.. ప్రభుత్వం రూ. 75 కోట్లతో సరిపెట్టింది. దీంతో అర్హులైనప్పటికీ మిగతా లబ్ధిదారులు సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.

జమ్మూ-కశ్మీర్‌కు మేలి మలుపు

- స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో రాష్ట్రపతి కోవింద్

దిల్లీ: దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలు అనుభవిస్తున్న హక్కులు, పొందుతున్న ప్రయోజనాలు జమ్మూ-కశ్మీర్‌వాసులకు కూడా లభించే సమయం ఆసన్నమయిందని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. 73వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం ఆయన దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జమ్మూ-కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పిస్తున్న 370 అధికరణాన్ని రద్దు చేయడం, ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడం వల్ల ఆ ప్రాంత ప్రజలు గణనీయంగా లబ్ధి పొందుతారని చెప్పారు. "జమ్మూ-కశ్మీర్, లద్దాఖ్‌లలో ఇటీవల చేసిన మార్పులు కారణంగా ఆ ప్రాంతాలకు చాలా ప్రయోజనాలు ఉంటాయని విశ్వసిస్తున్నా. దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలు పొందుతున్న సౌకర్యాలన్నీ వారికీ లభించే అవకాశం కలిగింది" అని అన్నారు. ఇటీవల పార్లమెంట్‌లో రూపొందించిన చట్టాలు జమ్మూ-కశ్మీర్‌కు వరిస్తాయని, అందువల్ల ప్రతి ఒక్కరికీ లబ్ధి కలుగుతుందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినతరం కేవలం రాజకీయ అధికారాన్నే కోరుకోలేదని అన్నారు. "జాతి నిర్మాణం, జాతి అనుసంధానానికి స్వాతంత్ర్యం ఓ మెట్టులాంటిదని వారు భావించారు. ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబం అభివృద్ధి చెంది, తద్వారా సమాజం ప్రగతిసాధించాలని ఆశించారు" అని చెప్పారు. బతుకు- బతికించు అన్నదే భారతీయ సిద్ధాంతమని అన్నారు. బలహీనుల వాణిని కూడా వినేశక్తిని భారత్ ఎప్పుడూ కోల్పోదన్న నమ్మకం ఉందని చెప్పారు.



రాష్ట్రపతి భవన్ నుంచి బుధవారం జాతిని ఉద్దేశించి మాట్లాడుతున్న కోవింద్

17వ లోక్‌సభ ఎన్నికల్లో పాల్గొన్న దేశ ప్రజలందరికీ రాష్ట్రపతి కోవింద్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఎన్నికా దేశ ప్రజల ఆశలను నవీకరించేదేనని అభివర్ణించారు. పార్లమెంటు సమావేశాలు ఫలవంతంగా జరిగాయని అన్నారు. అన్ని పార్టీల సహకారం లభించి, నిర్మాణాత్మక చర్చలు జరిగాయని చెప్పారు. రానున్న మంచికాలానికి ఇది సూచిక అని, ఇలాంటి వాతావరణమే రాష్ట్ర అసెంబ్లీల్లోనూ ఉండాలని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న పారదర్శక, సమ్మిళిత బ్యాంకింగ్ వ్యవస్థ; స్నేహపూర్వక ఆన్‌లైన్ పన్నుల విధానం; నిరుపేదలకు ఇళ్లు వంటి సౌకర్యాలను అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. వేగవంతమైన అభివృద్ధి సాధించడమే ప్రస్తుతం దేశ ప్రజల కలగా ఉందని అన్నారు. ప్రకృతి సమతౌల్యత, సుస్థిరత తదితర విషయాల్లో మహాత్ముడి బోధనలు ఇప్పటికీ అనుసరించదగ్గవేనని చెప్పారు.

పంచాయతీరాజ్, పుర, రెవెన్యూ శాఖలపై కీలక నిర్ణయాలు

- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రకటించే అవకాశం

ఈనాడు, హైదరాబాద్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం గోల్కొండ కోటలో జరిగే ఉత్సవాల్లో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పలు కీలకమైన నిర్ణయాలను ప్రకటిస్తారని తెలిసింది. పంచాయతీరాజ్, పురపాలక, రెవెన్యూ శాఖల చట్టాలకు సంబంధించిన అంశాలు ఇందులో ఉండబోతున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేసే ప్రసంగంపై ముఖ్యమంత్రి బుధవారం రాత్రి వరకు కసరత్తు చేశారు. వివిధ అంశాలను పరిశీలించారు.

'పార్కింగ్' 5 రోజులు దాటితే స్వాధీనం

- ద.మ.రైల్వేలో ప్రత్యేక తనిఖీలు
- 629 వాహనాలు జప్తు

ఈనాడు, హైదరాబాద్: రైల్వే స్టేషన్లు, కార్యాలయాల్లో 5 రోజులకు మించి పార్కింగ్ చేసి ఉంచిన వాహనాలను రైల్వే శాఖ స్వాధీనం చేసుకుంటోంది. ఇందుకోసం దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని 37 స్టేషన్లలో రైల్వే రక్షక దళం (ఆర్‌పీఎఫ్) ఈ నెల 9 నుంచి 'ఆపరేషన్ నెంబర్ ప్లేట్' పేరుతో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తోంది. ఇప్పటివరకూ 628 ద్విచక్ర వాహనాలు, ఒక 4 చక్రాల వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే శాఖ బుధవారం వెల్లడించింది.

స్వాతంత్ర్య దినోత్సవం రోజు అవాంఛనీయ ఘటనలు జరగకుండా రైల్వేశాఖ దృష్టిపెట్టింది. ఎక్కువ రోజులు పార్కింగ్ చేసి ఉంచిన వాహనాలతో భద్రతకు ప్రమాదం ఉండొచ్చని రైల్వే శాఖ భద్రతా విభాగం సూచించడంతో.. ఆగస్టు 9 నుంచి ప్రత్యేక తనిఖీ చేపట్టింది. జోన్ ప్రధాన కార్యాలయమైన సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం సహా పలుచోట్ల కొన్ని వాహనాలను 3 నుంచి 6 నెలలుగా పార్కింగ్ చేసి ఉన్నట్లు గుర్తించారు. ఒక నాలుగు చక్రాల వాహనం, 28 ద్విచక్ర వాహనాల యజమానుల్ని గుర్తించి వారికి అప్పగించారు. 8 ద్విచక్ర వాహనాల యజమానులపై కేసులు నమోదు చేశారు.

ఇకపై తరచూ తనిఖీలు

ఇలాంటి చర్యలు తరచూ చేపట్టాలని ద.మ. రైల్వే జీఎం గజానన్ మల్య ఆర్‌పీఎఫ్‌ను ఆదేశించారు. ఇకపై పార్కింగ్ చేసే సమయంలోనే ఎంతకాలం ఉంచుతామనే విషయాన్ని వాహన యజమాని పార్కింగ్ గుత్తేదారుకు చెప్పాలని రైల్వేశాఖ స్పష్టం చేసింది.

మూడు పంటలు పండుతాయి

- కాళేశ్వరంతో రాష్ట్రం సస్యశ్యామలం
- ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశాభావం
- త్వరలో దేవాదుల పూర్తవుతుందని వెల్లడి
- సాగునీటి ప్రాజెక్టులపై వరంగల్ నేతలతో చర్చ
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి పరామర్శ

ఈనాడు – వరంగల్

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు

కాళేశ్వరం జలాలు త్వరలో అన్ని ప్రాంతాలకు అందుతాయని.. రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. చెరువులన్నీ నిండుతాయని తద్వారా రైతులు మూడు పంటలు పండించుకోవచ్చని అన్నారు. మూడో పంటగా కూరగాయలు సాగు చేసే అవకాశం ఉంటుందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి కాళేశ్వరం పూర్తి చేశామని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మెదక్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలు సస్యశ్యామలం అవుతాయని కేసీఆర్ అన్నారు. బుధవారం వరంగల్ రూరల్ జిల్లా ప్రగతిసింగారం గ్రామానికి ముఖ్యమంత్రి వచ్చారు. ఇటీవల పరకాల శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి తండ్రి చనిపోవడంతో ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. చల్లా నివాసంలో సుమారు గంటసేపు ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్యనేతలతో ముచ్చటించారు. పేరుపేరునా అందరినీ ఆత్మీయంగా పలకరించారు. కాళేశ్వరం జలాలు ఏయే నియోజకవర్గాలకు వస్తున్నాయని మంత్రి దయాకర్‌రావు, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిని అడిగారు. ముఖ్యమంత్రి సాగునీటి ప్రాజెక్టుల గురించే ఎక్కువగా చర్చించారు. దేవాదుల నిర్మాణం కూడా త్వరలో పూర్తవుతుందని పేర్కొన్నారు. దీనికి అనుసంధానంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని మల్కాపూర్ వద్ద జలాశయం నిర్మిస్తున్నామని, దాని సామర్థ్యం 10 టీఎంసీలని, దాదాపు లక్ష ఎకరాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. నేతలు తమ నియోజకవర్గాల్లోని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, త్వరలో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తానని, వరంగల్‌కు వస్తానని హామీ ఇచ్చారు. సీఎంతో పాటు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీ సంతోష్‌కుమార్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పోచంపల్లి శ్రీనివాసరెడ్డి వచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్యనేతలు హాజరయ్యారు.

గోడదూకి వచ్చిన మహిళ.. ఎమ్మెల్యే గండ్ర పై ఫిర్యాదు

ధర్మారెడ్డి ఇంట్లోకి ముఖ్యమంత్రి వస్తుండగా, హఠాత్తుగా ఓ మహిళ అక్కడున్న గోడ దూకి కేసీఆర్‌ను కలవడానికి ప్రయత్నించింది. ఈ క్రమంలో భద్రతా సిబ్బంది ఆమెను అడ్డుకున్నారు. అయినా వారిని చేదించుకొని ముందుకెళ్లగా మహిళా సిబ్బంది ఆమెను తోసేయడంతో కిందపడింది. ఇది చూసిన సీఎం ఆమెను రానివ్వమని ఆదేశించారు. సిబ్బంది మహిళను కేసీఆర్ వద్దకు అనుమతించారు. 'భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వల్ల తనకు అన్యాయం జరిగిందని, మీరే న్యాయం చేయాలని' ఆమె ముఖ్యమంత్రిని కోరింది. దీనిపై విచారణ జరిపి వాస్తవాలు తెలుసుకోవాలని వరంగల్ పోలీసు కమిషనర్ రవీందర్‌ను సీఎం ఆదేశించారు.

గ్రహం అనుగ్రహం

15-8-2019 గురువారం

శ్రీ వికారి నామ సం॥రం॥ దక్షిణాయనం వర్ష రుతువు; శ్రావణ మాసం; శుక్ల పక్షం
పూర్ణిమ: సా.4-19 తదుపరి బహుళ పాడ్యమి
శ్రవణ నక్షత్రం: ఉ.7-48 తదుపరి ధనిష్ఠ
అమృత ఘడియలు: రా.10-45 నుంచి 12-31 వరకు
వర్జ్యం: మ.12-12 నుంచి 1-57 వరకు
దుర్ముహూర్తం: ఉ.9-58 నుంచి 10-48 వరకు
తిరిగి మ.3-01 నుంచి 3-51 వరకు
రాహుకాలం: మ.1-30 నుంచి 3-00 వరకు
సూర్యోదయం: ఉ.5-46; సూర్యాస్తమయం: సా.6.23

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
గుంటూరు	37.4	27.9
తిరుపతి	37.6	26.7
విజయవాడ	35.6	34.6
విశాఖపట్నం	34.2	27.0
సూర్యాపేట	34.0	25.0
ఖమ్మం	33.0	26.0
హన్మకొండ	32.6	25.7
హైదరాబాద్	32.0	23.8
కరీంనగర్	31.0	25.0
రామగుండం	30.6	25.2
మహబూబ్‌నగర్	30.5	24.7
నల్గొండ	30.4	23.0
ఆదిలాబాద్	28.8	23.3
మెదక్	25.5	23.0

ఇదీ సంగతి!



SI & కానిస్టేబుల్స్
వర్రె సుధాకర్ సార్ ఆధ్వర్యంలో
T/M NEW BATCH : 19-08-2019@2PM
E/M NEW BATCH : 19-08-2019@8AM
Separate Batches for TM / EM
యూనిక్ స్టడీ సర్కిల్ DILSUKHNAGAR, HYD 9492459622 9059949607

గురుకుల టీచర్స్ DSC TET TS AP
TGT/PGT/PET/LIBRARIANS Paper- I&II TM EM
S.I/కానిస్టేబుల్స్, RRB TM EM
GROUPS - I,II,III & IV
FREE DEMO: 18-08-2019 at 10.08 am
RAMAIAH COMPETITIVE COACHING CENTRE Opp: Konark Theatre Dilsukhnagar, Hyd Cell :8885555202 9246208422

S.I. / కానిస్టేబుల్స్
Intensive 1 Year Coaching
రాష్ట్రస్థాయి నెం.1
ప్రతివారం కొత్త బ్యాచ్
ఫ్యాకల్టీలచే అత్యుత్తమ శిక్షణ
A1 ACADEMY
SI / CONSTABLES / GROUPS / TET-CUM-TRT / BANKS
RTC 'X' ROAD, HYDERABAD
8074629993 / 8125401912

GROUP-I EM & TM
• లాంగ్ టర్మ్ కోచింగ్
• మెంటర్‌షిప్ ప్రోగ్రామ్
• కృష్ణప్రదీప్ గారి ఆధ్వర్యంలో
• ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ గైడెన్స్
Krishna Pradeep's 21st Century IAS
8686233879 , 9133637733

OSMANIA UNIVERSITY
NAAC A+ Grade | Category I University | UPE
Hyderabad, Telangana State-500007
RUSA 2.0 Advt. No.01/2019-20, dated 13.08.2019
Applications in online mode are invited for Post-Doctoral and Doctoral Fellows in the four RUSA 2.0 Centres of Excellence at Osmania University, Hyderabad, Telangana State-500007.
For further details and online application visit website www.osmania.ac.in/rusa2
Last date of online application is 29th August 2019.
Dated: 13.08.2019 Nodal Officer, RUSA 2.0, OU

జౌళి రంగంలో 10 లక్షల మందికి నైపుణ్య శిక్షణ

ఈనాడు, దిల్లీ: యువత, మహిళలకు శిక్షణ నిచ్చి వారి సామర్థ్యాలు పెంపొందించి జౌళి రంగంలో ఉపాధి కల్పించేందుకు సమర్థ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 16 రాష్ట్ర ప్రభుత్వాలతో ఒప్పందం కుదుర్చుకుంది. కేంద్రజౌళి శాఖ మంత్రి స్మృతిఇరానీ ఆధ్వర్యంలో దిల్లీలో బుధవారం సదస్సు నిర్వహించారు. జౌళి రంగం విస్తరించిన 18రాష్ట్రాల అధికారులను సదస్సుకు ఆహ్వానించగా జమ్ము కశ్మీర్, ఒడిశాల నుంచి అధికారులు హాజరుకాలేదు. ఒప్పందం ప్రకారం జౌళి రంగంలో వివిధ విభాగాల్లో 2020నాటికి 10 లక్షల మందిని నిపుణులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలంగాణలో 1440మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టారని తెలంగాణ జౌళిపార్క్ సీఈవో, ఎండీ రాజారాం పేర్కొన్నారు. సిరిసిల్ల, గుండ్లపోచంపల్లి, వరంగల్, సిద్దిపేట, మల్కాపూర్‌లలో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

16,911 మందికి 'దోస్త్' సీట్ల కేటాయింపు

ఈనాడు, హైదరాబాద్: డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ (దోస్త్) ప్రత్యేక కౌన్సెలింగ్‌లో వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్న 16,911 మందికి బుధవారం సీట్లు కేటాయించారు. వారిలో గతంలో సీట్లు పొంది మళ్లీ వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్న వారు 1,414 మంది ఉన్నారు. సీట్లు పొందిన వారు ఈ నెల 16 లోపు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి కళాశాలల్లో చేరాలని దోస్త్ కన్వీనర్ ఆచార్య ఆర్. లింబాద్రి తెలిపారు. ప్రైవేట్ కళాశాలలు మిగిలిపోయిన సీట్లకు ఈనెల 16 నుంచి 18 వరకు స్పాట్ ప్రవేశాలు జరుపుకోవచ్చని కన్వీనర్ తెలిపారు.

ముగ్గురికి విశిష్ట పురస్కారాలు

- పోలీసు అధికారులకు రాష్ట్రపతి పతకాలు ప్రకటించిన కేంద్రం
- 22 మంది ప్రతిభకు ప్రశంస
- పోలీసు, జైళ్లు, అగ్నిమాపక శాఖల్లో విజేతలు వీరే

ఎస్ఐబీ ఐజీ ప్రభాకరరావు★ అదనపు డీజీపీ (ఆపరేషన్స్) కె.శ్రీనివాసరెడ్డి

ఈనాడు, దిల్లీ; ఈనాడు, హైదరాబాద్: పోలీసు, ఇతర శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పురస్కారాలను కేంద్రప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రపతి విశిష్ట పతకాలకు ఎంపికైనవారిలో స్పెషల్ ఇంటెలిజెన్స్ ఐజీ టి.ప్రభాకరరావు, హైదరాబాద్ గ్రేహౌండ్స్ అదనపు డీజీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, దర్యాప్తు సంస్థ అధికారి సతీష్ ప్రభు ఉన్నారు. జైళ్లు, అగ్నిమాపక శాఖల్లోనూ ప్రతిభా పురస్కారాలకు పలువురు ఎంపికయ్యారు. విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచినందుకు గుర్తింపుగా వీరందరికీ అవార్డుల ప్రదానం జరగనుందని బుధవారం ఒక ప్రకటనలో కేంద్రం పేర్కొంది. విజేతలను డీజీపీ మహేందర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

పోలీసుశాఖలో రాష్ట్రపతి ప్రతిభా పురస్కారాలు పొందినవారు

పి.భిక్షపతి (చీఫ్ హెడ్ వార్డర్, కేంద్ర కారాగారం- చంచల్‌గూడ), ఎస్.కృష్ణయ్య (హెడ్ వార్డర్, హైదరాబాద్).

పోలీసుశాఖలో ప్రతిభా పురస్కారాలు పొందినవారు

రమేశ్ మద్దుల (తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు పటాలం-టీఎస్ఎస్పీ, మొదటి బెటాలియన్ కమాండెంట్, హైదరాబాద్), మహ్మద్ గౌస్ మొహిద్దీన్ (అదనపు ఎస్పీ- స్పెషల్ బ్రాంచి), రాగిరి బాలరంగయ్య (డీఎస్పీ-వరంగల్ అర్బన్), కె.రెడ్డి (డీఎస్పీ, హైదరాబాద్), యార్లగడ్డ రాంబాబు (అసిస్టెంట్ కమాండెంట్, హైదరాబాద్), వెంకట రమణయ్య (ఇన్‌స్పెక్టర్, హైదరాబాద్),షేక్ అబ్దుల్ సత్తార్ (ఇన్‌స్పెక్టర్, వరంగల్ అర్బన్) గుత్తుల మధుసూదన్ (ఏఎస్సై, హైదరాబాద్), హనుమంత గౌడ్, టి.వెంకటేశ్వర్లు, (హెడ్ కానిస్టేబుల్స్, హైదరాబాద్), అశ్వినీ కుమార్ (విజిలెన్స్ అధికారి-ఆర్పీఎఫ్, సికింద్రాబాద్).

శిక్షణలో ఉన్నవారికి సంబంధించి కేంద్ర హోం మంత్రిత్వశాఖ నుంచి పురస్కారాలు

(ఇవి తెలంగాణలో ఆరుగురిని వరించాయి). కిమిడి సత్యనారాయణ (కానిస్టేబుల్), ఫ్రాన్సిస్ (డిప్యూటీ సూపరింటెండెంట్); రాసమోని వెంకటేష్, కాసపోగు దేవరాజు, ఎరువట్టు పద్మనాభన్ నాయర్, మామిడి కిష్టయ్య. వీరందరూ హెడ్ కానిస్టేబుళ్లుగా ఉన్నారు.

అగ్నిమాపకశాఖలో ప్రతిభా పురస్కారాలు పొందినవారు

గుమ్మడి వెంకట నారాయణరావు, దయాకర్, బండారి మల్లికార్జున్‌యాదవ్.

కాగజ్‌నగర్ ఎఫ్ఆర్‌వో అనితకు బంగారు పతకం

కాగజ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: కుమురం భీం జిల్లా కొత్తసార్సాల శివారులో పోడు భూమి స్వాధీనం విషయంలో రాజకీయ నాయకుల దాడిని ఎదుర్కొన్న కాగజ్‌నగర్ ఫారెస్టు రేంజీ అధికారి(ఎఫ్ఆర్‌వో) చోలి అనిత.. బంగారు పతకానికి ఎంపికయ్యారు. కేవీఎస్ బాబు ఐఎఫ్ఎస్ స్మారక అవార్డు కింద బంగారు పతకంతోపాటు, రూ.15 వేల నగదు ప్రోత్సాహకాన్ని ఆమె అందుకోనున్నారు. హైదరాబాద్‌లోని అటవీ శాఖ అకాడమీలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు ఆర్.శోభ చేతులమీదుగా అనిత ఈ పురస్కారాన్ని స్వీకరించనున్నారు. కలప అక్రమ రవాణా నివారణ, పోడు భూములు, వన్యప్రాణాల రక్షణలో ధైర్యసాహసాల ప్రదర్శనకుగాను ఉన్నతాధికారులు ఆమెను ఈ అవార్డుకు సిఫార్సు చేశారు.

'స్వచ్ఛతా దర్పణాలు'గా జగిత్యాల, పెద్దపల్లి

- దేశంలోనే ప్రథమం

జగిత్యాల, న్యూస్‌టుడే: స్వచ్ఛతా దర్పణ్ మూడో దశలో జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలకు జాతీయస్థాయిలో ప్రథమస్థానం లభించింది. అన్ని విభాగాల్లో ఈ 2 జిల్లాలు వంద మార్కులు సాధించి రాష్ట్రంతో పాటు దేశంలో మొదటి స్థానంలో నిలిచాయి. వీటితోపాటు గుజరాత్‌లోని ద్వారక, హరియాణలోని రేవారి జిల్లాలకు ప్రథమ స్థానం లభించింది. కామారెడ్డి జిల్లా జాతీయ స్థాయిలో 7వ స్థానం, రాష్ట్రంలో 2వ స్థానం, రాజన్న సిరిసిల్ల జిల్లా జాతీయస్థాయిలో 10వ స్థానం, రాష్ట్రంలో 3వ స్థానం, కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో 4వ స్థానం సాధించాయి. అందరి సహకారంతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జగిత్యాల జిల్లా అగ్రగామిగా నిలిచిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ చెప్పారు.

A HISTORICAL VICTORY
In CA Foundation Results Declared on AUG 13th 2019

CA Final Results Declared on AUG 13th 2019

CA INTER & CMA INTER BATCH FOR MAY/ JUNE 2020 EXAM FROM AUG 15th
CA FOUNDATION, CA INTER, CA FINAL FOR NOV 2019 FROM AUG 15th
MASTER MINDS
CA • CMA • CS • MEC • CEC
Ameerpet | Dilshukhnagar | L.B. Nagar
Vanasthalipuram | Nizampet 'X' road
Dilshukhnagar, L.B.Nagar, Ameerpet, Nizampet 'X' Road, Vanasthalipuram.
CELL : 92487 333 61/62
ఈ ADVT లో ఏవైనా ముద్రణాదోషాలుంటే సహృదయంతో మాధృష్టికి తీసుకురాగలరు.

SANSKRITI UNIVERSITY
FOR EXCELLENCE IN LIFE
www.sanskriti.edu.in Mathura, Delhi.
ADMISSION OPEN
MOU with ICAR, IIMR & NBPGR
B.Sc. AGRICULTURE HORTICULTURE
Eligibility: BiPC, MPC & Diploma (Agri)
B.Sc -FORENSIC SCIENCE
Merit Based Scholorship
నార్త్ ఇండియాలో 400+ తెలుగు విద్యార్థులు & తెలుగు అధ్యాపక బృందం కలిగిన ఒకేఒక్క యూనివర్శిటి
BAMS & BUMS
Call : 9949163888, 8142384755

ఆసియా పోషకాహార సంఘాల సమాఖ్య (ఎఫ్ఏఎన్ఎస్) కార్యనిర్వాహక మండలి సభ్యురాలిగా జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) సంచాలకురాలు డా.ఆర్.హేమలత నియమితులయ్యారు. 2023 వరకు ఆమె ఈ బాధ్యతల్లో ఉంటారు.

గుడ్డు పెంకు... ఎముకను అతుకు

- సహజ వ్యర్థాల నుంచి బీటా-టీసీపీ తయారీ
- ఐఐటీ హైదరాబాద్, ఎన్ఐటీ జలంధర్ పరిశోధకుల ఘనత
- బాధితులకు ఉపశమనంతోపాటు ఖర్చూ తక్కువే

పరిశోధక విద్యార్థి రూపావత్ ఉదయ్ కిరణ్

ఈనాడు, సంగారెడ్డి: ప్రమాదాల్లో ఎముకలు విరిగిన వారికి గొప్ప ఊరటనిచ్చే పరిశోధన ఇది. అతికించేందుకు వాడే బీటా-ట్రైకాల్షియం ఫాస్ఫేట్ (బీటా-టీసీపీ)ను గుడ్డు పెంకుల నుంచి తయారు చేయవచ్చని ఐఐటీ హైదరాబాద్, ఎన్ఐటీ జలంధర్‌కు చెందిన పరిశోధకులు నిరూపించారు. ఐఐటీ హైదరాబాద్‌లోని బయోమెడికల్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న పరిశోధక విద్యార్థి రూపావత్ ఉదయ్ కిరణ్, ఆచార్యులు సుభానారాయణ్‌రథ్, భరత్ పి.పాణిగ్రాని, ఎన్ఐటీ జలంధర్‌కు చెందిన ఆచార్యుడు మహేష్ కుమార్‌లు ఈ పరిశోధనలో భాగస్వామ్యులయ్యారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదలైంది. ఎముకలను అతికించేందుకు ప్రస్తుతం వాడే వాటిల్లో ఎక్కువగా లోహాలు, రసాయనాలే ఉంటున్నాయి. ఈ పరిస్థితుల్లో గుడ్డు పెంకు నుంచి ఎముకలను అతికించేందుకు అవసరమైన బీటా-టీసీపీని బాల్ మిల్లింగ్ పద్ధతి ద్వారా సేకరించవచ్చని పరిశోధకులు నిరూపించారు. ఈ పౌడర్‌తో ఎముకకు ప్రత్యామ్నాయాన్ని తయారుచేసి బాధితులకు సాంత్వన చేకూర్చవచ్చని పరిశోధక విద్యార్థి రూపావత్ ఉదయ్‌కిరణ్ స్పష్టం చేశారు. తమ పరిశోధనలో మంచి ఫలితాలు వచ్చాయని, రానున్న రోజుల్లో వాణిజ్య పరంగానూ దీనిని అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఖర్చూ తగ్గుతుందన్నారు. బాధితుల అవసరాలకు తగినట్లుగా ప్రత్యామ్నాయ ఎముకను తయారు చేయవచ్చని త్రీడీ ప్రింటింగ్ ద్వారా కావాల్సిన ఆకృతిలో వాటిని రూపొందించవచ్చని వివరించారు.

MD (MEDICINE) STUDY MBBS 2019-2020
UNIVERSITI SAINS MALAYSIA & KLE SOCIETY INDIA
USM KLE SCHOOL OF MEDICAL SCIENCES
BELAGAVI, KARNATAKA.
Under International Student Study Program
NEET (Eligible) English>60% PCB>70%
96764 69494 - 96066 40888 - 98806 33157
CAREER CO-ORDINATORS: No. 6, 1st Floor, PU Building, M.G. Road, BANGALORE-560001. Karnataka, INDIA.

స్వాతంత్ర్య దినోత్సవ & రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు
SUDHAKAR SINCE 1971
IS / ISO 9001:2015 company
సుధాకర్
పైపులు మరియు ఫిట్టింగులు / వైర్స్ & కేబుల్స్ / uPVC విండోస్ మరియు డోర్స్

www.sudhakarpipes.com sales@sudhakarpipes.com Ph: +91 9705807556
PrithviSai Ads. SRPT: 98499 72349

తెలంగాణ రాష్ట్రంలో ఖరీఫ్ 2019 ఋతువులో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పి.ఎమ్.ఎఫ్.బి.వై.) మరియు పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్.డబ్ల్యు.బి.సి.ఐ.ఎస్.) అమలు

IFFCO-TOKIO GENERAL INSURANCE Muskurate Raho

తెలంగాణ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పి.ఎమ్.ఎఫ్.బి.వై.) - ఖరీఫ్ 2019
UIN: IRDAN106RP0001V01201617
మరియు పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్.డబ్ల్యు.బి.సి.ఐ.ఎస్.)- ఖరీఫ్ 2019
UIN: IRDAN106RP0009V01201718

బీమా చేయుటకు అర్హులైన రైతులు: అన్ని రకాల రైతులు (భూమి హక్కుదారు / భాగస్వామ్య / కౌలు)

అర్హత: తప్పనిసరి: బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల నుంచి వారు మంజూరు చేసిన ఋణ పరిమితికి అనుగుణంగా ఖరీఫ్ 2019వ సంవత్సరంలో ఆయా గ్రామము/ మండలంలో గల ఎంపిక చేసిన పంటలకు ఋణాలు తీసుకొను రైతులు.

ఐచ్ఛికంగా: ఋణాలు పొందని రైతులు కూడా స్వచ్ఛందంగా ప్రతిపాదన పత్రాన్ని మరియు అవసరమైన ఇతర పత్రాలను జత చేస్తూ ప్రీమియం మొత్తాన్ని దగ్గరలో గల వాణిజ్య బ్యాంకులలో / జిల్లా కేంద్ర సహకార బ్యాంకులలో/ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలో/ కామన్ సర్వీస్ సెంటర్ (CSC) / ఇఫ్కో టోకియో లేదా ఆన్‌లైన్ ద్వారా www.pmfby.gov.in చెల్లిస్తూ ఈ పథకంలో చేరవచ్చును.

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పి.ఎమ్.ఎఫ్.బి.వై.) క్రింద	
ఎంపిక చేసిన పంటలు	ఎంపిక చేయబడిన జిల్లాలు
సోయాబీన్	ఆదిలాబాద్, జగిత్యాల్, కొమరంభీమ్ (ఆసిఫాబాద్)
జొన్న	ఆదిలాబాద్, కొమరంభీమ్ (ఆసిఫాబాద్)
కంది	ఆదిలాబాద్, కొమరంభీమ్ (ఆసిఫాబాద్)మంచిర్యాల్, జగిత్యాల్, కరీంనగర్, సిద్ధిపేట్, జనగాం
మినుము	ఆదిలాబాద్
పెసర	ఆదిలాబాద్, కొమరంభీమ్ (ఆసిఫాబాద్), జగిత్యాల్, జనగాం
పసుపు	జగిత్యాల్
వరి	సిద్ధిపేట్, కొమరంభీమ్ (ఆసిఫాబాద్),మంచిర్యాల్, జగిత్యాల్, పెద్దపల్లి, జయశంకర భూపాలపల్లి, ములుగు, కరీంనగర్, జనగాం, రాజన్న సిరిసిల్ల
మొక్కజొన్న	కొమరంభీమ్ (ఆసిఫాబాద్), జగిత్యాల్, పెద్దపల్లి, ములుగు, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జనగాం, సిద్ధిపేట్

పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్.డబ్ల్యు.బి.సి.ఐ.ఎస్.) క్రింద	
ఎంపిక చేసిన పంటలు	ఎంపిక చేయబడిన జిల్లాలు
పత్తి	ఆదిలాబాద్, కొమరంభీమ్ (ఆసిఫాబాద్) మంచిర్యాల్, సిద్ధిపేట్, జయశంకర భూపాలపల్లి ములుగు, జనగాం, జగిత్యాల్, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
టమాటో	ఆదిలాబాద్
మిరప	మంచిర్యాల్, జయశంకర భూపాలపల్లి, ములుగు, జగిత్యాల్, జనగాం

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పి.ఎమ్.ఎఫ్.బి.వై.) ముఖ్యోద్దేశాలు: ఈ పథకం క్రింద బీమా చేసిన వారికి ఆయా ఎంపిక చేసిన బీమా యూనిట్ (గ్రామము/మండలం)లో ప్రకృతి వైపరీత్యాల వలన మరియు ఇతర పేర్కొనబడిన ప్రమాదాల వలన పంట నష్టం సంభవించిన యెడల పాలసీలో పొందుపరిచిన నిబంధనలు మరియు పరిస్థితులకు అనుగుణంగా పరిహారం చెల్లించబడుతుంది.

పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్.డబ్ల్యు.బి.సి.ఐ.ఎస్.) ముఖ్యోద్దేశాలు: ఈ పథకం క్రింద బీమా చేసిన వారికి పంట నష్టం జరిగినపుడు (మండల వారీగా) రైతులకు పరిహారం చెల్లించుటలో వాతావరణ పరిమితులను పంట దిగుబడులను ప్రత్యామ్నాయంగా (ప్రోక్సీ ఇండికేటర్స్) భావించబడుతున్న పంట నష్టాలకు ఉపయోగిస్తుంది. ఈ పథకం క్రింద చెల్లింపు విధి విధానాల నియమావళి అనగా - టర్మ్-షీట్స్, భావించబడిన పంట నష్టాల మేరకు నిర్ధిష్ట కాలానికి, వాస్తవ వాతావరణ సమాచారాన్ని పంటకు అనువైన వాతావరణ ట్రిగ్గర్స్‌తో పోల్చి తయారు చేస్తారు.

బీమా చేయించుకోవటం ఎక్కడ మరియు ఎలా: దగ్గరలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోగానీ, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు / ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు / వాణిజ్య బ్యాంకు / కామన్ సర్వీస్ సెంటర్ (CSC) / ఇఫ్కో టోకియా లేదా ఆన్‌లైన్ ద్వారా www.pmfby.gov.in

రైతుల నుండి ప్రీమియం సేకరణకు ఆఖరు తేదీ:	
పంటల పేర్లు	ఆఖరి తేదీ
పత్తి	15.7.2019
జొన్న, మొక్కజొన్న, కంది, పెసర, మినుము, సోయాబీన్, పసుపు	31.7.2019
వరి, మిరప, టమాటో	31.8.2019

★ పంటల బీమా గురించి అధిక సమాచారం కొరకు దయచేసి కేంద్ర ప్రభుత్వము యొక్క వెబ్ పోర్టల్ www.pmfby.gov.in ను సంప్రదించగలరు.
★ బీమా అనేది అభ్యర్థనకు సంబంధించిన విషయం.
★ నిబంధనలు మరియు షరతులు వరిస్తాయి.
★ ప్రమాద కారకాలు, నిబంధనలు మరియు షరతులు గురించి, అధిక వివరాల కొరకు అమ్మకం ముక్తాయింపు ముందు దయచేసి అమ్మకాలు కరపత్రాన్ని జాగ్రత్తగా చదవగలరు.
★ ఏదైనా వివాదం వున్న యెడల అంతిమంగా ఆంగ్ల అనువాదం వర్తిస్తుంది.

అధిక సమాచారం కొరకు కార్యాలయ చిరునామా:
కార్పొరేట్ కార్యాలయం : ఇఫ్కో టవర్ 2, ప్లాట్ నెం. 3,సెక్టారు-29, గుర్‌గావ్ (హర్యానా)-122001.
కాల్ సెంటర్ : 1800-103-5499 (టోల్‌ఫ్రీ నెం) లేదా 0124-4285499. వెబ్‌సైట్: www.iffcotokio.co.in
IRDAI Regd.No.106 CIN:U74899DL2000PLC107621 UAN:ITGI/19-20/InsAdvt/Rural-01

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

భారతావనికి బీమా
మీ కలలకి భద్రత కల్పిస్తామని మేము ప్రతిజ్ఞ చేస్తున్నాము
LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతిక్షణం మీకు తోడుగా
LIC/AR/19-20/05/TEL
IRDAI Regn No.:512

ఈనాడు

కేదసకు స్వాతంత్ర్యం ఎప్పుడు?

సారధ్య స్థానాల్లోని వ్యక్తుల సచ్ఛీలత సామర్థ్యాలపైనే వ్యవస్థల రాణింపు ఆధారపడి ఉంటుందన్న భారతరత్న అంబేడ్కర్ మాట అక్షర సత్యం. సంకుచిత రాజకీయమే రాహువై సమున్నత వ్యవస్థలకూ గ్రహణం పట్టిస్తే జాతి ప్రయోజనాలు ఎంతగా తెగటారిపోతాయన్న దానికి దశాబ్దాల చరిత్రే తిరుగులేని సాక్ష్యం. నేర న్యాయ వ్యవస్థలో అత్యంత కీలకమైన దర్యాప్తు ప్రక్రియలో తిరుగులేని జాతీయ సంస్థగా రాజిల్లాల్సిన కేదస (సీబీఐ)- కేంద్ర సర్కారు 'పంజరంలో చిలుక'లా భ్రష్టు పట్టిన తీరే ఆలోచనాపరుల్ని కలచి వేస్తోంది. ఈ నేపథ్యంలో కేదస వ్యవస్థాపక సంచాలకులు ధరమ్‌నాథ్ ప్రసాద్ కోహ్లీ స్మారకోపన్యాసం చేస్తూ- కీలక దర్యాప్తు సంస్థ బలాలూ బలహీనతల్ని వివరంగా ప్రస్తావించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ దిద్దుబాటు చర్యల ఆవశ్యకతనూ వివరించడం భేషుగ్గా ఉంది. నిజాయతీ, పరిశ్రమ, నిష్పక్షపాతం- ఈ మూడూ తనకు దారి దీపాలని చెప్పుకొనే కేదస, రాజకీయ బాసుల అడుగులకు మడుగులొత్తే పెడదారి తొక్కినప్పటినుంచే న్యాయ పాలిక తీవ్ర ఆక్షేపణలకు అక్షింతలకు తలవంచాల్సి వస్తోంది. సాధారణ కేసుల్లో మంచి పనితీరు కనబరుస్తున్న కేదస రాజకీయ ప్రభావంగల కేసుల్లో న్యాయ సమీక్షా ప్రమాణాలకు తగినట్లుగా రాణించలేక పోతోందని జస్టిస్ గొగోయ్ చేసిన విశ్లేషణ పూర్తిగా అర్థవంతం. కేదస చేపట్టిన కేసుల్లో శిక్షల శాతం 2014లో 69.2 కాగా 2016 నాటికి 66.8కి పడిపోయిందని రెండేళ్లనాడు ఎన్‌డీఏ ప్రభుత్వమే అంగీకరించినా- కీలక నేరాలకు సంబంధించి అది కేవలం 3.96 శాతంగా ఉందన్నది బాధాకర వాస్తవం. దిద్దుబాటు చర్యల బాటలో- ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థలో చట్టమే అత్యున్నతమైనదని, చట్టబద్ధ హక్కులున్న పౌరులతో మనం వ్యవహరించాలన్న మౌలిక సూత్రాల్ని గుర్తుంచుకొని ముందడుగేయాలన్నది జస్టిస్ గొగోయ్ సూచన. కేదస కన్నా మిన్నగా దాన్ని చెవికెక్కించుకోవాల్సింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కదా?

యాభై ఆరేళ్ల క్రితం ఆల్ ఫూల్స్ డే (ఏప్రిల్ 1) నాడు కేదసగా కొత్త రూపుదాల్చిన దర్యాప్తు సంస్థ ఇందిర జమానాలో పెంపుడు జాగిలంలా ఎలా మారిపోయిందో కళ్లకు కట్టే రుజువులు బీఎన్ టాండన్ రచించిన 'పీఎంవో డైరీ'లో చాలా పోగుపడ్డాయి. సీబీఐని 'కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్'గా స్థిరీకరించే పోకడలు అనంతర కాలంలో సంస్థాగతమైపోయాయి. హస్తవాసి మసకబారి సంకీర్ణ సర్కార్లు కొలువుతీరడంలో 'ఏ రోటి దగ్గర ఆ పాట' కేదసకు కొట్టిన పిండిలా మారింది! మూడు దశాబ్దాల క్రితం దేశ రాజకీయాల్నే కుదిపేసిన రూ.64 కోట్ల బోఫోర్స్ ముడుపుల మేత కేసులో అంతకు నాలుగింతలు దర్యాప్తు కోసం ఖర్చు చేసి ఇదమిత్థంగా ఏమీ తేల్చలేక కేదస చేతులెత్తేసింది. రాజకీయ మేరువుల నడగ్గ జయలలిత, ములాయం, మాయావతి అక్రమార్జన కేసుల్లో కేంద్రంలో మారిన ప్రభుత్వాల బాణీకి అనుగుణంగా కేదస ఎన్ని పిల్లి మొగ్గలు వేసిందీ ఇటీవలి చరిత్ర చాటుతోంది. దేశీయంగా కుంభకోణాలకే కొత్త ఒరవడి దిద్ది, ఖజానాకు లక్షా 76వేల కోట్ల రూపాయల రాబడి నష్టానికి కారణమైన 2జీ కేసులో కేదస నిష్ప్రయోజకత్వం నిశ్చేష్టపరచింది. సంకుచిత రాజకీయాల భల్లూకపు పట్టునుంచి కేదసను విముక్తం చేస్తే తప్ప జాతి విశాల హితానికి భరోసా దక్కుదన్న దూరాలోచనతో 1997 డిసెంబరులో సుప్రీంకోర్టు తానుగా చొరవ చూపి- సంయుక్త కార్యదర్శి ఆపై అధికారుల మీద దర్యాప్తునకు సంబంధిత శాఖ ముందస్తు అనుమతి తప్పనిసరి అంటున్న 'సింగిల్ డైరెక్టివ్'ను కొట్టేసింది. మరో 45 ఆదేశాలతో నిఘా దర్యాప్తు సంస్థలపై కేంద్ర సర్కారు పట్టు సడలించి, వాటిలో పారదర్శకత జవాబుదారీతనాలు పెంచేలా విధి విధానాలు రూపొందించింది. 'సుప్రీం' ఆదేశాల స్ఫూర్తికి గోరీ కట్టేలా తదనంతరకాలంలో ఆయా ప్రభుత్వాలు చేసిన సవరణలు- హెచ్ఎంవీ (హిజ్ మాస్టర్స్ వాయిస్)గా కేదసను కేంద్రం పెరట్లో కట్టేశాయి. నేరగ్రస్త నేతా గణాలకు దేశ ప్రయోజనాల్ని తాకట్టు పెట్టేశాయి!

కాలానుగుణంగా కొత్త రూపు దాలుస్తూ బహుముఖంగా విరుచుకుపడుతున్న నేరం దేశహితాన్ని కబళిస్తున్న వేళ- సంస్థాగత బలహీనతలతో దర్యాప్తు సంస్థలు కునారిల్లడం పెను ప్రమాదకరం. కేదస స్వయం ప్రతిపత్తిని కాపాడేలా చట్టబద్ధమైన దన్ను కొరవడటం, కీలక పదవుల్లో సిబ్బంది కొరత, మేలిమి ప్రమాణాల పరిశోధన శిక్షణాలయాలు లేకపోవడం, జవాబుదారీతనం లోపించడం వంటివన్నీ తక్షణం దృష్టి సారించాల్సినవేనని జస్టిస్ గొగోయ్ స్పష్టీకరిస్తున్నారు. ప్రభుత్వ పరిపాలన పరిధినుంచి కేదసకు చెందిన కొన్ని కీలకాంశాలను మినహాయించి, 'కాగ్' మాదిరిగా చట్ట ప్రతిపత్తి ఇవ్వాలనీ సూచిస్తున్నారు. అగ్ర రాజ్యమైన అమెరికా తన భద్రతను కంటికి రెప్పలా కాచుకొనే ఎఫ్‌బీఐ, సీఐఏలను ప్రత్యేక చట్ట నిబంధనల మేరకు నియంత్రిస్తోంది. రష్యా, జర్మనీ, జపాన్ వంటి దేశాల్లోనూ నిఘా దర్యాప్తు సంస్థలు నిర్దిష్ట శాసనాలకు లోబడే పనిచేస్తున్నాయి. అదే ఇక్కడ- వ్యవస్థ పరువు మాసేలా కేదస సంచాలకులు వీధుల కెక్కి వీరంగమాడిన జాతరను ఈ మధ్యే యావద్దేశం విస్తుపోయి పరికించింది. కీలక సంస్థల్లో అయినవాళ్లకు చోటు పెట్టాలన్న దుర్రాజకీయ ధోరణుల పర్యవసానమది. అవినీతినుంచి ఉగ్రవాదం దాకా ఎన్నో నేరాల గుట్టుమట్లను కూపీలాగాల్సిన సంస్థకు రాజకీయ శృంఖలాలు తెగిపడాలి. ఏ రాజకీయాలూ చొరబడని విధంగా కేదసను సమూలంగా సంస్కరించి, మెరికల్లాంటి సిబ్బంది, మేలిమి సాంకేతికతలతో పరిపుష్టీకరించి- దాన్ని నేరుగా పార్లమెంటుకే జవాబుదారీ చేస్తే నేర న్యాయ వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఈ స్వాతంత్ర్య దినోత్సవమే ఆ మహా సంకల్పానికి నాంది కావాలి!

అయిదువేల ఏళ్ల చరిత్రగల ఒక జాతి జీవనంలో 72 సంవత్సరాలు అంత ఎక్కువ కాలం కాకపోవచ్చు. ఆర్థిక, సాంకేతిక, సామాజిక మార్పులు ప్రపంచమంతటా శరవేగంగా విస్తరిస్తున్న ఈ రోజుల్లో 72 ఏళ్లు అన్నది సుదీర్ఘ కాలమే! స్వతంత్ర ఫలాలను క్లుప్తంగా సమీక్షించడానికి, జాతి భవిష్యత్తుకు బాటలు వేయడానికి, అనుభవ పాఠాలు ఆచరణలో పెట్టేందుకు ఇది సరైన అదను. రోజువారీ సమస్యలతో సతమతమవుతున్న మనం గడచిన ఏడు దశాబ్దాల్లో ఒక దేశంగా సాధించిన విజయాలను పెద్దగా పట్టించుకోకపోవచ్చు. పాశ్చాత్య ప్రజాస్వామ్యాలతో పోలిస్తే భారత్ ఎన్నో సవాళ్లు అధిగమించి కొద్దికాలంలోనే ఉత్తమ ఫలితాలు సాధించింది.

పాఠాలు నేర్చుకుంటేనే ప్రగతి

డాక్టర్ జయప్రకాష్ నారాయణ్

భిన్న భాషలు, మతాలు, కులాలు, సంస్కృతులు, వీటన్నింటినీ మించిన కటిక పేదరికం- 1947లో ఇవీ భారత్‌కు దఖలుపడిన వారసత్వాలు. సరిగ్గా వందేళ్ల కిందట 1919లో జలియన్ వాలాబాగ్ దారుణ మారణకాండ జరిగేదాకా, దేశ నాయకత్వం గానీ సమాజంగానీ బ్రిటిష్‌వారి నుంచి స్వతంత్రం కావాలని గట్టిగా అనుకోలేదు. అంటే మన జాతి నిర్మాణం, స్వతంత్ర పిపాస, ప్రజాస్వామ్య ప్రక్రియ, రాజ్యాంగ వ్యవస్థలు- ఇవన్నీ కేవలం ఒక శతాబ్ద కాలావధిలో జరిగాయి. ఈ స్వల్పకాలంలోనే చాలా గర్వించదగ్గ విజయాలు సాధించాం. హింస, రక్తపాతం లేకుండా ప్రపంచంలో ఎక్కడా చూడని రీతిలో 500కి పైగా సంస్థానాలను అనతికాలంలోనే స్వతంత్ర భారతంలో విలీనం చేయగలిగాం. దేశ విభజన సమయంలో చెలరేగిన అరాచకత్వాన్ని వేగంగా అదుపు చేసి ప్రశాంత పరిస్థితులను, సామరస్య వాతావరణాన్ని ఏర్పాటు చేయగలిగాం. బీదరికం, నిరక్షరాస్యత తాండవిస్తున్న దేశంలో వయోజన ఓటుహక్కును, ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పి- స్వేచ్ఛను, మానవ హక్కులను, ప్రజల స్వపరిపాలనను కాపాడుకోగలిగాం. అధికారాలపై తరచు అదుపు తప్పినా, క్రమబద్ధంగా జరిగే ఎన్నికల ద్వారా శాంతియుతంగా అధికార మార్పిడిని ప్రజల అభీష్టం ప్రకారం సాధించగలుగుతున్నాం. భాషా ప్రయుక్త రాష్ట్రాల ద్వారా; అన్ని భాషలకు, మతాలకు, సంస్కృతులకు సమగౌరవం, స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా- ఐక్యతను, స్వేచ్ఛను కలపగలిగాం. మతం కారణంగా ముక్కలైన దేశంలో మత స్వేచ్ఛను, సామరస్యాన్ని కాపాడగలిగాం. దేశ విభజన నేపథ్యంలో అధికార కేంద్రీకరణతో మొదలైన రాజ్యవ్యవస్థలో కొంతమేరకైనా వికేంద్రీకృత సమాఖ్య వ్యవస్థ నిలదొక్కుకుంది. చారిత్రక అవగాహన ఉన్నవారికి, ప్రపంచ ప్రజాస్వామ్య పరిణామాలను నిశితంగా పరిశీలించేవారికి, భారత్ సాధించిన ఈ విజయాలు ఎంత అసాధారణమో, అపురూపమో బోధపడతాయి.

విద్యారంగంలో వైఫల్యం

ఇదంతా గత వైభవ కీర్తన కాదు. భారత్ వంటి సంక్లిష్ట సమాజంలోను, ప్రతికూల పరిస్థితులలోనూ సరైన నాయకత్వం, వ్యవస్థాగత ఏర్పాట్లు, హేతుబద్ధ విధానాలు, ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడు ఎన్ని మంచి ఫలితాలు సాధించవచ్చో ఈ విజయాలు రుజువు చేస్తాయి. నిజానికి భారత్ వంటి సమాజంలో సామాన్య ప్రజల భాగస్వామ్యం ద్వారా మాత్రమే దేశ ఐక్యతను, బీదరికం నిర్మూలనను, అందరికీ అవకాశాలను, అభివృద్ధిని, నిజమైన ప్రజాస్వామ్యాన్ని సాధించగలం. ఆహార ధాన్యాలు, పాలు, గుడ్లు, పత్తి వగైరా వ్యవసాయోత్పత్తులలో దేశం సాధించిన విజయాలు సామాన్య రైతుల భాగస్వామ్యంతో, ప్రజల కృషితో మంచి విధానాలు తోడవడం వల్ల వచ్చాయి. ఈ విజయాలు కేంద్రీకరణ వల్లో, తమను తాము దైవదూతలుగా భావించే నాయకుల వల్లో సాధ్యం కాలేదు. అవిద్య, అనారోగ్యం తాండవిస్తున్న దేశంలో చాలా ప్రాంతాల్లో జననాల రేటు తగ్గి, జనాభా పెరుగుదల అదుపులోకి వస్తున్నదంటే, అది బీద కుటుంబాల ముందుచూపువల్ల, తమ సంతానం తమకంటే ఉన్నతులు కావాలనే తపనవల్ల జరుగుతోందిగానీ- నియంతృత్వంవల్ల, కేంద్రీకరణవల్ల కాదు. ప్రభుత్వం మంచి విద్యనందించడంలో ఘోరంగా విఫలమైనా, లక్షలాది మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఆధునిక సాంకేతిక రంగాలలో నిష్ణాతులై ప్రపంచమంతటా గౌరవాన్ని, దేశంలో అభివృద్ధిని సాధిస్తున్నారంటే, అది మన సమాజంలోని ఆర్తివల్ల, బలమైన మన కుటుంబ వ్యవస్థవల్ల, తరవాత తరానికి అన్ని అవకాశాలను అందించాలనే తల్లిదండ్రుల తపనవల్ల సాధ్యమవుతోందికానీ- నాయకుల హుకుంవల్ల, అధికారుల చలవ వల్ల కాదు.

మన ముందున్న మొదటి సవాలు పేదరికం, కులపరమైన దుర్విచక్షణవల్ల పెరుగుతున్న అసమానతలను తొలగించడం. అందరికీ పుట్టుకతో సంబంధం లేకుండా ఎదిగే అవకాశాలు కల్పించి, వారి ఆదాయాలను పెంచడమే సిసలైన సవాలు.

ఏడు దశాబ్దాల భారతావని...

ఈ లక్ష్యాల సాధనకు ఆధునిక యుగంలో ప్రపంచమంతటా అనుసరిస్తున్న, ఫలితాలనిస్తున్న మార్గాలు మూడున్నాయి. మొదటి మార్గం: ప్రతి బిడ్డకు మంచి ప్రమాణాల విద్యను, ఉపాధికి పనికివచ్చే నైపుణ్యాన్ని ఆర్థికభారం లేకుండా అందించటం; ప్రతి కుటుంబానికి అన్ని స్థాయుల్లో ఖర్చు లేకుండా మంచి ఆరోగ్య సేవలనందించడం. ఈ విషయాల్లో భారత్ పరిస్థితి చాలా పేలవంగా, బాధాకరంగా ఉంది. విద్య, నైపుణ్యాల రంగంలో ప్రభుత్వం చాలా ఖర్చు పెడుతున్నా నూటికి 80 మంది పిల్లలకు కనీస ప్రమాణాల విద్య అందడం లేదు. ఇక ఆరోగ్యానికి ప్రభుత్వ ఖర్చు జాతీయాదాయంలో ఒక శాతం మాత్రమే. అంటే ఆరోగ్యాన్ని బాగా నిర్లక్ష్యం చేస్తున్న దేశాల జాబితాలో భారత్ కూడా ఉంది. ఆరోగ్య వ్యవస్థలను బాగుచేసి ప్రజలందరికి ఖర్చులేకుండా మంచి ఆరోగ్యం అందించాలంటే అదనంగా కనీసం ఒక శాతం (జాతీయాదాయంలో) నిధులు కేటాయించాలి.

వసతుల కల్పనలో వెనకబాటు

పేదరికం తొలగించటానికి రెండో కీలక మార్గం మౌలిక సదుపాయాల కల్పన. దాదాపు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనలో 49 పెద్ద దేశాలతో పోలిస్తే భారత్ అట్టడుగున అయిదు స్థానాల్లో మగ్గుతోంది. మంచినీరు, వరదనీటి పారుదల, మురుగునీటి పారుదల, పారిశుద్ధ్యం, విద్యుత్తు, రోడ్లు, రవాణా- వీటన్నింటినీ మెరుగుపరచడం అవసరం. కానీ, మన చేతలు ఆ అవసరాలను ప్రతిబింబించడంలేదు. పేరుకు ప్రజాస్వామ్యం ఉన్నా అధికారాన్ని చెలాయించే తీరు, స్థాయి చాలా మేరకు అప్రజాస్వామికంగా, ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉండటం భారత్ ఎదుర్కొంటున్న రెండో పెద్ద సవాలు! చట్టబద్ధ పాలన, అధికార కేంద్రీకరణతో ముడివడిన అంశమిది. మొదటి అంశం- చట్టం అధికారంలో ఉన్నవారి బందీగా మారిపోవడం. పేరుకు మన వ్యవస్థలో చట్టం అందరికీ సమానంగా వర్తించాలి. ప్రతి ఒక్కరూ- ప్రధాన మంత్రి మొదలు బంట్రోతు వరకు- చట్టానికి లొంగి ఉండాలి. అంటే మన వ్యవస్థలను చట్టం పాలిస్తుంది కాని వ్యక్తులు కాదు. కాని వాస్తవానికి చట్టం అధికారంలో ఉన్నవాళ్లకు, కండబలం ఉన్నవాళ్లకు, డబ్బున్నవాళ్లకు బందీ అయిపోయింది. పోలీసు యంత్రాంగం చట్టానికి కాక, అధికారానికి లోబడి పనిచేయాల్సి వస్తోంది. న్యాయస్థానాలకు స్వతంత్ర ప్రతిపత్తి ఉన్నా న్యాయమూర్తుల కొరతవల్ల, కోట్లాది కేసులు పేరుకుపోవడంవల్ల, సామర్థ్యాన్ని, జవాబుదారీతనాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల, న్యాయం అందే పద్ధతిని నిర్దేశించే చట్టాలు (ప్రొసీజరల్ లాస్)- సీఆర్‌పీసీ, సీపీసీ, ఎవిడెన్స్ చట్టం- లోపభూయిష్ఠం కావడంవల్ల సామాన్యులకు న్యాయం దుర్లభమవుతోంది.

మరో మూడేళ్లలో స్వతంత్ర భారతావనికి 75 ఏళ్లు నిండుతాయి. ఇతర దేశాలతో పోలిస్తే మనం కొన్ని రంగాల్లో గొప్ప విజయాలు సాధించాం. అలాగే మరెన్నో రంగాలలో తీవ్ర వైఫల్యాలనూ చవిచూశాం. పాశ్చాత్య దేశాల మాదిరిగా కొన్ని వందల ఏళ్లు ఓపిక పట్టి, కాలక్రమేణ ప్రజాస్వామ్యాన్ని బాగుపరచుకోవడం అన్నది ఆత్మహత్యాసదృశమే! కాలం మనకు పెద్ద శత్రువు. ప్రపంచీకరణ నేపథ్యంలో మన వైఫల్యాల వల్ల వచ్చిన అవకాశాలను అందుకుని పరిగెడుతున్న ఇతర వర్ధమాన దేశాలు, సంపన్న దేశాలలో పెరుగుతున్న అసహనం, పక్కలో బల్లెంగా మారిన చైనా... ఇవన్నీ మన ప్రమేయం లేకుండా జరుగుతున్న ప్రపంచ పరిణామాలు. గతానుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని పొరపాట్లను సరిదిద్దుకుంటేనే- ఒక దేశంగా గౌరవాన్ని పొందగలం. మన యువతకు, తరవాతి తరానికి న్యాయం చేయగలం. చిత్తశుద్ధి, నిజమైన దేశభక్తి ఉంటే 75వ స్వతంత్ర దినోత్సవం నాటికి ఈ మార్పులకు శ్రీకారం చుట్టి, జాతి భవిష్యత్తుకు రహదారి వేయగలం!

(రచయిత- ప్రజాస్వామ్య పీఠం (ఎఫ్‌డీఆర్), లోక్‌సత్తా వ్యవస్థాపకులు)

ప్రజాస్వామ్యం... నేతిబీరకాయ చందం

కేంద్రీకృత పాలనలో ప్రజాస్వామ్యం నేతి బీరకాయలో నెయ్యి లాంటిది. నిజమైన ప్రజాస్వామ్యం అంటే పౌరులకు అతి దగ్గరగా, వారికి అర్థమయ్యే రీతిలో, వారి ప్రమేయంతో, వారి జీవితాలను ప్రభావితం చేసేలా నిర్ణయాలు తీసుకోవడంతోపాటు వాటి అమలు సైతం సక్రమంగా జరగాలి. ప్రజల ఓటుకు, వారి దైనందిన జీవితానికి; మనం కట్టే పన్నులకు- మనకందే సేవలకు; అధికారానికి- బాధ్యతకు మధ్య సన్నిహిత సంబంధం ఉన్నప్పుడే ఓటు సార్థకమవుతుంది. ప్రజల ఒత్తిళ్ల కారణంగా చుట్టూ ఉన్న పరిస్థితులు మారతాయి. పన్నుల డబ్బుతో సేవలు, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. కేంద్రీకృత పాలనలో పరిపాలన మేడిపండులాంటిది. దాని పొట్టవిప్పి చూస్తే పురుగులుంటాయి. ఓటుకు డబ్బు లేదా దీర్ఘకాల ప్రయోజనాలను తాకట్టు పెడితే తాత్కాలిక తాయిలాలు రాజ్యమేలతాయి. ధన రాజకీయం, దోపిడీ రాజకీయం, అధికార క్రీడే సర్వస్వంగా మారడం స్వతంత్ర భారతంలో మనమెదుర్కొంటున్న మూడో కీలక సవాలు. ఓట్ల కొనుగోలు, తాయిలాలు, కుల, మత, ప్రాంతీయ విభజనలతో ఓటు బ్యాంకులు, అవినీతి, పౌర సేవల వైఫల్యం- ఇవన్నీ ప్రజాస్వామ్యాన్ని, స్వాతంత్ర్యాన్ని అపహాస్యం చేస్తున్నాయి.

జలపుష్పాలు వికసించేలా...

పౌష్టికాహారంలో చేపలూ ఓ భాగం. పోషక విలువలే కాకుండా ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ వీటిలో అధికంగా ఉంటాయి. ప్రజల్లో ఈ విషయంపై అవగాహన పెరగడం- ఆక్వారంగం ఊపందుకునేందుకు కొంతవరకు దోహదపడింది. దేశంలోని సుదీర్ఘ తీరప్రాంతం, మంచినీటి వనరులు, నైపుణ్యం గల మత్స్యకారులది ఆక్వా రంగం ప్రగతిలో కీలకపాత్ర. ఆక్వా ఉత్పత్తిలో భారత్‌ది ప్రపంచంలో రెండోస్థానం. ఆహార వినియోగంలో పదో స్థానం. దేశంలో చేపలు, రొయ్యల తలసరి వినియోగం 5-6 కిలోలు. ఈ విషయంలో మిగిలిన ఆసియా దేశాలతో పోల్చి చూస్తే భారత్ ఎంతో వెనకబడి ఉన్నదనే చెప్పాలి. తలసరి వినియోగం జపాన్‌లో 50, చైనాలో 35, శ్రీలంకలో 18 కిలోల చొప్పున ఉంది.

దేశవాళీకి చెందిన బొచ్చె, శీలావతి (రాగండి), మోసు (మిరగల్) తదితర రకాలు తక్కువ సమయంలో కిలో కంటే ఎక్కువ బరువు పెరిగే అనుకూల వాతావరణం తెలుగురాష్ట్రాల్లో ఉంది. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, వివిధ దేశాల్లో విజయవంతమైన విధానాలను అనుసరించడం ద్వారా దిగుబడులు పెరిగాయి. చేపలు, రొయ్యల మేత, ఆహారశుద్ధి, మందుల పరిశ్రమలు విస్తరించాయి. శాస్త్రసాంకేతిక సలహాదారులకూ కొదవ లేదు. కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాల ప్రోత్సాహకాలూ బాగానే ఉన్నాయి. ఆక్వా ఉత్పత్తిలో భారత్ అగ్రశ్రేణిలో ఉండేందుకు తెలుగు రాష్ట్రాలు కీలకపాత్ర పోషించాయని చెప్పాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నంత మంచినీటి చేపల పెంపకం విస్తీర్ణం ప్రపంచంలో మరెక్కడా లేదు. దాదాపు రెండు లక్షల హెక్టార్లలో ఇక్కడ చేపల చెరువులు విస్తరించి ఉన్నాయి.

ఎగుమతులపైనే ఆధారం

ఆక్వారంగం మొదటి నుంచీ వ్యవస్థీకృతం కాలేదు. ఎంతమంది రైతులున్నా, మత్స్యకారులున్నా ఎవరిదారి వారిదే. మధ్యవర్తుల పాత్ర అధికంగా ఉంది. పరిశ్రమ ఎక్కువగా ఎగుమతులపై ఆధారపడింది. ఈ ఉత్పత్తులకు త్వరగా పాడైపోయే లక్షణం ఉంది. ఒడుదొడుకులూ ఎక్కువే. పాడి, కోళ్ళ పరిశ్రమల తరహాలో ఈ రంగంలోనూ సహకార వ్యవస్థను ఏర్పాటు చేయగలిగితే సుస్థిరమైన ప్రగతికి అవకాశం ఉంటుంది. తెలుగు రాష్ట్రాల చేపలు దేశవ్యాప్తంగా 130 మండీలలో అమ్ముడుపోతున్నాయి. చేపల కొనుగోలు కొందరు వర్తకుల చేతుల్లోనే ఉండటంవల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ఏటా చేపల సరఫరా ద్వారా మార్కెటింగ్ శాఖకు కోట్ల రూపాయల 'సెస్' లభిస్తుంది. మత్స్య, మార్కెటింగ్ శాఖల సమన్వయం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 130 చేపల మండీల్లోని రోజువారీ ధరలను ప్రసారమాధ్యమాల ద్వారా రైతులకు తెలియపరచే ఏర్పాట్లు చేయాలి. తద్వారా గిట్టుబాటు ధర దక్కడానికి ఆస్కారం ఉంటుంది. నిత్యం చేపల డిమాండును తెలియజేయడం ద్వారా రైతులు 'పట్టుబడి' ప్రణాళికలు రూపొందించుకునే అవకాశం ఉంటుంది.

ఆక్వా రంగం తీరుతెన్నులు

పాలకులు ఎక్కువగా దిగుబడి పెంచడంమీదే దృష్టి పెడుతున్నారు. పథకాలు, సబ్సిడీలను దిగుబడిని పెంచే విధానాలకే పరిమితం చేస్తున్నారు. తెలుగురాష్ట్రాల్లో ఉత్పత్తయ్యే బొచ్చె, శీలావతి (రాగండి), మోసు (మిరగల్) చేపల రుచి వేరే ఏ చేపకూ ఉండదు. వీటిని వినియోగదారుకు వేగంగా చేరవేసే వ్యవస్థలను రూపొందించాలి. వాణిజ్య విలువ కలిగిన కొర్రమీను వంటి జాతుల చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలి. మార్కెటింగ్ శాఖతో సమన్వయం చేసుకుని ప్రముఖ దుకాణాలకు, రైతు బజార్లకూ సరఫరా చేయవచ్చు. తరచూ ఆక్వా మేళాలు నిర్వహించడం వల్ల రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రస్తుతం ఆన్‌లైన్లో ఆర్డర్ ఇస్తే వండిన ఆహారాన్ని నేరుగా ఇళ్లకే సరఫరా చేస్తున్న యాప్‌లకు, మహిళా మత్స్యకార సంఘాలకూ మధ్య సానుకూల వ్యాపార ఒప్పందాలు కుదర్చవచ్చు. ఐటీ కంపెనీలు, షాపింగ్ మాల్స్, బస్టాండ్లు వంటి చోట్ల రాయితీ ధరకు ఆక్వా ఫుడ్‌స్టాల్స్ ఏర్పాటు చేయవచ్చు. నగరాల్లో వినియోగం పెంచేందుకు 'నేరుగా వండుకునేందుకు వీలుగా (రెడీ టు కుక్)' శీతలీకరణ స్థితిలో, పరిశుభ్ర వాతావరణంలో ఈ ఉత్పత్తులను ప్రజలకు అందించాలి. సృజనాత్మక విధానాల ద్వారా పరిశ్రమను ప్రోత్సహించాలి. అప్పుడే మత్స్యకారులు, ఆక్వా రైతుల ఆదాయం పెరుగుతుంది. సముద్రంలో, మంచినీటిలో ఉత్పత్తయ్యే చేపలు, రొయ్యలు ఆరోగ్యకరమని నిపుణులు సూచిస్తున్నారు.

భారత్‌లో జలాశయాలు, సాగునీటి చెరువుల్లో హెక్టారుకు వంద నుంచి 150 కిలోల చేప దిగుబడి లభిస్తోంది. ఆసియా దేశాల్లో హెక్టారుకు 300 నుంచి 1,100 కిలోల వరకు దిగుబడి వస్తోంది. దిగుబడి వృద్ధిచేయాలంటే జలాశయాల్లో విడుదల చేసే చేపపిల్లల సంఖ్యనూ పెంచాలి. ప్రస్తుతం హెక్టారుకు 500 చేపపిల్లలను విడుదల చేస్తున్నారు. చేపలకు అందుబాటులో ఉన్న ఆహార పరిమాణాన్ని (ప్లవకాల శాతం) బట్టి హెక్టారుకు తొలివిడతగా 500, మలి విడతగా 250 పిల్లలను విడుదల చేస్తే ఫలితాలు మెరుగ్గా ఉంటాయి.

తెలంగాణలో సాగునీటి, గ్రామ పంచాయతీ చెరువుల్లో, జలాశయాల్లో చేప, రొయ్య పిల్లలను భారీస్థాయిలో విడుదల చేస్తున్నారు. వేసవిలో నీటి పరిమాణం తగ్గడంతో ఒకేసారి 'పట్టుబడి' చేయాల్సిన అగత్యం తలెత్తుతోంది. పారిశ్రామికీకరణ జరగని జిల్లాల్లోని మంచినీటి వనరుల్లో పెంచిన చేపలకు భారీ గిరాకీ కల్పించవచ్చు. వాటిలో ఎటువంటి భార లోహ అవశేషాలు ఉండవు. వాటిని సేంద్రీయ చేపలుగా మార్కెటింగ్ చేస్తే అధిక ధర రావడానికి ఆస్కారం ఉంటుంది. మత్స్యకారులను ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించేందుకు ప్రభుత్వాలు ఇలాంటి ఆచరణాత్మక ప్రణాళికలను రూపొందించడం అవసరం. రాష్ట్రంలో పంజరంలో చేపల పెంపకం (కేజ్ కల్చర్) కోసం చేస్తున్న ప్రయోగాలూ సత్ఫలితాలనిస్తున్నాయి.

విత్తన చట్టం లేక వెతలు

ఆంధ్రప్రదేశ్‌లో అధికశాతం సాగులో ఉన్న రొయ్య వనామీ. దిగుబడిలో 90 శాతం ఎగుమతుల మీదే ఆధారపడి ఉంది. ఎకరా రొయ్యల సాగుకు మూడు లక్షల రూపాయలు ఖర్చవుతుంది. రొయ్యపిల్ల కొనుగోలుకే రూ.30 నుంచి రూ.40 వేలు వ్యయమవుతుంది. అత్యున్నత ప్రమాణాలు పాటించే 'హ్యాచరీ'ల నుంచి రొయ్య పిల్లలను కొనుగోలు చేయాలి. కానీ, కొన్ని సంస్థలు నాసిరకం రొయ్య పిల్లను తక్కువ ధరకు రైతులకు అంటగడుతున్నాయి. పకడ్బందీ విత్తన చట్టాన్ని ఇక్కడ అమలు చేయాలి. రొయ్యలకు ఇచ్చే ఆహారం, మందుల విషయంలోనూ నిపుణుల పర్యవేక్షణ అవసరం. ఈ జాగ్రత్తలను సరిగ్గా పాటించకపోవడంతో నష్టాలను చవిచూడాల్సి వస్తోంది. ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టిసారిస్తే ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు జిల్లాల్లో కేంద్రీకృతమైన ఆక్వారంగం రాష్ట్రంలోని సగం జనాభా ఆర్థిక స్థితిని మార్చగలదనడంలో అతిశయోక్తి లేదు!

– కరణం గంగాధర్

(రచయిత- ఆక్వా రంగ నిపుణులు)

రక్షాబంధనం

కుటుంబ బంధాల్లో సోదరీ సోదరుల ప్రేమానుబంధం ఎంతో గొప్పది. పది కాలాలపాటు నిలిచే ఈ బంధమే భారతీయ కుటుంబ వ్యవస్థకు పునాది. ఆడపడుచు సర్వదా అన్నదమ్ముల క్షేమమే కోరుకుంటుంది. అందుకే ఈ రోజున వాళ్లకు రక్షాబంధనం కడుతుంది. నుదుట తిలకం దిద్ది, హారతిచ్చి, తీపి తినిపిస్తుంది. ఈ పండుగను గుజరాత్‌లో 'పవిత్రోపనాతిని' అని, పశ్చిమ్ బంగ, ఒడిశాలలో 'ఝులన్ పూర్ణిమ' అనీ పిలుస్తారు. గుజరాతీ బ్రాహ్మణులు తమ పోషకుల్ని దర్శించి, వారి ముంజేతికి రాఖీ కడతారు.

'రాఖీ' అంటే నూలు లేక పట్టుదారంతో తయారుచేసే తోరం. ముచ్చి బంగారం కొద్దిగా ఆ తోరానికి ముడివేస్తారు. 'ఓ రక్షా! దానవ ప్రభువైన బలి పూనుకొన్న ద

సర్కారు బడి వెలవెల

❑ గత ఏడాది తగ్గిన 70,993 మంది విద్యార్థులు ❑ ఒకటో తరగతిలోనే 34 వేల మంది తగ్గారు

❑ కేంద్రానికి పాఠశాల విద్యాశాఖ నివేదికలో వెల్లడి ❑ ప్రైవేట్‌లో పెరిగిన 41,335 మంది

ఈనాడు - హైదరాబాద్

సర్కారీ పాఠశాలల్లో గత విద్యా సంవత్సరంలో దాదాపు 71 వేలమంది విద్యార్థులు తగ్గినట్లు పాఠశాల విద్యాశాఖ తేల్చింది. అదే సమయంలో ప్రైవేట్ పాఠశాలల్లో 41 వేలకుపైగా పెరిగారు. 2018-19 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాల విద్యాశాఖ కేంద్ర మానవ వనరుల శాఖకు సమర్పించిన జిల్లా ప్రాథమిక విద్యా సమాచారం (డైస్) గణాంకాల నివేదిక ద్వారా ఈ విషయం స్పష్టమవుతోంది. గత ఏడాది ఆగస్టులో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో 2017-18 కంటే 2018-19లో 1.19 లక్షలమంది పెరిగారని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. డైస్ గణాంకాల్లో మాత్రం విద్యాశాఖ విద్యార్థుల సంఖ్య తగ్గినట్లు వెల్లడించడం గమనార్హం. ఈ విద్యా సంవత్సరంలో (2019-20) పెరుగుతారని.. బీసీ గురుకులాల సంఖ్య పెరగడం, కేజీబీవీల్లో విద్యార్థుల నమోదు పెరగడమే ఇందుకు నిదర్శనమని అధికారులు చెబుతున్నారు. అయితే కేంద్రం 'డైస్' గణాంకాలనే ప్రామాణికంగా తీసుకుంటుంది. వాటి ప్రకారం మధ్యాహ్న భోజనం, సమగ్ర శిక్ష అభియాన్ నిధులు కేటాయిస్తుంది.

నివేదికలోని ముఖ్యాంశాలివి..

★ 2017-18లో రాష్ట్రవ్యాప్తంగా నమోదైన మొత్తం విద్యార్థుల సంఖ్య 58,36,310. 2018-19లో ఆ సంఖ్య 58,06,652గా నమోదైంది. దీన్నిబట్టి దాదాపు 30 వేలమంది తగ్గారు. అంటే రాష్ట్రంలో బడి ఈడు పిల్లల సంఖ్యే తగ్గినట్లు అంచనా.

★ ప్రైవేట్ పాఠశాలల్లో 2017-18లో 30,77,884 మంది విద్యనభ్యసించగా.. 2018-19లో ఆ సంఖ్య 31,19,219కు పెరిగింది.

★ 2017-18తో పోలిస్తే సర్కారీ బడుల్లో 3, 8, 9, 10 తరగతుల్లో విద్యార్థులు పెరగగా మిగిలిన తరగతుల్లో తగ్గారు.

★ ప్రైవేట్ పాఠశాలల్లో 1, 8, 9 తరగతుల్లో తగ్గగా.. మిగిలిన వాటిల్లో పెరిగారు. 2017-18లో 30,77,884 మంది ఉండగా.. 2018-19లో 31,19,219 మంది విద్య నభ్యసించారు. అంటే 41,335 మంది పెరిగారు.

కేజీబీవీల్లో పెరిగిన విద్యార్థులు

రాష్ట్రవ్యాప్తంగా 475 కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) ఈ విద్యాసంవత్సరం (2019-20) విద్యార్థినుల సంఖ్య పెరిగింది. గత విద్యా సంవత్సరం 6 నుంచి 10వ తరగతి వరకు 83,257 మంది ఉండగా ఈ విద్యా సంవత్సరం 94,606 మంది ఉన్నారు. అంటే 11,349 మంది పెరిగారు. గత ఏడాది 88 చోట్ల ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశపెట్టగా అందులో 5,152 మంది ప్రవేశాలు పొందారు. ఈసారి 172 చోట్ల ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో 16,602 మంది చేరారు.

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థుల నమోదు గణాంకాలివి

తరగతి	2017-18	2018-19
1	2,66,510	2,32,480
2	2,53,832	2,35,357
3	2,40,018	2,46,328
4	2,37,345	2,36,479
5	2,74,650	2,64,090
6	3,04,804	2,85,726
7	3,12,723	3,02,673
8	3,05,916	3,07,387
9	2,91,012	2,97,213
10	2,71,616	2,79,700
మొత్తం	27,58,426	26,87,433

సమైక్యతకు సంకేత రూపం

స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని ట్రినిటీ స్కూలు విద్యార్థులు దేశభక్తిని రేకెత్తించే కార్యక్రమాలు నిర్వహించారు. గాంధీ వేషధారణలో 500 మంది విద్యార్థులు, మరో వెయ్యి మంది భారతదేశ పటం ఆకారంలో కూర్చొని జాతీయ సమైక్యతను చాటారు. ప్రపంచ శాంతి, గ్రామ స్వరాజ్యం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.

– న్యూస్‌టుడే, చౌటుప్పల్

యాభై ప్రాణాలుపోయినా...

అక్షరాల యాభైకి పైగా ప్రాణాలు.. ఈ అసంపూర్తి రైలు ఓవర్ వంతెన వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాల్లో గాలిలో కలసిపోయాయి. పదేళ్ల కిందట వంతెన నిర్మాణం అర్ధంతరంగా ఆగిపోయింది. ఇప్పటివరకు పనుల్లో ఎలాంటి పురోగతి లేదు. రైల్వే శాఖ, రాజీవ్ రహదారి నిర్వహణ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య సమన్వయం లేకపోవడంతో నాలుగు వరుసల రహదారి ఇక్కడ ఇరుగ్గా మారింది. పెద్దపల్లి జిల్లా రామగుండం సమీపంలోని బసంత్‌నగర్ వద్ద రాష్ట్ర రహదారిపై ఈ పరిస్థితి నెలకొంది. వంతెన అసంపూర్తి నిర్మాణంతో రాజీవ్ రహదారిపై ఒకవైపు ఇరుకైన మార్గంలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.

–ఈనాడు, కరీంనగర్

వైద్యవిద్య ప్రవేశాల కేసులో వాదనలు పూర్తి

తీర్పును వాయిదా వేసిన హైకోర్టు

ఈనాడు, హైదరాబాద్: కాళోజీ నారాయణరావు వైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న వైద్య విద్య ప్రవేశాలకు సంబంధించి దాఖలైన పిటిషన్లలో సుదీర్ఘ వాదనలను విన్న హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. ఆగస్టు 31లోగా ప్రవేశాలు పూర్తి చేయాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులను దృష్టిలో ఉంచుకుని తీర్పును వెలువరిస్తామని పేర్కొంది. ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి కోర్సుల రెండో విడత కౌన్సెలింగ్ జీవో 550, 114 ప్రకారం జరగలేదంటూ ఆదిలాబాద్‌కు చెందిన భావన, మరికొందరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. రెండో విడతలో ఓపెన్ మెరిట్ కోటా కింద సీటు పొందిన రిజర్వుడ్ అభ్యర్థులను రిజర్వేషన్ కేటగిరీ కింద చూపించడాన్ని తప్పుబడుతూ ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై బుధవారం జస్టిస్ పి.వి.సంజయ్‌కుమార్, జస్టిస్ పి.కేశవరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది ఎ.సత్యప్రసాద్ వాదనలు వినిపిస్తూ.. ఓపెన్ మెరిట్ కింద కన్వీనర్ కోటాలో సీట్లు పొందిన అభ్యర్థులకు వారి రిజర్వేషన్ ఆధారంగా రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదన్నారు. ఇలా సీట్లు పొందిన విద్యార్థులు తమకు నచ్చిన కాలేజీని ఎంపిక చేసుకునే అవకాశాన్ని 2001 నాటి జీవో 550, తెలంగాణ ప్రభుత్వం 2017 జులైలో ఇచ్చిన జీవో 114లు అనుమతిస్తాయన్నారు. వర్సిటీ తరపు న్యాయవాది ప్రభాకర్‌రావు వాదనలు వినిపిస్తూ.. ఆయా కాలేజీలు పంపిన ఖాళీల వివరాల ఆధారంగా రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు. మొదటిసారి అడ్మిషన్‌ను వదులుకున్న మెరిట్ రిజర్వేషన్ అభ్యర్థులు ఇంకో అవకాశాన్ని ఎంపిక చేసుకునేదాకా ఎదురుచూడాల్సిందేనన్నారు. ఈ దశలో ధర్మాసనం జోక్యం చేసుకుంటూ సీటు వచ్చినా చేరకపోవడం వల్ల ఏర్పడే ఖాళీలకు ఎన్నిసార్లు కౌన్సెలింగ్ నిర్వహిస్తారని ప్రశ్నించగా.. ప్రతి ఏడాది నాలుగుసార్లదాకా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు న్యాయవాది తెలిపారు. అడ్మిషన్ల ప్రక్రియ సక్రమంగా జరగలేదని, ఒక్కో కాలేజీని విడిగా చూస్తూ రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉందని మరో పిటిషనర్ తరపు న్యాయవాది రవిశంకర్ జంధ్యాల ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా 27 కాలేజీల్లో జరిగిన ప్రవేశాల ప్రక్రియ వివరాలను సమర్పించగా.. కొంటరు దాఖలు చేయాలని వర్సిటీ తరపు న్యాయవాదిని ధర్మాసనం ఆదేశిస్తూ తీర్పును వాయిదా వేసింది.

కోర్టు ధిక్కరణ కేసులో శిక్ష అమలు నిలిపివేత

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- మల్లన్నసాగర్ భూసేకరణ వ్యవహారంలో అధికారులకు ఊరట

ఈనాడు, హైదరాబాద్: సిద్దిపేట జిల్లా వేములఘాట్‌లో వ్యవసాయ కూలీల అభ్యంతరాలను పరిష్కరించకుండా మల్లన్నసాగర్ పనులను కొనసాగించరాదన్న ఉత్తర్వులను ఉల్లంఘించారంటూ ముగ్గురు అధికారులకు సింగిల్ జడ్జి విధించిన శిక్ష అమలును నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ధిక్కరణ నేరం కింద మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సిద్దిపేట ఆర్డీఓ జయచంద్రారెడ్డి, తొగుట ఎమ్మార్వో ఎల్.వీర్‌సింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు గజ్వేల్ డివిజన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ టి.వేణులు వేర్వేరుగా అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్.ఎస్.చౌహాన్, జస్టిస్ షమీమ్ అక్తర్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది సంజీవ్‌కుమార్ వాదనలు వినిపిస్తూ.. గతంలో ఇలాంటి కేసుల్లో శిక్ష అమలును నిలిపివేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వాదనలు వినిపించడానికి గడువు కావాలని న్యాయవాది కోరగా.. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పు అమలును నిలిపివేస్తూ ధర్మాసనం విచారణను వాయిదా వేసింది.

సింగరేణి భూముల క్రమబద్ధీకరణకు సెప్టెంబరు 10 వరకు గడువు

ఈనాడు, హైదరాబాద్: సింగరేణి భూముల క్రమబద్ధీకరణ (జీవో నం.76)కు అర్హులైన లబ్ధిదారులు సెప్టెంబరు 10లోగా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ సూచించారు. ఈ మేరకు సీసీఎల్ఏ వెబ్‌సైట్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ మేరకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కుమురం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల కలెక్టర్లు అక్కడి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

దొంగలు చిక్కారు.. డబ్బుల మూటే దొరకాలి!

- రాచకొండ పోలీసుల అదుపులో రాంజీనగర్ ముఠా
- వనస్థలిపురం ఏటీఎం వద్ద రూ.58.97 లక్షల దోపిడీ కేసులో నలుగురి అరెస్టు

ఈనాడు, హైదరాబాద్: దృష్టి మరల్చి దోపిడీలకు పాల్పడే రాంజీనగర్ దొంగల ముఠా ఎట్టకేలకు రాచకొండ పోలీసులకు చిక్కింది. వనస్థలిపురంలో మే నెల 7న జరిగిన 'సంచలన దోపిడీ' చిక్కుముడి వీడింది. బుధవారం నలుగురు దొంగల్ని అరెస్టు చేశారు. దోపిడీ పూర్వాపరాలను రాచకొండ కమిషనర్ మహేశ్ భగవత్ బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వనస్థలిపురం పనామా గోదాం సమీపంలోని యాక్సిస్ బ్యాంకు ఏటీఎం వద్ద మే 7న దోపిడీ జరిగింది. ఏటీఎం యంత్రంలో డబ్బు నింపేందుకు వచ్చిన సిబ్బంది దృష్టిని మరల్చిన దొంగలు రూ.58.97 లక్షల్ని ఎత్తుకెళ్లారు. సీసీ కెమెరాల్లో చిత్రాల ఆధారంగా పార్తీబన్ దీపక్ అలియాస్ దీపు(31) ముఠాగా పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఎల్‌బీనగర్ ఎస్‌వోటీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌బాబు బృందం తమిళనాడులోని తిరుచిరాపల్లి జిల్లా రాంజీనగర్‌కు వెళ్లింది. దీపక్‌తో పాటు తంగరాజ్(31), యోగరాజ్(23), సురేశ్(36) దోపిడీలో పాల్గొన్నట్లు ఆధారాలు సేకరించింది. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఈ ముఠాసభ్యులు మరో దోపిడీ కోసం హైదరాబాద్‌కే వచ్చినట్లు సమాచారం రావడంతో వనస్థలిపురం ఆటోనగర్ వద్ద పోలీసులు మాటువేసి పట్టుకున్నారు. వారి కారులో ఉన్న రూ.4.1 లక్షల నగదు, 15 కిలోల గంజాయి, ఆరు సెల్‌ఫోన్లని స్వాధీనం చేసుకున్నారు. వీరితోపాటు తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లకు చెందిన ముఖేష్, శరవణన్, ఆర్ముగం, తోమోదరన్, కుమరన్, కుమార్, వడివేలు, రాజు, గోకుల్, ఆదిత్య ఈ దోపిడీలో పాల్గొన్నట్లు గుర్తించి గాలింపు ముమ్మరం చేశారు. దీపక్‌పై తాజా కేసుతోపాటు విశాఖపట్నంలో రెండు, రాంజీనగర్‌లో మరో హత్యకేసు ఉన్నట్లు గుర్తించారు. అతడిపై పీడీ చట్టం ప్రయోగిస్తామని మహేశ్ భగవత్ వెల్లడించారు.

ఆరుబయలు అంతర్ధానం

నూరు శాతం ఓడీఎఫ్‌గా తెలంగాణ ❑ ప్రకటించిన కలెక్టర్లు ❑ 66శాతం పంచాయతీల్లో తనిఖీలు పూర్తి

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ గ్రామాల్లో ఇప్పుడు నూరు శాతం మందికి మరుగుదొడ్లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో కేంద్ర నిర్దేశిత గడువైన 2019 అక్టోబరు 2వ తేదీకి నెలా పదిహేను రోజుల ముందే రాష్ట్రం ఓడీఎఫ్ (ఆరు బయలు మల విసర్జన రహిత) హోదాను పొందినట్లైంది. నూరుశాతం గృహాల్లో మరుగుదొడ్లను నిర్మించినట్లుగా అన్ని జిల్లాల కలెక్టర్లు తాజాగా ప్రకటించగా, ఆ విషయాన్ని కేంద్ర స్వచ్ఛభారత్ మిషన్ ఒక నివేదికలో వెల్లడించింది. కలెక్టర్ల ప్రాథమిక ప్రకటన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కనీసం రెండు విడతల్లో ఆయా పంచాయతీల్లో తనిఖీలను నిర్వహించి తుది ఓడీఎఫ్ ప్రకటనను ఇవ్వాల్సి ఉంటుంది. ఇలా ఇప్పటికి 66శాతం పంచాయతీలను ఓడీఎఫ్‌గా ధ్రువీకరించింది.

తెలంగాణ గ్రామాల్లో మొత్తం 42 లక్షల గృహాలుండగా.. రాష్ట్ర ఆవిర్భావ సమయానికి కేవలం 11లక్షల (27శాతం) గృహాల్లోనే మరుగుదొడ్లు ఉండేవి. కేంద్రం 2014లో స్వచ్ఛభారత్ మిషన్‌ను ప్రవేశపెట్టి గ్రామాల్లో నిర్మించుకునే మరుగుదొడ్డికి రూ.12వేల చొప్పున ఇస్తుండటంతో క్రమేణా వాటి సంఖ్య పెరుగుతూ వచ్చింది.

నల్గొండ జిల్లా గిరిజన గ్రామంలో నిర్మించుకొన్న మరుగుదొడ్డి

పలు రాష్ట్రాలు నూరుశాతం ఓడీఎఫ్‌ను సాధించగా తెలంగాణ, ఒడిశా, గోవా, బిహార్ వెనుకపడ్డాయంటూ గత నెలలో వెలువడిన కేంద్ర ఆర్థిక సర్వే నివేదిక విమర్శించింది. ఇప్పుడు కలెక్టర్ల ప్రకటనలతో రాష్ట్రం సైతం మిగతా రాష్ట్రాల సరసన నిలబడినట్లు స్పష్టమవుతోంది.

మరుగుదొడ్డిని వాడకుండా మళ్లీ ఆరుబయలుకు వెళ్తుంటే ఆ గ్రామానికి ఓడీఎఫ్ హోదా ఉండదు.

రాష్ట్రంలోని గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలిలా..

2014నాటికి ఉన్నవి	11,56,290
2014-15	1,31,955
2015-16	2,38,427
2016-17	5,20,029
2017-18	15,82,975
2018-19	4,69,698
2019-20	1,54,974
మొత్తం	42,54,348

అందుకే.. కలెక్టర్లు ప్రకటించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కనీసం రెండుసార్లు తనిఖీ చేయించాల్సి ఉంటుంది. పంచాయతీ తీర్మానమూ అవసరం. అప్పుడే రాష్ట్రాన్ని సంపూర్ణ ఓడీఎఫ్‌గా కేంద్రం ధ్రువీకరిస్తుంది. రాష్ట్రంలో మొత్తం 8,674 ఉమ్మడి పంచాయతీలుండగా.. వాటిలో 5,794 (66.79శాతం) ఉమ్మడి పంచాయతీల్లో తనిఖీల ప్రక్రియ పూర్తయింది. మిగతా వాటి తనిఖీలు పూర్తికావాల్సి ఉంది. ఓడీఎఫ్ వల్ల దేశంలో నీళ్ల విరేచనాలు తగ్గి ఆ మేరకు మరణాలు తగ్గుముఖం పట్టాయని, ఆరోగ్యాలు కుదుటపడి గ్రామీణుల పొదుపు మొత్తాలు 2.4శాతం మేర పెరిగాయని కేంద్ర ఆర్థిక సర్వే వెల్లడించింది.

గుర్రంపల్లిలో గృహాలకు విద్యుత్తు సరఫరా తొలగిస్తున్న సిబ్బంది

మరుగుదొడ్డి కడితేనే విద్యుత్ పునరుద్ధరణ

మరుగుదొడ్లు నిర్మించుకోకుండా నిర్లక్ష్యం చూపుతున్న వారిపై అధికారులు కొరడా ఝుళిపించారు. నివాసాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. నిర్మాణాలు పూర్తి చేస్తేనే సరఫరా పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా జిల్లేడుచౌదరిగూడ మండలం గుర్రంపల్లిలో దాదాపు 50 కుటుంబాలు మరుగుదొడ్లు నిర్మించుకోలేదు. ప్రత్యేక అధికారి హమీద్ గ్రామంలో నిద్ర చేసి హెచ్చరించినా.. కొంతమంది మాత్రమే నిర్మాణాలు చేపట్టారు. వాటినీ పూర్తి చేయలేదు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఎంపీడీఓలు ప్రతాప్‌రెడ్డి, యాదగిరిగౌడ్, కార్యదర్శులు బుధవారం గ్రామంలో పర్యటించారు. శౌచాలయాలు నిర్మించని, మధ్యలో నిలిపివేసిన వారి ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. రేషన్ నిలిపివేస్తే మరో గ్రామంలో తెచ్చుకుంటున్నారని, అందుకే విద్యుత్తు సరఫరా నిలిపివేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓలు ఓ ఇంటి వద్ద శౌచాలయం నిర్మాణ పనిలో చేయి కలిపారు.

- న్యూస్‌టుడే, జిల్లేడు చౌదరిగూడెం, రంగారెడ్డి జిల్లా

మరో'దారి'లేక మరణం!

రహదారి సరిగాలేక, వైద్యం అందక ములుగు జిల్లాలో వృద్ధుడు మృతి

మంగపేట, న్యూస్‌టుడే: ఓ వైపు చందమామపై కాలు మోపేందుకు వడివడిగా అడుగులు పడుతున్న అత్యాధునిక సాంకేతిక యుగంలో.. రోడ్డు సౌకర్యం సరిగాలేక, వైద్యం అందక ఓ నిండు ప్రాణం బలైంది. హృదయవిదారకమైన ఈ ఘటన బుధవారం ములుగు జిల్లా ఏజెన్సీలో చోటుచేసుకుంది. మంగపేట మండలం పూరేడుపల్లికి చెందిన సప్కు నాగయ్య(60)కు వారం క్రితం జ్వరం వచ్చింది. స్థానికంగా ఆర్ఎంపీ వద్ద వైద్యం చేయించినా.. నయం కాలేదు. బుధవారం కడుపునొప్పి ఎక్కువ కావడంతో 108 అంబులెన్స్‌కు ఫోన్‌చేసి నాగయ్యను తీసుకుని పూరేడుపల్లి నుంచి ఆటోలో మంగపేటకు బయలు దేరారు. మొట్లగూడెం సమీపంలోని మల్లూరువాగుపై డైవర్షన్ రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకుపోవడంతో ఆటో ముందుకు కదల్లేదు. దీంతో గ్రామస్థులు నాగయ్యను చేతులపై ఎత్తుకొని వాగు దాటించి ఒడ్డు వద్ద కూర్చోబెట్టారు. అక్కడికి 108 వాహనం రాక ముందే ఆరోగ్య పరిస్థితి విషమించి నాగయ్య మృతి చెందాడు.

నాగయ్యను చేతులపై వాగు దాటిస్తున్న గ్రామస్థులు

జెట్టీ మోసి.. తల్లీబిడ్డల్ని కాపాడి

- ఇద్దరు వైద్యుల అంకితభావం

పాల్వంచ గ్రామీణం, న్యూస్‌టుడే: మారుమూలలోని ఓ గిరిజన పల్లెకు కాలినడకన వెళ్లిన ప్రభుత్వ వైద్యులు ప్రసవ వేదనతో బాధపడుతున్న బాలింతకు సకాలంలో ప్రాథమిక వైద్యం అందించారు. తీవ్ర రక్తస్రావమై తల్లి, ఉష్ణోగ్రతలు పడిపోయి కవలలు ప్రాణాపాయ స్థితికి చేరడంతో వారు సైతం జెట్టీని మోసి సురక్షితంగా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బుధవారం చోటుచేసుకుంది. పాల్వంచ మండలం చంద్రాలగూడెంకు 6 కి.మీ. దట్టమైన అటవీ ప్రాంతంలో రాళ్లచెలక అనే గొత్తికోయల పల్లె ఉంది. ఆ పల్లెకు చెందిన మడివి సుక్కి(22) ప్రసవ వేదనతో బాధపడుతున్నట్లు ఉల్వనూరు ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రికి ఉదయం 10 గంటల సమయంలో సమాచారం అందింది. వెంటనే వైద్యుడు రాంబాబు, హైదరాబాద్ నుంచి వచ్చిన మరో ఆయుర్వేద వైద్యుడు నరేందర్‌తో కలిసి చంద్రాలగూడెం వరకు ద్విచక్రవాహనంపై, అక్కడి నుంచి మరో గంట పాటు కాలినడకన రాళ్లచెలక చేరుకున్నారు. అప్పటికే సాధారణ కాన్పు కావడంతో సుక్కి ఇద్దరు కవలలకు జన్మనిచ్చింది. రక్తంలో హిమోగ్లోబిన్ ఆరు శాతమే ఉండటంతో పాటు తీవ్ర రక్తస్రావం అవుతుండటంతో ఆమె ఆరోగ్యం ప్రమాదంలో పడినట్లు వైద్యులు గుర్తించారు. ఇద్దరు కవలలూ హైపోథర్మియా (శరీర ఉష్ణోగ్రతలు పడిపోవడం) సమస్యతో బాధపడుతున్నారు. అత్యవసర వైద్యం చేయాల్సి రావడంతో తల్లీబిడ్డలను ఇద్దరు యువకులతో కలిసి గంటన్నర పాటు జెట్టీపై సుమారు 6 కి.మీ. దూరంలో ఉన్న మామిడిగూడెం వరకు మోసుకొచ్చారు. అప్పటికి సమయం సాయంత్రం 4 గంటలు కావచ్చింది. ముందుగానే జిల్లా ఉప వైద్యాధికారికి సమాచారం ఇవ్వడంతో ఆయన '108' సమన్వయకర్తను అప్రమత్తం చేశారు. సుమారు 2 గంటల తర్వాత '108' రావడంతో తల్లీబిడ్డలను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్య నిపుణులు సకాలంలో మెరుగైన వైద్యం అందించడంతో బాలింత, కవలలు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. సకాలంలో గ్రామానికి వెళ్లి వైద్యం చేయడం వల్లే తల్లీబిడ్డలు బతికారని, ఒక్కరోజు ఆలస్యమైనా ప్రాణాపాయం కలిగేదని డా.రాంబాబు తెలిపారు.

జెట్టి మోస్తున్న వైద్యులు నరేందర్, రాంబాబు

ఆరు జిల్లాల్లో వర్షాభావం

- గత వారంలో 44 శాతం వర్షపాతం లోటు
- 80శాతానికి చేరిన వానాకాలం పంటల సాగు
- వ్యవసాయశాఖ తాజా నివేదిక

ఈనాడు, హైదరాబాద్: ఓ పక్క కృష్ణానది ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురిసి జలాశయాలు నిండుతున్నప్పటికీ మరోపక్క మన రాష్ట్రంలోని పరీవాహక జిల్లాల్లో మాత్రం వానలు పడటంలేదు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు మళ్లీ ఏర్పడ్డాయి. గత వారం రోజుల్లో 44 శాతం వర్షపాతం లోటు ఏర్పడింది. గత జూన్ నుంచి బుధవారం వరకు చూస్తే... ఆరు జిల్లాల్లో వర్షపాతం లోటు 20 నుంచి 34 శాతం దాకా ఉంది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 34, సూర్యాపేటలో 30, ఖమ్మంలో 23, హైదరాబాద్‌లో 23, యాదాద్రి భువనగిరిలో 23, జోగులాంబ గద్వాలలో 21 శాతం లోటు ఏర్పడింది. రాష్ట్రంలోకెల్లా అత్యధికంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాధారణంకన్నా 208 శాతం అధికంగా వర్షాలు కురిశాయి. వారం క్రితం వరకు అన్ని జిల్లాల్లో ఈ లోటు 19 శాతం లోపే ఉంది. గత వారం రోజులుగా రాష్ట్రంలో వర్షాలు లేనందున మళ్లీ లోటు పెరిగింది. వానాకాలం(ఖరీఫ్) పంటల సాగు విస్తీర్ణం 43.34 లక్షల హెక్టార్లలో 80 శాతం(34.48 లక్షల హెక్టార్లు) విస్తీర్ణంలో పంటలు వేసినట్లు వ్యవసాయశాఖ బుధవారం విడుదల చేసిన తాజా నివేదికలో ప్రభుత్వానికి తెలిపింది. గతేడాది ఇదే సమయానికి 36.29 లక్షల హెక్టార్లలో పంటలు వేశారు. ఈసారి జూన్, జులైలో వర్షాలు లేనందున సాగు విస్తీర్ణం తక్కువగా ఉంది. పత్తి, రాగి పంటలు మాత్రమే వందశాతానికి మించి సాగు చేశారు. జిల్లాల వారీగా చూస్తే కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, ఆదిలాబాద్, నిర్మల్‌లో మాత్రమే వందశాతానికి మించి విస్తీర్ణంలో పంటలు వేశారు. 12 జిల్లాల్లో సాగు విస్తీర్ణం సాధారణంలో 51 నుంచి 75 శాతం వరకే ఉంది.

పరిశోధనశాలలో అశోకన్ తొండియాత్, నాగ మణికంఠన్ గోవిందన్

- మల్టీమోడల్ రోబోటిక్ సిస్టం 'గ్రాస్‌మ్యాన్'

చిట్టి ఎక్కడికైనా ఎక్కేస్తాడు

వడపళని (చెన్నై), న్యూస్‌టుడే: చెన్నైలోని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - మద్రాసు' (ఐఐటీఎం) పరిశోధకులు 'మల్టీమోడల్ రోబోటిక్ సిస్టం'ను కనుగొన్నారు. 'గ్రాస్‌మ్యాన్' పేరుతో పిలిచే ఈ రోబో గ్రహింపు శక్తి, లోకోమోషన్ తదితర సామర్థ్యాలతో పని చేస్తుందని పరిశోధకులు పేర్కొన్నారు. దీన్ని ఇండస్ట్రియల్, ఫీల్డ్ అప్లికేషన్స్‌లో ఉపయోగించుకునే వీలుంటుందన్నారు. ఐఐటీఎంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంజినీరింగ్ రోబోటిక్స్ ల్యాబొరేటరీ ప్రయోగాత్మకంగా చేపట్టిన పరిశోధన విజయవంతమైందని వారు బుధవారం పేర్కొన్నారు. ఆచార్యులు అశోకన్ తొండియాత్ ఆధ్వర్యంలో పరిశోధకుడు నాగ మణికంఠన్ గోవిందన్ ఇటీవల దీనిపై ప్రయోగాత్మక పరిశోధన జరిపారు. ఇది విజయవంతమైందని, మెకానిజం అండ్ రోబోటిక్స్‌కు సంబంధించిన 'ఏఎస్ఎంఈ' జర్నల్‌లో ప్రచురితమైందని పేర్కొన్నారు. అశోకన్ తొండియాత్ మాట్లాడుతూ.. ఈ రోబో పైపులపైకి ఎక్కి లోపాలను గుర్తించడంతో పాటు అవసరమైన రిపేర్లు చేస్తుందని, అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ విజయవంతంగా పని పూర్తిచేస్తుందన్నారు. అందుకు తగ్గట్టుగా దీని ఆకృతిని చేయడంలో పరిశోధకులు విజయవంతం అయ్యారని అభినందించారు. మానవుడికి ఏ మాత్రం తీసిపోకుండా పనులు చేసే సామర్థ్యం దీనికి ఉందన్నారు. పరిశోధన ముఖ్యాంశాలను నాగ మణికంఠన్ గోవిందన్ వివరించారు.

ADMISSION GUIDANCE 2019-20 @ KAR/TN/MAH/WB
UNDER NRI / Management Quota
MBBS / BDS
BAMS, BHMS
Ph: 9739383601
admission.kamc@gmail.com

అయిదో తరగతి విద్యార్థినిపై ముగ్గురు బాలుర అత్యాచారం

జోగులాంబ గద్వాల జిల్లాలో ఘోరం

గద్వాల పట్టణం, న్యూస్‌టుడే: వరంగల్ జిల్లాలో ఇటీవల జరిగిన దారుణ ఉదంతాన్ని మరవకముందే మరో ఘోరం చోటు చేసుకుంది. అయిదో తరగతి చదువుతున్న ఓ బాలికపై ముగ్గురు బాలురు సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో వెలుగు చూసింది. గద్వాల మండలంలోని ఓ గ్రామానికి చెందిన దంపతులు పిల్లలు లేకపోవటంతో మానవపాడు మండలానికి చెందిన బంధువుల బాలికను నెలల ప్రాయంలో దత్తత తీసుకున్నారు. పెంచుకుంటున్న తండ్రి ఆటో డ్రైవర్ కావటంతో పగటి పూట ఇంటి వద్ద ఉండరు. తల్లి కూలిపనికి వెళ్తుంది. గ్రామం చివర పూడిగుడిసె వారి నివాసం. తల్లిదండ్రులు వచ్చేవరకు చిన్నారి ఒక్కతే ఇంటి వద్ద ఉంటుంది. స్వాతంత్ర్య వేడుకల నేపథ్యంలో బుధవారం పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించటంతో బాలిక త్వరగా ఇంటికి చేరుకుంది. బాలిక మాత్రమే ఉండటాన్ని గమనించిన ముగ్గురు బాలురు బలవంతంగా ఇంటికి కొద్ది దూరంలోని చెట్లపొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. భయం.. జరిగిన ఘోరం ఎలా చెప్పాలో తెలియని అమాయకత్వం ఆ చిన్నారిది. కడుపు నొప్పి తీవ్రం కావటంతో బాలిక ఇంటివద్ద ఏడుస్తూ ఉండిపోయింది. ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు జరిగిన ఘోరం తెలిపింది. నిందితులైన ముగ్గురు బాలురలో ఇద్దరు కొన్ని నెలల కిందట ఇదే బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. బాలిక ఆలస్యంగా తెలపటంతో పరువు పోతుందని బయటకు చెప్పలేదు. అప్పుడు నిందితులను మందలించి వదిలేశారు. మరోసారి అత్యాచారానికి పాల్పడటంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మండల రాణాలో ఫిర్యాదు చేయగా ముగ్గురు బాలురపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. బాలిక చేతులకు పాక్షికంగా వైకల్యం ఉందని గ్రామస్థులు తెలిపారు. నిందితుల్లో ఇద్దరు 9వ తరగతి, ఒకరు 8వ తరగతి చదువుతున్నారు. నిందితుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు గద్వాల సీఐ హనుమంతు, గ్రామీణ రాణా ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసులు

1) టెండరు ప్రకటన నెం. ఇ-ప్రొక్యూర్‌మెంట్ నెం. 11/2019-20/CE/Civil/TSTra/D.No.234/19, తేదీ: 3-8-19.

మరి వివరాలకు www.tender.telangana.gov.in

RO No. 25/19 సం/- చీఫ్ ఇంజనీర్/సివిల్

బాల భారతమే భాగ్య భారతం

భావి సమాజానికి భారత్ సమర్థ నాయకత్వం వహించాలంటే... అది నేటి బాలలతోనే ఆరంభం కావాలని క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ ఆకాంక్షించారు. బిడ్డల పోషణ తల్లిదండ్రుల సమబాధ్యత అని, ఇద్దరి ప్రేమానురాగాలూ పిల్లలకు సమానంగా అందాలని సూచించారు. తల్లిపాలు, పౌష్టికాహారం, అమ్మ లాలన, నాన్న పాలన, ఆహ్లాదకరమైన పరిసరాలు... బిడ్డల ఎదుగుదలకు, తద్వారా నవ సమాజ నిర్మాణానికి అవశ్యమన్నారు. భావి భారత నిర్మాణానికి తన మదిలోని మాటలను **'ఈనాడు'**తో ప్రత్యేకంగా పంచుకున్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించినప్పట్నుంచి మనమెంతో పురోగతి సాధించాం. అంతర్జాతీయ క్రీడల్లో రాణిస్తున్నాం. అంతరిక్షంలోకి దూసుకెళ్తున్నాం. అంతర్జాతీయ వర్తకంలో ముందుకెళ్తున్నాం. బాలీవుడ్ సినిమాలతో ప్రపంచాన్ని అలరిస్తున్నాం. అయినా... మనమింకా 'అత్యుత్తమం' కావాల్సి ఉంది. మన ప్రాచీన మేధస్సుకు యువత సామర్థ్యం కూడా తోడైతే... రేపటి రోజుకు మన దేశమే సారథి!

నేటి బాలలు ఆనందభరితులుగా, ఆరోగ్యవంతులుగా, వివేకవంతులుగా మారితే... రేపటి మన సమాజం ఎంతో దృఢంగా, సమృద్ధిగా ఉంటుంది. నా భార్య శిశు వైద్యురాలు కావడం, నేను స్వయంగా యునిసెఫ్ కార్యకలాపాల్లో పాల్గొనడం వల్ల శిశువుల అభివృద్ధిపై సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక పరమైన అంశాలు ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది తెలుసుకోగలిగాను.

ఆలనా పాలనే వికాసానికి తొలి మెట్టు

తల్లిదండ్రుల ఆలనాపాలనే వారి వికాసానికి తొలిమెట్టు. పిల్లల బాగోగుల కోసం మనం ఖర్చుపెట్టే ప్రతి రూపాయీ సమాజానికి పదింతల ప్రతిఫలం చేకూర్చుతుంది. శిశువులు పిండ దశలో ఉన్నప్పుడు ఏర్పడే మెదడు... పుట్టిన తర్వాత రెండేళ్లలో 80% అభివృద్ధి చెందుతుంది. ఆ సమయంలో తల్లిదండ్రులు బిడ్డ కోసం వెచ్చించే సమయం, మెలిగే తీరు.. ఆ చిన్నారి భవితకు బాటలు వేస్తుంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం మన దగ్గర 'గర్భ శంకర్' అనే సంప్రదాయం ఉండేది. దీనర్థం కడుపులోని బిడ్డకు బోధించడం. మహాభారతంలో అభిమన్యుడు తల్లి కడుపులో ఉండగానే యుద్ధకళను నేర్చుకున్నాడని తెలుసుగా. అలా. పిల్లల వికాసానికి ఎంతో భద్రమైన, ఆహ్లాదకరమైన పరిసరాలు ఉండాలి. పౌష్టికాహారాన్ని అందించాలి.

> మన యువత ఆర్థిక బాధ్యతలు... వారి కుటుంబ, సామాజిక బాధ్యతల నిర్వహణకు భారం కాకూడదు.

గర్భంలో ఉన్నప్పట్నుంచే మొదలవ్వాలి

దేశ ఆర్థికవృద్ధి.. సుస్థిర, శాంతియుత సమాజ స్థాపన.. పేదరికం, అసమానతల నిర్మూలన- వీటన్నింటి సాధనకు శిశువుల సరైన ఎదుగుదల ఎంతో కీలకం. ఇందుకు తగినన్ని ఆర్థిక వనరులు అవసరం. పిల్లలకు సరైన ఆహారం పెట్టడం, ఆటల ద్వారా కొత్త విషయాలు నేర్పడం, తల్లిదండ్రులిద్దరూ అపరిమిత ప్రేమను పంచడం ద్వారా భారతదేశ భవిష్యత్తును తీర్చిదిద్దగలం. 2050 నాటికి మన దేశాన్ని సూపర్ పవర్‌గా రూపొందించగలం. మరిన్ని ఒలింపిక్ స్వర్ణాలు, నోబెల్ బహుమతులు, ప్రపంచ కప్పులు, ట్రిలియన్ డాలర్ సంస్థలు మన భవిష్యత్తు తరాల నుంచి రావాలని ఆశిస్తున్నా. తల్లి గర్భంలో ఉన్నప్పుడు వినిపించే పాటల నుంచే ఇదంతా మొదలవుతుందని గుర్తుంచుకోండి.

సురక్షిత వాతావరణంలో ఉండాలి

పిల్లలు సురక్షిత వాతావరణంలో ఉండాలి. హింస, అఘాయిత్యాలు వాళ్ల మానసిక ఎదుగుదలపై దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. తల్లిదండ్రులు ఒకరితో ఒకరు అన్యోన్యంగా ఉంటూ పిల్లలకు అనురాగం పంచాలి. అప్పుడు వారికి 'ఫెయిర్ ప్లే' అవార్డు రావడంతో పాటు బిడ్డలకు మంచి మానసిక ఆరోగ్యం దక్కుతుంది. పిల్లల మొదటి రెండేళ్ల వయసులో ఆరోగ్యం, పరిశుభ్రత చాలా కీలకం. పరిశుభ్రమైన తాగునీరు, మంచి పారిశుద్ధ్య అలవాట్లు, తగిన సమయానికి టీకాలు.. వీటి వల్ల పిల్లలు మలేరియా, డయేరియా లాంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటారు. 'చికిత్స కంటే నిరోధం మంచిది' అనే నానుడి పిల్లల పెంపకంలో సందర్భోచితం. పోషకాహారం విషయం చూస్తే, గర్భంతో ఉన్నప్పుడు తల్లి తినే ఆహారమే గర్భస్థశిశువుకూ అందుతుంది. అందువల్ల ఆహారం విషయంలో వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. ప్రసవం తర్వాత తల్లిపాలు పిల్లలకు కావల్సిన పోషకాలతో పాటు రోగనిరోధక శక్తినీ అందిస్తాయి. అవి తల్లీపిల్లల మధ్య బంధాన్ని బలపరుస్తాయి కూడా. కార్యాలయాలు, బహిరంగస్థలాల్లో తల్లులు పిల్లలకు పాలిచ్చే వాతావరణం ఉండాలి.

పోషణ సమబాధ్యత

పిల్లల పోషణ అన్నది తల్లిదండ్రుల సమబాధ్యత. తల్లితో సమానంగా తండ్రి కూడా వారికి ప్రేమానురాగాలను పంచిపెట్టాలి. చిన్నప్పట్నుంచి తండ్రి చూపించే ఆదరణ... పిల్లలపై అన్ని విధాలా అనుకూల ప్రభావం చూపుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాదు. తల్లి క్షేమం కూడా ముఖ్యమే. పిల్లల పెంపకం విషయంలో ఆమెపైనే భారమంతా మోపడం సరికాదు. క్రికెట్ పిచ్‌లో మాదిరే... పిల్లల పోషణ బాధ్యతను కూడా తల్లి, తండ్రి మార్చుకుంటూ ఉండాలి. చాలా సంస్థలు దీన్ని గుర్తించి మెటర్నిటీ లీవులను తండ్రులకూ మంజూరు చేస్తుండటం శుభ పరిణామం.

వారితో ఆడిపాడండి

పిల్లలతో ఆడుకోడానికి కొంత సమయం కేటాయించండి. వాళ్లకు నవ్వడం వచ్చినప్పటి నుంచే ఊహ వస్తుందని మనం అనుకుంటాం. కానీ, పుట్టినప్పటి నుంచే వాళ్లకు అన్నీ అర్థమవుతాయి. అందువల్ల చిన్నవయసు నుంచే వారితో సమయం గడపాలి. వాళ్లకు చాలా ఆసక్తి ఉంటుంది. కొత్త విషయాలు నేర్చుకోవడం అంటే సరదా కూడా. వాళ్లపై పూర్తిగా దృష్టి సారించండి. వాళ్ల మొహంలోకి చూస్తూ మాట్లాడండి. మంచి సంగీతం, ఆహ్లాదకరమైన పాటలు వినిపించండి. ఇది పిల్లలు తల్లిగర్భంలో ఉన్నప్పుడు కూడా చేయాలి. స్నానం చేయించేటపుడు, పాలిచ్చేటపుడు, ఆడుకునేటపుడు వాళ్లతో మాట్లాడండి. దానివల్ల వాళ్ల భాష, కదలిక నైపుణ్యాలు బాగా మెరుగవుతాయి. కొత్తగా ఏ పని చేసినా వాళ్లను ప్రోత్సహించడం, బాగుందని చెప్పడం వల్ల మరింత ఉత్సాహం లభిస్తుంది. మీ అందరికీ స్వాతంత్ర్యదిన శుభాకాంక్షలు. జై హింద్!

రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్
(NFL, EIL మరియు FCIL యొక్క జాయింట్ వెంచర్ కంపెనీ)
CIN: U24100DL2015PLC276753
కార్పొరేట్ కార్యాలయం: 3వ - 4వ అంతస్తు, మొదటి బిల్డింగ్, 4- భికాజీ కామా ప్లేస్, న్యూఢిల్లీ-110066. ఫోన్: 011-26701400 ఇమెయిల్: rajatkwatra@rfcl.co.in

టెండరు ప్రకటన నెం. A/RFCL/Internal Audit/2019-20/1 తేది: 13-8-2019
టెండరు ఆహ్వాన ప్రకటన

ఎఫ్‌వై 2019-20 కొరకు కంపెనీ యొక్క ఇంటర్నల్ ఆడిటర్ నియామకం నిమిత్తం టెండరు డాక్యుమెంట్లలో పొందు పర్చబడిన నియమ నిబంధనలు మరియు అర్హత నియమావళిని నెరవేర్చిన అర్హులైన బిడ్డర్ల నుండి RFCL తరపున సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.
టెండరు దాఖలుకు చివరి తేది: 5 సెప్టెంబరు 2019 మ. 3.00 గం.వరకు. టెండరు తెరచు తేది: 5 సెప్టెంబరు 2019 మ. 3.30 గం.లకు.
తదుపరి వివరాల కొరకు RFCL వెబ్‌సైట్: www.rfcl.co.in ను చూడగలరు లేదా టెండరు డాక్యుమెంట్‌ను పొందుటకు కార్పొరేట్ కార్యాలయంలో సంప్రదించగలరు. సవరణ ఏదేని ఉన్నట్లైతే, అది సదరు వెబ్‌సైట్ నందు మాత్రమే ప్రకటించబడుతుంది. సం/- CFO

THE FERTILISERS AND CHEMICALS TRAVANCORE LTD
PIONEERS IN PROGRESS
CORPORATE MATERIALS, PD ADMINISTRATION BUILDING
UDYOGAMANDAL, KOCHI, KERALA, INDIA - 683 501
TEL: 00 91 484 2568233 / 2568267
FAX: 00 91 484 2545172
Email: kennedy@factltd.com; sreejith@factltd.com

TENDER FOR SUPPLY OF ORGANIC FERTILISERS CONFORMING TO FCO

Enquiry No. MM/MKTG/ORG-II/19 dated 14/08/2019

Bids are invited for supply of Organic Fertilisers (Organic manure) conforming to FCO standard (in 50 Kg bags) on FOL destination basis to various destinations in Kerala, Tamil Nadu, Karnataka, Telangana and AP for a period of two years. Estimated Quantity: 5000 MT. Interested bidders may please visit Central Public Procurement Portal (http://eprocure.gov.in) for tender details. Any change / Extensions to this tender will be informed only through CPP Portal and will not be published in newspapers.
Due Date / Time for submission of bids is 04/09/2019, 10.00 Hrs, IST.
Deputy General Manager (Corporate Materials)

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

'e' Procurement Tender Notice No.12/2019-20/SE(WS&SM)/EE-II(WS-M)/DB, Dt:13-08-2019

01. Number of works : 2 Nos
02. Value of works (ECV) : Rs.211.83 Lakhs

Tender Notice

1	Schedule sale opening Date	:	14-08-2019 @ 05.00 PM
2	Schedule Sale closing Date	:	31-08-2019 @ 02.00 PM
3	Bid submission closing Date	:	31-08-2019 @ 03.00 PM
4	Technical Specification Bid Opening Date (Technical Bid stage)	:	31-08-2019 @ 04.00 PM
5	Price bid opening Date (Financial Bid Stage)	:	03-09-2019 @ 05.00 PM

Note:Further details @ www.apeprocurement.gov.in.
O/o EE-II(WS-M) Sd/-xxxxxx Superintending Engineer (WS&SM)
స్వచ్ఛ విశాఖ మన లక్ష్యం - స్వచ్ఛ ఆంధ్ర మన గమ్యం

THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
(A Government Company)
R.O : Kothagudem Collieries - 507101, Telangana.
e-Procurement TENDER NOTICE
Tenders have been published for the following Services / Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in -or- http://www.scclmines.com

NIT/Enquiry No. - Description/Subject - Last date and time for Submission of bid(s)

E1519O0111 - Procurement of various IRON & STEEL ITEMS. - 17/08/2019 -17:00 hrs.
E1719O0139 - Procurement of Hyper Converged Blade Servers of Nutanix/Hp make. - 23/08/2019 - 17:00 hrs.
E0619O0138 - Procurement of 40T & 75T Tyre mounted mobile hydraulic Cranes. 23/08/2019 - 17:00 hrs.
E1219O0150 - Extraction of coal on cost per ton basis by using intermediate technology i.e. drilling and blasting with suitable capacity SDLs or with suitable cutting and loading technology at Kasipet-2 UG mine, MMArea. -26/08/2019 -17:00 hrs.
E1019O0136 - Repairs/Rewinding of various capacities of LT SCI Motors on Rate contract basis for a period of 3 years.- 30/08/2019 - 17:00 hrs.

NIT No., Date - Name of the work - ECV - Last date & time for Submission of bids

CRP/CVL/SRP/TN-56/2019-20, Dt. 07-08-2019 - Providing foundation beds for drive heads, tail end loop take ups and providing sheds for drive heads and electrical equipments and construction of earth pits for conveyors from Inpit crushers to wagon loading system near crushers, C2-A, C2-B at SRP-OCP in Srirampur area, Mancherial Dist., Telangana State. - Rs.98,57,529/- up to 4.30 PM on 22-08-2019
CW/RD/e-34/2019-20, Dt. 05-08-2019 - Retrofitting works to foundation beds of steel gantry and Loading bunkers i.e., Strengthening of existing damaged foundation beds with Micro concreting and replacement of damaged AC Sheets of gantry at GK OC - CHP, Kothagudem Area - Telangana State. - Rs.25,62,742/- up to 4.30 PM on 20-08-2019
CW/KGM/e-25/2019-20,-Tender for-Attending roof leakages to the quarters at Ganeshpuram area, public buildings and other areas at Kothagudem Corporate with HDPE felt, Bhadradri Kothagudem District, Telangana State. - Rs.32,20,013/- up to 4.00PM on 23.08.2019
CW/KGM/e-26/2019-20, - Tender for-providing Retrofitting works to Slabs/Ceilings of Executive Quarters at Ganeshpuram area at Kothagudem Corporate, Bhadradri Kothagudem Dist., Telangana State. – Rs.33,46,090/- up to 4.00 P.M on 23.08.2019
RG-III/CVL/T-52/2019-20, - Civil works for 33/3.3KV sub-station at Phase-II, OCM-I, RG-III area. - Rs.40,34,346/- - up to 4.30 P.M on 21.08.2019
CRP/CVL/STPP/TN-54/2019-20, Dt.09.08.2019 - Miscellaneous Civil works in Plant Area at STPP for the year 2019-20 - RS. 87,74,296/- up to 4.30 P.M on 26.08.2019

PR/2019-20/MP/CVL/SLK/44 GM KGM-GM(MP)-GM.RG-III-Chief(CIVIL)

సాయిరాం కొత్త నడక

- దివ్యాంగ విద్యార్థికి శస్త్రచికిత్స చేయించిన కేటీఆర్
- తల్లిదండ్రులతో వచ్చి కృతజ్ఞతలు తెలిపిన చిన్నారి

ఈనాడు, హైదరాబాద్: పోలియో వ్యాధితో రెండు కాళ్లు వంకర తిరిగిపోయి నడవలేకపోతున్న ఓ నిరుపేద బాలుడికి తెలంగాణ రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు కొత్త జీవితాన్ని ఇచ్చారు. కేటీఆర్ చేయించిన శస్త్రచికిత్సతో ఆ బాలుడి రెండు కాళ్లు బాగయ్యాయి. ఇప్పుడు అందరి మాదిరే చక్కగా నడుస్తున్నాడు. గోదావరిఖనికి చెందిన నిరుపేదలైన రాజమల్లు, లక్ష్మి కుమారుడైన సాయిరాంకు చిన్నతనంలోనే పోలియో సోకింది. నాలుగో తరగతికి వచ్చేసరికి నడవడమే కష్టంగా మారింది. ఆ చిన్నారి అతి కష్టం మీద పాఠశాలకు వెళ్లడాన్ని గమనించిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గత జనవరిలో అతడిని కేటీఆర్ వద్దకు తీసుకువచ్చారు. కేటీఆర్ అతడిని చూసి చలించిపోయారు. అవసరమైన శస్త్రచికిత్స చేయిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన ఆర్థిక సాయాన్ని విడుదల చేయించారు. తెరాస హైదరాబాద్ సీనియర్ నాయకుడు కట్టెల శ్రీనివాస యాదవ్‌కు అతని బాధ్యతలు అప్పగించారు. సాయిరాంను నగరంలోని ప్రముఖ ఆస్పత్రిలో చేర్పించి శస్త్రచికిత్స చేయించడంతో క్రమంగా రెండు కాళ్లు నయమయ్యాయి. ఇప్పుడు మామూలుగా నడిచే స్థితికి చేరుకున్నాడు. చికిత్స అనంతరం కోలుకున్న సాయిరాం బుధవారం తల్లిదండ్రులతో కలిసి కేటీఆర్ ఇంటికి వచ్చాడు. ఆ బాలుడి కళ్లలో పట్టలేనంత ఆనందం. 'ఇప్పుడు నేను అందరిలా నడవ గలుగుతున్నాను సార్' అంటూ కేటీఆర్ ముందు ఉత్సాహంగా నడిచి మరీ చూపించాడు. అది చూసి కేటీఆర్ సంబరపడ్డారు. ఒక చిన్నారిని ఆదుకోవడం తనకు మరిచిపోలేని గొప్ప అనుభూతని.. దీనిని పదిలపరుచుకుంటానని తెలిపారు. సాయికి ఎప్పుడు ఏ సాయం కావాలన్నా చేస్తామని హామీ ఇచ్చారు. ఏ అవసరం వచ్చినా చూడమని స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు పురమాయించారు. కేటీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని సాయిరాం తల్లిదండ్రులు అన్నారు.

శస్త్రచికిత్స అనంతరం కేటీఆర్ చేయి పట్టుకుని నడిచి చూపిస్తున్న సాయిరాం. చిత్రంలో తెరాస నేత కట్టెల శ్రీనివాస యాదవ్, ఎమ్మెల్యే చందర్, బాలుడి తల్లిదండ్రులు

కేటీఆర్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు: రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బ్రహ్మకుమారీలు కేటీఆర్‌కు రాఖీలు కట్టారు. సిస్టర్ శివాని ఆధ్వర్యంలోని బ్రహ్మకుమారీల బృందం బుధవారం బంజారాహిల్స్‌లోని ఆయన ఇంటికి వచ్చి రాఖీలు కట్టగా కేటీఆర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నేనెన్నడూ బుగ్గ కారే వాడలేదు

ట్విటర్‌లో కేటీఆర్ వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: తాను నగరంలో కానీ, జిల్లాల్లో కానీ పర్యటించే సమయంలో సాధారణ వ్యక్తిలాగానే వెళతానని.. తన కోసం ట్రాఫిక్ ఆపాలని ఎప్పుడూ చెప్పలేదని తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు కూడా ఒక సాధారణ పౌరుడిలాగే ట్రాఫిక్‌లో ప్రయాణించానన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రముఖుల కార్లకు బుగ్గలపై నియంత్రణ విధించక ముందు కూడా తాను వాటిని వినియోగించలేదని స్పష్టం చేశారు. బుధవారం ఒక నెటిజన్ కేటీఆర్‌కు ట్వీట్ చేస్తూ.. 'మీరు పంజాగుట్ట, బంజారాహిల్స్ మార్గాల్లో రద్దీ సమయాల్లో ప్రయాణించినప్పుడు కూడా మీకోసం ఎప్పుడూ ట్రాఫిక్ ఆపలేదు.. అందుకు ధన్యవాదాలు' అని పేర్కొన్నారు. ఆ ట్వీట్‌కు కేటీఆర్ సమాధానమిచ్చారు.

గవర్నర్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఈనాడు, హైదరాబాద్: గవర్నర్ నరసింహన్ రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగనిరతి, పోరాట స్ఫూర్తితో భారత్ స్వేచ్ఛను పొందిందని, వారందర్ని ఈ సందర్భంగా స్మరించుకోవాలన్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లోని దర్బార్ హాలులో గురువారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు రక్షాబంధన్ వేడుకలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో గవర్నర్ నరసింహన్ దంపతులు, విద్యార్థులు, పౌరులు పాల్గొంటారు.

సురేష్

మోహన్

కారు ఢీకొని ఒకరు కలతతో మరొకరు

ఇద్దరిని కబళించిన ప్రమాదం

మూసాపేట, పటాన్‌చెరు, న్యూస్‌టుడే: కారు ఢీకొట్టడంతో ఒక ఉద్యోగి మరణించగా, ఆ ప్రమాదానికి కారకుడైన యువకుడు భయంతో ఆత్మహత్య చేసుకున్నాడు. గద్వాల జిల్లా రాజోలికి చెందిన ఎన్.డి.మోహన్ (24) పటాన్‌చెరులోని అనంత పద్మనాభస్వామిని దర్శించుకోవడానికి బుధవారం తెల్లవారుజామున మిత్రులతో కలిసి కారులో బయలుదేరారు. ఆలయం మూసి ఉండటంతో ఇంటిముఖం పట్టారు. ఆ సమయంలో మోహన్ కారు నడుపుతున్నారు. కడ్డనూర్‌లోని ఎం.ఎస్.ఎన్. రసాయన కంపెనీ వద్దకు రాగానే అదే పరిశ్రమలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగుల ద్విచక్ర వాహనాలను వీరి కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ప్రకాశం జిల్లా చీరాలకు చెందిన సురేష్(40)అనే ఉద్యోగి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ఉద్యోగి శ్రీనివాస్‌రెడ్డి గాయపడ్డారు. ఈ ఘటనతో భయాందోళనకు గురైన వారంతా కారును అక్కడే వదిలేసి పారిపోతుండగా కంపెనీ ఉద్యోగులు వెంబడించి హరికృష్ణను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మోహన్‌తోపాటు మరో ముగ్గురు మిత్రులు ఇంటికి వచ్చేశారు. అయితే తన కారణంగానే ప్రమాదం జరిగి ఓ వ్యక్తి చనిపోయాడనే బాధతో ఉన్న మోహన్.. మిత్రులు బయటకు వెళ్లాక ఉదయం 11గంటల ప్రాంతంలో తాను ఉంటున్న భవనం అయిదో అంతస్తు నుంచి దూకేశారు. తీవ్రంగా గాయపడ్డ అతన్ని ఆసుపత్రికి తరలించేలోపే మరణించారు. మృతుడి బావ శ్రీహర్ష ఫిర్యాదుతో కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

షెడ్యూలు గడువు కుదింపునకు కారణాలేంటి?

- అవి సమర్థనీయంగా ఉండాలి
- వార్డుల విభజన ప్రక్రియకు అనుసరిస్తున్న విధానమేమిటి?
- మున్సిపల్ ఎన్నికలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు
- పాతచట్టం ప్రకారమే ఎన్నికలని చెప్పిన ఏఏజీ
- కొత్త చట్టం వివరాలను సమర్పించండి
- తదుపరి విచారణ 16కు వాయిదా

ఈనాడు, హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సింగిల్ జడ్జికి సమర్పించిన షెడ్యూలును ఎందుకు కుదించాల్సి వచ్చిందని ప్రభుత్వాన్ని బుధవారం హైకోర్టు ప్రశ్నించింది. అందుకు తగిన కారణాలను చెప్పాలంది. 109 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పి 24 గంటల్లో ఎన్నికలు నిర్వహిస్తామంటే ఎలా అని ప్రశ్నించింది. అదేవిధంగా ప్రస్తుతం వార్డుల విభజనకు అనుసరించిన ప్రక్రియ ఏమిటో చెప్పాలంది. కొత్తగా తీసుకువచ్చిన చట్టం, దాని నోటిఫికేషన్ వివరాలను తమ ముందుంచాలంటూ విచారణను ఈనెల 16వ తేదీకి వాయిదా వేసింది. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ముందస్తు ప్రక్రియను హడావుడిగా చేపట్టిందని ఆరోపిస్తూ ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కె.అంజుకుమార్‌రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులను సంప్రదించకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు చేపట్టడం చట్టవిరుద్ధమంటూ మేడ్చల్ జిల్లాకు చెందిన డాక్టర్ ఎస్.మల్లారెడ్డిలు వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటిపై బుధవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్.ఎస్.చౌహాన్, జస్టిస్ షమీమ్ అక్తర్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది చిన్నోళ్ల నరేష్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ సింగిల్ జడ్జికి ఇచ్చిన షెడ్యూలుకు భిన్నంగా హడావుడిగా ఎన్నికల ముందస్తు ప్రక్రియను చేపడుతున్నారని తెలిపారు. షెడ్యూలును ఎందుకు కుదించారన్న దానిపై వివరణ ఇవ్వాలన్న ధర్మాసనం ప్రశ్నకు అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) సమాధానమిస్తూ ఇది అంచనా వేసిన సమయం మాత్రమేనని చెప్పారు. గరిష్ఠంగా 109 రోజులు పట్టవచ్చని మాత్రమే పేర్కొన్నామని, అంతకంటే తక్కువ సమయంలో ఎన్నికలు నిర్వహించబోమని చెప్పలేదన్నారు. ధర్మాసనం జోక్యం చేసుకుంటూ దానికి సహేతుక కారణాలుండాలని, 109 రోజులు కావాలని అడిగి 24 గంటల్లో చేస్తామంటే ఎలా అని ప్రశ్నించింది. గరిష్ఠంగా అన్ని రోజులు ఎందుకు అవసరమని భావించారు? తిరిగి ఎందుకు వెనక్కి తగ్గారని ప్రశ్నించింది. 109 రోజుల నుంచి 100 రోజుల్లో చేస్తామంటే బాగుంటుందని, అంతే గానీ 8 రోజుల్లో చేస్తామంటే ప్రభుత్వానికి ఎందుకంత హడావుడి అని ప్రజలకు అనుమానం వస్తుందని వ్యాఖ్యానించింది. గడువు కుదించడం వల్ల ఎవరికీ నష్టం వాటిల్లలేదని ఏఏజీ చెప్పగా సహేతుక కారణాలు చెప్పినపుడే ప్రభుత్వం అధికారాన్ని ఉపయోగించి దురుద్దేశంతో చేసిందా, లేదా? అన్నది తేలుతుందని పేర్కొంది.

వార్డుల విభజన సంగతేంటి?

వార్డుల విభజనకు అనుసరిస్తున్న ప్రక్రియ ఏమిటో చెప్పాలని ధర్మాసనం ప్రశ్నించింది. విభజనకు దారి తీసిన పరిస్థితులు, గ్రామాలను మున్సిపాలిటీల్లో కలపడం వల్ల కొత్తగా ఏర్పాటైన వార్డులు, కొత్త మున్సిపాలిటీల్లో వార్డుల ఏర్పాటు, ఈ ప్రక్రియలో ఉల్లంఘనలు, అభ్యంతరాలు ఎన్ని వచ్చాయి? ఎన్నింటిని, ఏ రకంగా, ఎంత గడువులోగా పరిష్కరించారో చెప్పాలంది. దీనిపై ఏఏజీ స్పందిస్తూ ఈ జూన్ 29న జీవో 78 జారీ చేశామనగా చట్టంలోని నిబంధనలు చెప్పాలని ధర్మాసనం అడిగింది. చట్టంలోని సెక్షన్ 10(1)ఎఎ ప్రకారం అనగా దాన్ని చూపాలంది. చట్టానికి సవరణ తీసుకువచ్చామనగా దాన్ని తమ ముందుంచాలంది. ఏఏజీ జోక్యం చేసుకుంటూ కొత్త చట్టానికి గవర్నర్ ఆమోదం లభించలేదని, ఎన్నికలను పాత చట్టం ప్రకారం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ దశలో మరో పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది టి. సూర్యకరణ్‌రెడ్డి జోక్యం చేసుకుంటూ ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందని, అది ఉండగా పాత చట్టం ప్రకారం నిర్వహిస్తామంటే కుదరదన్నారు. కొత్త చట్టాన్ని సమర్పించడంతోపాటు మరికొన్ని వివరాలను తెలుసుకుని చెప్పడానికి గడువు కావాలని ఏఏజీ కోరడంతో దానికి ధర్మాసనం అనుమతిస్తూ విచారణను 16వ తేదీకి వాయిదా వేసింది.

రేపటి నుం

కృష్ణాగోదావరి పరవళ్లు.. మరికొన్నాళ్లు

- శ్రీశైలం ప్రాజెక్టుకు 8.79 లక్షల క్యూసెక్కులు
- తుంగభద్రకు తగ్గిన వరద

ఈనాడు - హైదరాబాద్

కృష్ణాగోదావరి నదుల పరవళ్లు మరికొన్ని రోజులు కొనసాగనున్నాయి. బుధవారం కూడా కృష్ణా బేసిన్‌లోని ప్రధాన రిజర్వాయర్లలోకి భారీ వరద ప్రవాహం ఉంది. ఉదయం ఆరుగంటల సమయానికి 9.3 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉండగా, సాయంత్రానికి కొంత తగ్గి 8.79 లక్షల క్యూసెక్కులకు చేరింది. గురువారం నాటికి కృష్ణాబేసిన్‌లో వరద తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని కేంద్రజలసంఘం బులిటెన్‌లో పేర్కొంది. ఆలమట్టిలోకి 5.70 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా, ఈ మొత్తం నీటిని దిగువకు వదిలారు. నారాయణపూర్ నుంచి సైతం వస్తున్న నీటిని కిందికి వదిలారు. వరద కొంత తగ్గినా మరికొన్ని రోజులు జూరాల, శ్రీశైలానికి ప్రవాహం కొనసాగే అవకాశం ఉంది. తుంగభద్రకు బుధవారం సాయంత్రానికి వరద తగ్గింది. దీంతో 50వేల క్యూసెక్కుల నీటినే బయటకు వదిలారు. శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు మరికొన్ని రోజులు ప్రవాహం కొనసాగనుంది. గోదావరిలో సింగూరు, నిజాంసాగర్ రిజర్వాయర్లలోకి ఇప్పటివరకు ఎలాంటి నీటి ప్రవాహం లేదు. శ్రీరామసాగర్‌లోకి నామమాత్రంగా 6,837 క్యూసెక్కులు ఉంది. ఎల్లంపల్లికి కూడా తగ్గుముఖం పట్టింది. గోదావరిలో వరద ఉధృతి తగ్గడంతో ధవళేశ్వరం వద్ద 5.40 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉంది.

నాగార్జునసాగర్ జలాశయం నుంచి దిగువకు విడుదలవుతున్న నీరు

లక్ష్మీ బ్యారేజీ 32 గేట్లు ఎత్తివేత

కాళేశ్వరం, మహదేవపూర్, మంథని గ్రామీణం, న్యూస్‌టుడే: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టు (మేడిగడ్డ)లక్ష్మీ బ్యారేజీలో 32 గేట్ల ద్వారా బుధవారం నీటిని దిగువకు వదిలారు. 1.63 లక్షల క్యూసెక్కులను కిందకు విడుదల చేయగా, నీటిమట్టం 4.72 టీఎంసీలుగా ఉంది. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవాహం బుధవారం 9.70 మీటర్లు ఉంది. ఎగువ నుంచి ప్రవాహం తగ్గగా (అన్నారం)సరస్వతి బ్యారేజీ గేట్లను పూర్తిస్థాయిలో మూసివేశారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని సుందిళ్ల బ్యారేజీ (పార్వతి) గేట్లను బుధవారం మూసివేశారు.

కృష్ణా గోదావరి బేసిన్లలోని ప్రాజెక్టుల్లో బుధవారంనాటి నీటి నిల్వలు, ప్రవాహాల వివరాలు..

ప్రాజెక్టు పేరు	పూర్తిస్థాయి నీటినిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నీటినిల్వ (టీఎంసీల్లో)	వస్తున్న ప్రవాహం (క్యూసెక్కుల్లో)	దిగువకు విడుదల (క్యూసెక్కుల్లో)
కృష్ణా పరీవాహకం				
ఆలమట్టి	129.72	110.15	5,70,991	5,70,991
నారాయణపూర్	37.64	26.35,	5,85,653	5,91,555
జూరాల	9.66	5.93	7,43,298	7,40,474
తుంగభద్ర	100.86	99.701	92,811	50,067
శ్రీశైలం	215.81	201.582	8,79,664	7,51,414
నాగార్జునసాగర్	312.05	280.12	8,02,369	5,79,198
పులిచింతల	45.77	30.20	2,87,762	4,41,267
ప్రకాశం బ్యారేజీ	3.07	3.13	1,48,663	1,48,663
గోదావరి పరీవాహకం				
సింగూరు	29.91	0.40	20	20
నిజాంసాగర్	17.80	0.14	0	10
శ్రీరామసాగర్	90.31	17.04	6,837	389
కడెం	7.60	6.85	2016	878
ఎల్లంపల్లి	20.18	19.48	8948	9912
ధవళేశ్వరం	2.93	2.82	5,40,397	5,39,242

ఎగరాలి ముప్వన్నెల జెండా స్వేచ్ఛా కపోతంలా..

స్వాతంత్ర్య వేడుకల తరుణంలో ముప్వన్నెల జెండాతో హైకోర్టు సమీపంలో ఓ పాఠశాల విద్యార్థుల పరుగులు.. అదే సమయంలో వారితో పోటీ పడుతున్నట్లు కపోతాల స్వేచ్ఛా విహారం.

చంద్రబాబుతో పరిటాల సునీత, సీతక్క

చంద్రబాబుకు రాఖీ కట్టిన సీతక్క, పరిటాల సునీత

హైదరాబాద్, న్యూస్‌టుడే: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క, ఏపీ మాజీ మంత్రి పరిటాల సునీతలు తెదేపా అధినేత చంద్రబాబుకు రాఖీ కట్టారు. బుధవారం హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసానికి వారిద్దరూ వెళ్లారు. ఈ సందర్భంగా బాబు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

మట్టపల్లి ఆలయంలోకి కృష్ణా వరద

- పెరుగుతున్న పులిచింతల బ్యాక్ వాటర్

ఈనాడు, నల్గొండ, మహబూబ్‌నగర్, ఈనాడు డిజిటల్ : ఎగువ నుంచి కృష్ణానదికి భారీగా ప్రవాహం వస్తున్నందున వరసగా మూడోరోజూ నాగార్జునసాగర్ 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువన పులిచింతలకు వదులుతున్నారు. పులిచింతల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువకావడంతో 13 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వరద ఉధృతి కారణంగా టీఎస్ జెన్‌కో ఆధ్వర్యంలోని నాలుగు యూనిట్లలో నిలిచిపోయిన విద్యుదుత్పత్తిని బుధవారం రాత్రి మూడు యూనిట్లలో పునరుద్ధరించారు. పులిచింతల బ్యాక్ వాటర్ పెరుగుతుండటంతో సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోకి వరద చేరింది. కృష్ణానది నుంచి ప్రవాహం ఆలయంలోకి రాకుండా 2009లోనే కరకట్ట నిర్మించినప్పటికీ గోడకు ఉన్న లీకేజీలతో నీరు చేరింది. ఆలయ అధికారులు మోటార్ల ద్వారా నీటిని కృష్ణానదిలోకి పంప్ చేస్తున్నారు. ప్రాజెక్టు ముంపు ప్రాంతాలైన రేబల్లె, తమ్మారం గ్రామాల్లోని దాదాపు 70 కుటుంబాలను సూర్యాపేట జిల్లా అధికార యంత్రాంగం పునరావాస కేంద్రాలకు తరలించింది. దాదాపు పదేళ్ల తర్వాత నాగార్జునసాగర్ మొత్తం గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతుండటంతో ఈ దృశ్యాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున పర్యాటకులు వస్తున్నారు. మరోవైపు ఎగువన కృష్ణ, తుంగభద్ర నదీతీర గ్రామాలను ముంచెత్తిన వరద క్రమంగా తగ్గుతోంది. నారాయణపేట జిల్లాలోని హిందూపూర్, వాసునగర్ గ్రామాలు మాత్రం ఇంకా వరద ముంపులోనే ఉన్నాయి. జోగులాంబ గద్వాల జిల్లాలోని బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో కోదండరామస్వామి గుడి వరకు వచ్చిన వరద నీరు అలాగే ఉంది. గత రెండు రోజుల పరిస్థితితో పోల్చుకుంటే బుధవారం నదీతీర గ్రామాల్లో కొంతమేర ప్రవాహం తగ్గడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని పరీవాహక గ్రామాల్లో 2,673 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు అధికారులు అంచనాకు వచ్చారు.

నాగార్జునసాగర్ జలాశయాన్ని తిలకించడానికి వచ్చిన పర్యాటకుల వాహనాలతో రద్దీగా మారిన ప్రాజెక్టు సమీపంలోని రహదారి

18న భాజపాలో భారీగా చేరికలు!

- వివిధ పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో వలసలు
- రేవూరి ప్రకాశ్‌రెడ్డితో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ భేటీ

ఈనాడు, హైదరాబాద్, ఖమ్మం, ఎల్బీనగర్, సుబేదారి, న్యూస్‌టుడే: వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున భారతీయ జనతా పార్టీలో చేరనున్నారు. ఈ నెల 18న హైదరాబాద్‌లో పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు జేపీ నడ్డా ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమంలో కమలదళంలో చేరేందుకు ఇప్పటికే ఆయా పార్టీలకు నేతలు రాజీనామాలు సమర్పించారు. ముఖ్యంగా తెదేపా తెలంగాణ నాయకుల్లో చాలామంది సీనియర్ నాయకులు భాజపాలో చేరుతున్నట్లు ప్రకటిస్తున్నారు. ప్రధాని మోదీ పరిపాలన, అమిత్‌షా నాయకత్వంపై విశ్వాసంతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు, యువకులు స్వచ్ఛందంగా భాజపాలోకి వస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ తెలిపారు. బుధవారం వరంగల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 18న జేపీ నడ్డా సమక్షంలో హైదరాబాద్‌లో 20 వేల మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.

రేవూరికి ఆహ్వానం

తెదేపా సీనియర్ నేత రేవూరి ప్రకాశ్‌రెడ్డితో లక్ష్మణ్ మంగళవారం రాత్రి సమావేశమయ్యారు. భాజపాలోకి రావాలని ఆయన్ను ఈ సందర్భంగా ఆహ్వానించారు. భాజపాలో చేరాలని కోరిన విషయం వాస్తవమేనని, ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని రేవూరి ప్రకాశ్‌రెడ్డి 'ఈనాడు'తో పేర్కొన్నారు. మరోవైపు మాజీ మంత్రి పోరిక జగన్నాయక్ కూడా భాజపాలో చేరనున్నారు. రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్‌రావుతో ఆయన బుధవారం సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. ములుగు నుంచి కాంగ్రెస్ తరపున ఆయన గతంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఓసారి మంత్రిగా పనిచేశారు.

తెదేపాకు పలువురి రాజీనామా

ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన కొందరు నాయకులు తెదేపాకు రాజీనామా చేశారని పార్టీ ప్రధాన కార్యదర్శి శోభారాణి తెలిపారు. రాజీనామా చేసిన వారిలో తనతోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.రజనీకుమారి, రాష్ట్ర కార్యదర్శులు కడారి అంజయ్య, ఎస్.శ్రీనివాస్, ఎస్టీ విభాగం నాయకుడు బాబూరావు, రైతు సంఘం నేత వెంకటేశ్వరరావు ఉన్నారని ఆమె పేర్కొన్నారు. తామంతా భాజపాలో చేరుతున్నట్లు శోభారాణి ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా తెదేపా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెదేపా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ(చిన్ని)లు పార్టీకి, తమ పదవులకు బుధవారం రాజీనామా చేశారు. ఈ నెల 18న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించే కార్యక్రమంలో తమతో పాటు తమ సహచరులు పెద్ద సంఖ్యలో భాజపాలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు.

అమిత్‌షా సభపై మల్లగుల్లాలు

- నిజామాబాద్‌తో పాటు కరీంనగర్‌ను పరిశీలిస్తున్న రాష్ట్ర భాజపా నాయకులు

ఈనాడు, హైదరాబాద్: సెప్టెంబరు 17న రాష్ట్ర పర్యటనకు పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాను ఆహ్వానించిన తెలంగాణ భాజపా బహిరంగ సభ ఎక్కడ నిర్వహించాలన్న అంశంపై మల్లగుల్లాలు పడుతోంది. నిజామాబాద్‌లో నిర్వహించాలని తొలుత ప్రతిపాదన వచ్చినప్పటికీ తాజాగా కరీంనగర్‌నూ పరిశీలిస్తోంది. ఆదేరోజు హైదరాబాద్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అమిత్‌షా పాల్గొననున్నట్లు సమాచారం. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్న భాజపా ఇందులో భాగంగా ఈ నెలాఖరు నుంచి పలు కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందించింది. వచ్చే నెల 17న బహిరంగ సభ నిర్వహించనుంది. లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి పోటీచేసిన భాజపా అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఎంపీగా తనను గెలిపిస్తే కేంద్రంలో భాజపా ప్రభుత్వం ఏర్పడిన ఐదురోజుల్లో పసుపుబోర్డు ఏర్పాటు చేయించడంతోపాటు పసుపు, ఎర్రజొన్నకు మద్దతు ధర ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీలు ఇప్పటివరకు నెరవేరకపోవడంతో రైతులు గుర్రుగా ఉన్నారు. అమిత్‌షా సభ నిజామాబాద్‌లో నిర్వహిస్తే దానిపై ఈ అంశం ప్రభావం ఉండొచ్చని కమలనాథులు సందేహిస్తున్నారు. దీంతో కరీంనగర్‌లో సభ నిర్వహించే విషయాన్ని పరిశీలిస్తున్నారు. అక్కడ జరిగితే కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీకి లాభించేలా కూడా ఉంటుందని భాజపా నాయకులు భావిస్తున్నారు. సభ ఎక్కడ నిర్వహించాలనేదానిపై త్వరలోనే తుది నిర్ణయం ఉంటుందని పార్టీ నేతలు చెబుతున్నారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని అమిత్‌షా ఈసారి తెలంగాణ నుంచి తీసుకోనున్నారు. ఈ కార్యక్రమం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ఇంట్లో జరగనుంది.

తెలంగాణకు ఏం చేశారో చెప్పాలి: పొన్నం

హైదరాబాద్, న్యూస్‌టుడే: నరేంద్రమోదీ నేతృత్వంలోని భాజపా ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం ఏం చేసిందో చెప్పాలని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. 2014 నుంచి ఇప్పటివరకు రాష్ట్ర విభజన హామీలు గాలికొదిలేసిన మోదీ, అమిత్‌షాలు అమరవీరుల త్యాగాలను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని పొన్నం ట్విటర్‌లో పేర్కొన్నారు.

రసాయన వ్యర్థాల డంపింగ్‌పై చర్యలు తీసుకోవాలి

- ఎంపీ రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, న్యూస్‌టుడే: హైదరాబాద్ బాహ్యవలయ రహదారి (అవుటర్ రింగ్ రోడ్డు) పక్కన పరిశ్రమల రసాయన వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎంపీ, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మేడ్చల్ జిల్లా కండ్లకోయలో చిన్న నీటి కుంటలో రసాయన వ్యర్థాలు సంవత్సర కాలంగా వేస్తుండటంతో చెట్లు ఎండి పోవడంతోపాటు, మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ట్విటర్ ద్వారా మేడ్చల్ జిల్లా కలెక్టర్, సీఎంఓకు, కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులకు రేవంత్ ఫిర్యాదు చేశారు.

నీళ్లు లేవని జుట్టు కత్తిరిస్తారా?: షబ్బీర్

హైదరాబాద్, న్యూస్‌టుడే: మెదక్ జిల్లాలోని గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో నీటి కొరత కారణంగా 150 మంది బాలికలకు జుట్టు కత్తిరించిన వ్యవహారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి షబ్బీర్ అలీ తెలిపారు. ఇది కేసీఆర్ కేజీ టు పీజీ విద్యా విధానం అని ఎద్దేవా చేశారు. తెలంగాణ అంతటా రెసిడెన్షియల్ పాఠశాలల్లో తాగటానికి, స్నానాలకు నీరు లేని పరిస్థితి నెలకొందని బుధవారం ట్విటర్‌లో షబ్బీర్ పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఆరోగ్య అత్యయిక స్థితి ప్రకటించాలి

- 19 నుంచి జిల్లా కేంద్ర ఆసుపత్రుల సందర్శన
- సీఎల్పీ నేత భట్టివిక్రమార్క

హైదరాబాద్, న్యూస్‌టుడే: వ్యాధుల నివారణలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క ఆరోపించారు. జ్వరాలు, రోగాల బారినపడి ప్రజలు అల్లాడిపోతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. తక్షణం రాష్ట్రంలో ఆరోగ్య అత్యయిక స్థితి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 19 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్ర ఆసుపత్రులను సందర్శించి, వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. భట్టివిక్రమార్క బుధవారం అసెంబ్లీ మీడియా హాలులో విలేకరులతో మాట్లాడారు. నీలోఫర్ ఆసుపత్రిని సందర్శించి అక్కడి పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు స్పందించలేదని వాపోయారు. రాష్ట్రంలో పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నివారణ చర్యలు శూన్యంగా ఉన్నాయని, విద్య, వైద్యం.. మాఫియా చేతుల్లో నడుస్తున్నాయని విమర్శించారు.

టికెట్ల కేటాయింపు నా పరిధిలోని అంశం కాదు

అసెంబ్లీ, పార్లమెంట్ టికెట్ల కేటాయింపు తన పరిధిలోని అంశం కాదని, పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ చూసుకుంటుందని భట్టి తెలిపారు. తనకు టికెట్ రాకపోవడానికి భట్టివిక్రమార్క కూడా ఒక కారణమని సీనియర్ నేత వీహెచ్ చేసిన వ్యాఖ్యలపై ఆయన పైవిధంగా స్పందించారు. స్వప్రయోజనాల కోసమే కొందరు పార్టీని వీడుతున్నారన్నారు.

సంఘ్ పరివార్‌తో నా ప్రాణాలకు ముప్పు

- ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

అబిడ్స్, న్యూస్‌టుడే: భాజపాను ప్రశ్నిస్తున్నందున సంఘ్ పరివార్ బృందాలు ఏదో ఒక రోజు తనను బలి గొంటాయని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీని హతమార్చిన గాడ్సే వారసులు ఎంతో మంది ఉన్నారని, అలాంటి వారి నుంచి తన ప్రాణాలకు ముప్పు పొంచి ఉందన్నారు. బుధవారం ఆయన జాతీయ మీడియాతో మాట్లాడారు. తనను నమ్ముకున్న మైనార్టీ ప్రజల కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధమేనన్నారు. వల్లభాయ్‌పటేల్, నెహ్రూకు ఉన్నంత రాజకీయ పరిజ్ఞానం ప్రధాని మోదీకి లేదన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నాడు కశ్మీర్ అంశంపై అప్పటి నేతలు సరైన నిర్ణయం తీసుకున్నారని, శ్యామాప్రసాద్ ముఖర్జీ కూడా ఆర్టికల్ 370ని అంగీకరించిన విషయం మోదీకి తెలియదన్నారు. ఎన్డీయే ప్రభుత్వం కశ్మీర్‌ను ప్రేమిస్తుంది కానీ.. కశ్మీరీలను కాదన్నారు. తాను పాకిస్థాన్‌కు వత్తాసు పలకడం లేదని, కశ్మీరీలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన విషయంలోనే మాట్లాడుతున్నానని అసదుద్దీన్ తెలిపారు.

మీ ప్రాంత ముస్లింలకు ఏం చేశారు: రాజాసింగ్

ఎంపీ అసదుద్దీన్ వ్యాఖ్యలపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందిస్తూ.. కశ్మీర్ ప్రజల గురించి కాదు.. తొలుత మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ముస్లింలకు ఏపాటి న్యాయం చేశారో బయటి సమాజానికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని ముస్లింలు మోదీ సర్కారు పాలనలో ఎంతో సంతోషంగా ఉన్నారని, ఆర్టికల్ 370 రద్దుపై అక్కడి ముస్లింలు, ఇతరులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ అంశంపై మొసలికన్నీరు కారుస్తూ పాకిస్థాన్‌కు వత్తాసు పలుకుతుండటం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ఎంఐఎం అధినేతను నిలదీశారు.

యూరియాపై దృష్టి సారించండి

కలెక్టర్లకు వ్యవసాయశాఖ లేఖ

ఈనాడు, హైదరాబాద్: వర్షాలు అధికంగా పడి రిజర్వాయర్లు నిండినందున ఇప్పుడు సాగు చేస్తున్న పంటలకు యూరియా డిమాండ్ బాగా పెరుగుతోందని, సరఫరా, అమ్మకాలపై దృష్టి సారించాలని కలెక్టర్లను వ్యవసాయశాఖ ఆదేశించింది. ఎరువులసరఫరా, నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ బుధవారం వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారథి కలెక్టర్లకు లేఖ రాశారు. కొరత ఏర్పడినప్పుడు సరఫరా చేసేందుకు మార్క్‌ఫెడ్ వద్ద 4 లక్షల టన్నుల ఎరువులు నిల్వ ఉన్నాయన్నారు.

యురేనియం తవ్వకాలు చేపట్టొద్దు: వీహెచ్

ఈనాడు, దిల్లీ: నల్లమల అడవుల్లో యురేనియం తవ్వకాలను చేపట్టొద్దని కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. దిల్లీలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. యురేనియం తవ్వకాలకు అటవీ అనుమతులు రావడంతో స్థానికంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్నట్లు చెప్పారు. యురేనియం తవ్వకాలతో ప్రజలు రోగాలబారిన పడతారని.. జీవ వైవిధ్యం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర పర్యావరణశాఖ మంత్రి ప్రకాష్ జావడేకర్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రావులకు రాసిన లేఖలను ఆయన విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ ప్రయత్నాలను మానుకోకుంటే ప్రజా ఉద్యమాలు చేపడతానని చెప్పారు.

పార్టీ మార్పుపై త్వరలో నిర్ణయం

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

తిరుమల, న్యూస్‌టుడే: కాంగ్రెస్ నుంచి భాజపాలో చేరే విషయమై త్వరలో నిర్ణయం తీసుకుంటానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. తిరుమల శ్రీవారిని బుధవారం ఆయన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని చెప్పారు.

గుత్తేదార్లకు బకాయిలు చెల్లించండి: ఎంపీ కోమటిరెడ్డి

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాల్వల మరమ్మతులు చేపడుతున్న గుత్తేదార్లకు బకాయిలు విడుదల చేయాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన సచివాలయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావును కలిశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. నల్గొండ జిల్లాలోని పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి, బునాదిగాని కాల్వల మరమ్మతు చేస్తున్న గుత్తేదార్లకు దాదాపు రూ.45 కోట్లు బకాయిలు ఉన్నాయని.. ప్రభుత్వం బిల్లులు ఇవ్వకపోవడంతో పనులు నిలిచిపోయాయన్నారు. కాల్వల నుంచి నీరు వెళ్లే మార్గం లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, పశువులకు కూడా నీరు లేని పరిస్థితి నెలకొందన్నారు. అదే విధంగా పాడి రైతులకు ఇచ్చే రూ.4 ప్రోత్సాహకాలకు సంబంధించిన బకాయిలు కూడా విడుదల చేయాలని వెంకట్‌రెడ్డి కోరారు.

కాలం చెల్లిన నేతలే భాజపాలోకి

మంత్రి తలసాని

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో కాలం చెల్లిన నేతలే భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని, వారి వల్ల ఆ పార్టీకి ఒరిగేదేమీ ఉండదని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. రాష్ట్రంలో భాజపా ఎదిగే పరిస్థితి ఏ మాత్రం లేదని, తమ పార్టీకి అది దరిదాపుల్లోకి కూడా రాదని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న తెదేపా నేతలను ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడే భాజపాలోకి పంపుతున్నారని వ్యాఖ్యానించారు. బుధవారం సచివాలయంలో తలసాని విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "తెలంగాణలో కాంగ్రెస్‌కు కొంత ఓటు బ్యాంకు ఉంది. భాజపాకి అది లేదు. పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీ గాలి మాత్రమే పనిచేసింది. రాజకీయాలకు పనికి రాని వ్యక్తులు అందులో గెలిచారు. కేంద్ర ప్రభుత్వం పలుకుబడి పురపాలక ఎన్నికల్లో ఏ మాత్రం పని చేయదు. తెదేపా నేతలు చేరడం వెనుక చంద్రబాబు ఉన్నారు. అందుకే అంతమంది నాయకులు పోతున్నా ఆయన మాట్లాడడం లేదు. భాజపాలో చేరుతున్న నాయకుల వెనుక పది మంది కార్యకర్తలు కూడా లేరు. తెలంగాణ, ఏపీలో భాజపా ఎప్పటికీ బలోపేతం కాలేదు. ఆలె నరేంద్ర వంటి వారున్నప్పుడు హైదరాబాద్ పాతనగరంలో భాజపా బలంగా ఉండేది. ఆయన మరణించిన తర్వాత పార్టీని కాపాడుకోలేకపోయారు. వచ్చే ఎన్నికల్లో నా కుమారుడిని హైదరాబాద్ మేయరు చేయాలని ప్రయత్నిస్తున్నాననే ప్రచారంలో వాస్తవం లేదు. ప్రస్తుత మేయరు రామ్మోహన్‌తో నాకు ఎలాంటి విభేదాలు లేవు" అని తలసాని అన్నారు.

మజ్లిస్‌తో తేల్చుకునేందుకు మేం సిద్ధం

ఎమ్మెల్సీ రామచందర్‌రావు

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: భాజపాకు చేతనైతే మజ్లిస్ పార్టీతో తలపడాలంటూ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సవాల్ విసురుతున్నారని, దానికి తాము సిద్ధమని భాజపా ఎమ్మెల్సీ రామచందర్‌రావు స్పష్టం చేశారు. దేశంలో మహాభారత యుద్ధం వస్తుందని, ఈ వాతావరణాన్ని భాజపా సృష్టిస్తోందని మజ్లిస్ పార్టీ అధినేత, ఎంపీ అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలను ఖండించాలని సవాల్ విసిరారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మజ్లిస్‌కు భయపడే భాజపాను తేల్చుకోవాలని తెరాస నాయకులు కోరుతున్నారని ఎద్దేవా చేశారు. ఒవైసీ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కోరుతూ.. కేంద్రానికి లేఖ రాశారా? అని ప్రశ్నించారు. భాజపా ఎక్కడుందని మంత్రి తలసాని ప్రశ్నిస్తున్నారని... ఆయన కుమారుడు తమ పార్టీ అభ్యర్థి చేతిలోనే ఓడిపోయిన విషయాన్ని మర్చిపోయినట్లున్నారన్నారు. ఒవైసీ సోదరులను సంతోషపెట్టేందుకు తెరాస నేతలు హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. అక్బరుద్దీన్‌ను తక్షణమే అరెస్టు చేయాలని రామచందర్‌రావు డిమాండ్ చేశారు. భాజపాను ఎదుర్కోలేకే తెరాస, కాంగ్రెస్‌లు ఉమ్మడిగా తమను విమర్శిస్తున్నాయని అన్నారు.

ఈనాడు బిజినెస్

వాహనాలు కదలడం లేదు

అమ్మకాల్లో భారీ క్షీణత

- పన్ను తగ్గింపు, ప్రోత్సాహకాలు అవసరం
- ఇకపై ఏడాదికో కొత్త మోడల్
- త్వరలో విద్యుత్తు కారు నిస్సాన్ లీఫ్

'ఈనాడు' ఇంటర్వ్యూ

నిస్సాన్ మోటార్ ఇండియా డైరెక్టర్
హర్‌దీప్ సింగ్ బ్రార్

దేశీయ వాహన పరిశ్రమ గతంలో ఎన్నడూ లేనివిధంగా గడ్డుపరిస్థితులు ఎదుర్కొంటున్నట్లు నిస్సాన్ మోటార్ ఇండియా డైరెక్టర్ (కమర్షియల్) హర్‌దీప్ సింగ్ బ్రార్ పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల కాలంలో అమ్మకాలు 20 శాతం వరకు తగ్గాయని, ఈ రంగంలోని దాదాపు అన్ని సంస్థలు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం సత్వరమే ప్రోత్సాహకాలు ప్రకటించడంతో పాటు పన్ను భారం తగ్గించని పక్షంలో, పరిస్థితి మరింత దిగజారుతుందనే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం మొత్తంమీద వాహన విక్రయాల్లో క్షీణత తప్పదనిపిస్తోందని వివరించారు. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు ఇబ్బందుల్లో కూరుకుపోయి వినియోగదార్లకు రుణ లభ్యత తగ్గడం, వడ్డీరేట్లు దిగిరాక పోవడం, అధిక పన్ను రేట్లు ప్రస్తుత సంక్షోభానికి కారణమని విశ్లేషించారు. దేశంలో వాహన రంగ స్థితిగతులు, సవాళ్లు, నిస్సాన్ మోటార్ ఇండియా ప్రణాళికలపై హర్‌దీప్ సింగ్ బ్రార్ 'ఈనాడు'కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ముఖ్యాంశాలివీ..

? దేశీయంగా కార్ల అమ్మకాలు తగ్గిపోతున్నాయి. దాదాపు అన్ని కంపెనీల ఆదాయాల్లో క్షీణత కనిపిస్తోంది. ఎందుకీ పరిస్థితి

రుణ లభ్యత తగ్గడం, వడ్డీరేట్లు, అధిక పన్ను భారం, కాలుష్య ఉద్గార ప్రమాణాలు మారుతుండటం, విద్యుత్తు వాహనాల ప్రవేశం వంటి ఎన్నో అంశాలు వాహనాల అమ్మకాలపై ప్రభావం చూపుతున్నాయి. ఎన్‌బీఎఫ్‌సీలకు నగదు లభ్యత తగ్గడం వల్ల, గతంలో మాదిరిగా కార్ల కొనుగోలుదార్లకు సులువుగా రుణాలు అందటం లేదు. బ్యాంకులతో పాటు ఆర్థిక సంస్థలు దరఖాస్తులను అన్నిరకాలుగా పరిశీలించాక, ఆచితూచి రుణం మంజూరు చేస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక రేట్లు తగ్గిస్తున్నా, బ్యాంకులు తమ ఖాతాదార్లకు సత్వరం బదిలీ చేయడం లేదు. పన్ను భారం అధికంగా ఉంది. బీఎస్-6 ప్రమాణాలు అమల్లోకి రాబోతున్నందున, వినియోగదార్లు కారు ఇప్పుడు కొనుగోలు చేద్దామా, లేక కొత్త ప్రమాణాలు కలిగినవి వచ్చే వరకు ఆగుదామా అనే సందిగ్ధంలో ఉంటున్నారు. విద్యుత్తు వాహనాలు కూడా నెమ్మదిగా అడుగుపెడుతున్నాయి. కొంతమంది అవి వచ్చేవరకు చూద్దాం అనుకుంటున్నారు.

? అమ్మకాలు పెరగాలంటే ఏం చేయాలి

వాహన పరిశ్రమను సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. ముందుగా రుణ లభ్యతను పెంపొందించాలి. వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) రేట్లను తగ్గించాలి. ప్రస్తుతం చిన్నకార్ల మీద 18 శాతం, మధ్యశ్రేణి కార్ల మీద 28 శాతం, విలాసవంత కార్ల మీద 45 శాతం జీఎస్‌టీ అమల్లో ఉంది. ఈ రేట్లను హేతుబద్ధం చేయాలి. అదే విధంగా వడ్డీరేట్లు దిగిరావాలి.

? కొత్త మోడళ్ల ప్రణాళిక ఏమిటి

ఇకపై ఏటా ఒక కొత్త మోడల్ కారును దేశీయ విపణిలో ప్రవేశపెట్టాలని అనుకుంటున్నాం. దీనికోసం సన్నాహాలు చేస్తున్నాం. త్వరలో పూర్తిస్థాయి విద్యుత్తు కారు 'నిస్సాన్ లీఫ్' తీసుకురాబోతున్నాం. దీనిపై జపాన్‌లో పూర్తిస్థాయిలో కసరత్తు జరగుతోంది. ఇది ప్రీమియం శ్రేణి వాహనంగా ఉంటుంది. ఎలక్ట్రిక్ విభాగంలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ సంపాదించిన మోడల్ నిస్సాన్ లీఫ్. దాన్ని ఇక్కడి వినియోగదార్లకు అందిస్తాం.

? దేశీయంగా కొత్తగా పెట్టుబడులు పెడుతున్నారా

నిస్సాన్ మోటార్ ఇండియా ఇప్పటి వరకూ భారతదేశంలో 1 బిలియన్ డాలర్లు (సుమారు రూ.7 వేల కోట్లు) పెట్టుబడి పెట్టింది. చెన్నైలో తయారీ ప్లాంటు, పరిశోధనా కేంద్రం ఉన్నాయి. మేం ఇక్కడ దీర్ఘకాలం పాటు కొనసాగాలనే దృఢభావంతో ఉన్నాం. ఈ మధ్యనే తిరువనంతపురంలో 'నిస్సాన్ డిజిటల్ హబ్' ప్రారంభించాం. ప్రపంచ వ్యాప్తంగా నిస్సాన్ డిజిటల్ కార్యకలాపాలను ఇక్కడి నుంచే నిర్వహిస్తాం. ఇలా సందర్భం, అవసరాలను బట్టి ఎప్పటికప్పుడు పెట్టుబడి పెడుతూనే ఉంటాం.

? మీ భాగస్వామ్య సంస్థ అయిన రెనో తో ఇటీవల కాలంలో కొన్ని ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి. వాటి ప్రభావం ఇక్కడ సంస్థ మీద ఏమైనా ఉందా

లేనే లేదు. ఎటువంటి అవాంతరాలు లేకుండా ఇక్కడ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

? దేశంలో విద్యుత్తు వాహనాల వైపు అడుగులు నెమ్మదిగా పడుతున్నాయి. ఈ మార్పు క్రమంలో ఎదురయ్యే సవాళ్లు ఏమిటి

ఎన్నో ఉన్నాయి. ఛార్జింగ్ సదుపాయాలు ప్రధాన అవరోధం. ప్రభుత్వం అన్ని పెట్రోలు బంకుల్లో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. అదొక సానుకూల అంశం. విద్యుత్తు వాహనాల నిర్వహణ, ఇంధన వ్యయాలు ఎంతో తక్కువ. కానీ వాటి కొనుగోలు ధర ఎక్కువగా ఉంది. పెట్రోలు- డీజిల్ కార్ల కొనుగోలు ధర తక్కువగా, నిర్వహణ వ్యయం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వినియోగదార్లు ఎక్కువ ధర చెల్లించి విద్యుత్తు వాహనాలు కొనుగోలు చేయటం తొలుత కొంత కష్టంగా ఉండొచ్చు. పెట్రోలు, డీజిల్ కార్ల ధరలో లభిస్తేనే విద్యుత్తు కార్లకు పెద్దఎత్తున ఆదరణ లభిస్తుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని పన్ను భారాన్ని తగ్గించడం అవసరం. ప్రభుత్వం ఇటీవల విద్యుత్తు కార్లకు జీఎస్‌టీని 5 శాతానికి తగ్గించింది. నా దృష్టిలో ఇంకా తగ్గించాలి. వాహన కంపెనీలు, ప్రభుత్వం ఉమ్మడిగా కృషి చేస్తే తక్కువ సమయంలో విద్యుత్తు వాహనాల వైపు వినియోగదార్లను మళ్లించవచ్చు.

? ఈ ఆర్థిక సంవత్సరంలో వాహన అమ్మకాలు ఎలా ఉండొచ్చు

గత ఆర్థిక సంవత్సరంలో 40 లక్షల వాహనాల అమ్మకాలు నమోదయ్యాయి. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో అమ్మకాలు బాగా తగ్గాయి. దీన్ని పరిగణనలోకి తీసుకుంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తం మీద అమ్మకాల్లో 10 శాతం తగ్గుదల ఉండొచ్చు. అలా కాకూడదంటే మిగిలిన 8 నెలల కాలంలో అమ్మకాలు అనూహ్యంగా పెరగాలి. ఏం జరుగుతుందో చూడాలి.

?దేశీయంగా చిన్న కారు నుంచి విలాసవంత కార్ల వరకు వాహనాలు అందించగలిగితేనే క్రియాశీలక సంస్థగా నిలవడం సాధ్యం. ఆ దిశగా నిస్సాన్ మోటార్ ప్రయత్నాలు చేస్తుందా

'డాట్సన్' రెడీ గో నుంచి, నిస్సాన్ కిక్స్ వరకూ చూసుకుంటే... మేం దాదాపు అన్ని విభాగాల్లో కనిపిస్తాం. ఒకటి రెండు విభాగాలకు సంబంధించిన మోడళ్లు లేవు. వాటిని భర్తీ చేసుకోవాలి.

? మార్కెట్ వాటా పెంచుకునేందుకు మీరు చేస్తున్న ప్రయత్నాలు ఏమిటి

దేశీయ వాహన విపణిలో మాకు 1 శాతానికి పైగా వాటా ఉంది. 'సి' తరగతి స్పోర్ట్స్ వినియోగ వాహనం (ఎస్‌యూవీ) నిస్సాన్ కిక్స్‌కు ఆదరణ పెరుగుతోంది. ఇటీవల రూ.10 లక్షల కంటే దిగువ ధరకు డీజిల్ నిస్సాన్ కిక్స్‌ను ఆవిష్కరించాం. దీంతో అమ్మకాలు బాగా పెరుగుతాయని భావిస్తున్నాం. డాట్సన్ రెడీ గో వాహనాలకు గ్రామీణ ప్రాంతాల్లో ఆదరణ బాగా ఉంది. అందువల్ల గ్రామీణ/సెమీ అర్బన్ ప్రాంతాల్లో డీలర్‌షిప్‌లను విస్తరించి డాట్సన్ రెడీ గో వాహనాల అమ్మకాలను పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాం.

? ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల మార్కెట్‌లో మీ అమ్మకాలు ఎలా ఉన్నాయి

దేశం మొత్తం మీద చూస్తే దక్షిణాది రాష్ట్రాల మార్కెట్ మాకు ఆకర్షణీయమైనదని చెప్పగలను. అందులో ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలు ఎంతో ముఖ్యమైన ప్రాంతాలు. నిస్సాన్ మోటార్ ఇండియా వార్షిక అమ్మకాల్లో 10 శాతం ఈ రెండు రాష్ట్రాల్లో నమోదవుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లో క్రియాశీలకంగా ఉన్నాం. ఇక్కడ మా డీలర్ నెట్‌వర్క్ కూడా పెద్దదిగా ఉంది.

ఆర్‌బీఐ మిగులు నిధులు ప్రభుత్వానికే..!

- 3-5 ఏళ్లలో దశల వారీగా
- బిమల్ జలాన్ కమిటీ తుది నివేదిక

దిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వద్ద ఉన్న మిగులు నిధుల బదలాయింపుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన బిమల్ జలాన్ కమిటీ తుది నివేదిక సిద్ధం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అప్పటి ఆర్థిక కార్యదర్శి సుభాశ్‌చంద్ర గార్గ్ కూడా ఈ కమిటీలో సభ్యుడు. అయితే ఆయన విద్యుత్ కార్యదర్శిగా బదిలీ కావడంతో కమిటీ కాలపరిమితిని ప్రభుత్వం పొడిగించింది. నివేదికకు తుది రూపు తెచ్చేందుకు సుభాశ్‌చంద్ర స్థానంలో ఆర్థిక కార్యదర్శి అయిన రాజీవ్ కుమార్‌ను ఈ కమిటీలో నియమించింది. కమిటీ ఆఖరి సమావేశం బుధవారం జరిగిందని సమాచారం. 'ఎంత మొత్తం ప్రభుత్వానికి బదిలీ చేయాలనేది ఇప్పుడే చెప్పడం/లెక్కించడం కష్టమైన పని. బదిలీ అనేది దశల వారీగా 3-5 ఏళ్లలో ఉంటుంది. వచ్చే కొన్ని రోజుల్లో ఈ నివేదికను ఆర్‌బీఐకి సమర్పిస్తామ'ని దీంతో సంబంధం ఉన్న విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఆర్‌బీఐ వద్ద సుమారు రూ.9 లక్షల కోట్ల మిగులు నిధులు ఉన్నట్లు లెక్క తేలింది. ఈనెల 23న జరగనున్న ఆర్‌బీఐ బోర్డు సమావేశం జలాన్ కమిటీ నివేదికను పరిశీలించవచ్చని భావిస్తున్నారు.

ప్రతి నోటీసుకు పత్ర గుర్తింపు సంఖ్య : సీబీడీటీ

దిల్లీ: పన్ను మదింపుదార్లకు (అసెసీస్) ఆదాయపు పన్ను విభాగం జారీ చేసే ప్రతి నోటీసు/ఆర్డరుకు అక్టోబరు 1 నుంచి పత్ర గుర్తింపు సంఖ్య (డీఐఎన్) జారీ చేస్తామని కేంద్రీయ ప్రత్యక్ష పన్నుల మండలి (సీబీడీటీ) వెల్లడించింది. పన్ను శాఖలో పారదర్శకత పెంచేందుకు ఈ విధానం అమల్లోకి తీసుకొస్తున్నామని తెలిపింది. పన్ను శాఖ జారీ చేసే నోటీసులు, ఆర్డర్లు అన్నీ ఎలక్ట్రానిక్ పద్ధతిలోనే ఆదాయపు పన్ను బిజినెస్ అప్లికేషన్ (ఐటీబీఏ) ప్లాట్‌ఫామ్ నుంచి తయారవుతాయని వివరించింది. సరైన ఆడిట్ ట్రయల్ లేకుండా నోటీసులు మాన్యువల్‌గా జారీ అవుతున్నాయని ఇటీవల సీబీడీటీకి ఫిర్యాదులు అందిన నేపథ్యంలోనే కొత్త విధానానికి తెర తీసినట్లు తెలుస్తోంది. పన్ను శాఖ నుంచి నిజాయతీ, చట్టబద్ధమైన పన్ను చెల్లింపుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని గతంలో ప్రధాని మోదీ చేసిన ప్రకటన నేపథ్యంలో తాజాగా సీబీడీటీ తీసుకొస్తున్న మార్పుతో పన్ను శాఖలో పారదర్శకత పెరిగే అవకాశం ఉంది.

కొంత లాభం.. మరింత పారదర్శకత

రెపో రేటు రుణాల వైపు బ్యాంకులు

- ఆర్‌బీఐ సూచనలతో కొత్త విధానంలోకి
- కొత్తగా రుణాలు తీసుకునే వారికి శుభవార్తే
- ఎంసీఎల్ఆర్‌కు వీడ్కోలేనా?
- బ్యాంకుల లాభదాయకతపై ప్రభావం!

రెపోరేటు ఆధారిత వడ్డీరేటుపై రుణాలు జారీ చేసేందుకు బ్యాంకులు ప్రయత్నిస్తున్నాయి. ఇందువల్ల ఈ విభాగంలో పారదర్శకత లభిస్తుందని చెబుతున్నారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలకరేట్లు పెంచితే చాలు.. తక్షణమే ఆ భారాన్ని రుణ గ్రహీతలకు బదలాయిస్తుంటాయి బ్యాంకులు. అదే కీలక రేట్లు తగ్గినప్పుడు మాత్రం, తమ ఖాతాదార్లకు ఆ ప్రయోజనాన్ని బదిలీ చేయడంలో ఎక్కడలేని ఆలస్యం చూపుతుంటాయి. ఈ విషయమై ఆర్‌బీఐ పలు మార్లు అసంతృప్తి వ్యక్తం చేసింది కూడా. ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లను మాత్రం ముందే తగ్గించేస్తాయి. అయితే వడ్డీ రేట్లను ఎలా నిర్ణయిస్తారనే అంశంలో పారదర్శకత ఉండేది కాదు. దీంతో రుణగ్రహీతలకు ఎప్పటికప్పుడు పెరుగుతున్న, తగ్గుతున్న వడ్డీ రేట్ల విషయంలో గందరగోళం ఉండేది. గత ఆర్థిక సంవత్సరం డిసెంబరులో జరిగిన విధాన సమీక్షలో ఆర్‌బీఐ బ్యాంకులకు అంతర్గత ప్రామాణిక సూచీలకు బదులుగా.. మార్కెట్లో ఉన్న వడ్డీ రేట్ల ఆధారంగా రుణాలకు వడ్డీ నిర్ణయించాలని పేర్కొంది.

వడ్డీరేటు నిర్ణయం ఇలా

సాధారణంగా బ్యాంకులు రుణాలకు చలన వడ్డీ రేటు నిర్ణయించేప్పుడు ప్రైమ్ లెండింగ్ రేటు, బెంచ్‌మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు, బేస్ రేటు, మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్ఆర్)లాంటి అంతర్గత ప్రామాణిక సూచీలను ఆధారంగా చేసుకుంటాయి. రెపో రేటు పెరిగినప్పుడు నిధుల సమీకరణ భారం పెరిగిందని వడ్డీ పెంచుతాయి. తగ్గిస్తే తమ ప్రామాణిక సూచీల రేటు తగ్గలేదు అంటాయి. వీటన్నింటినీ నిశితంగా పరిశీలించిన ఆర్‌బీఐ, పారదర్శకంగా ఉండే సూచీలను (ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్) రేట్లను ప్రామాణికంగా తీసుకోవాలని పేర్కొంది.

- చలన వడ్డీ విధానంలో గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు, చిన్న మధ్యస్థాయి సంస్థ (ఎంఎస్‌ఈ)లు అప్పు తీసుకున్నప్పుడు, మార్కెట్‌లో ఉండే ప్రధాన సూచీలను బట్టి వడ్డీ రేటు మారుతూ ఉంటుంది. దీనికోసం నాలుగు సూచీలను పరిగణనలోనికి తీసుకోవాలని గతంలో ఆర్‌బీఐ పేర్కొంది. అవేమిటంటే..

1. ఆర్‌బీఐ రెపో రేటు 2. భారత ప్రభుత్వం జారీ చేసే 91 రోజుల ట్రెజరీ బిల్లుకు ఫైనాన్షియల్ బెంచ్‌మార్క్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎఫ్‌బీఐఎల్) నిర్ణయించిన రాబడి. 3. భారత ప్రభుత్వం జారీ చేసే 182 రోజుల ట్రెజరీ బిల్లుకు ఎఫ్‌బీఐఎల్ అందించిన రాబడి. 4. ఇవి కాకుండా.. ఎఫ్‌బీఐఎల్ రూపొందించిన ఇతర ప్రామాణిక సూచీలు..

బ్యాంకులు చలన వడ్డీ రేట్లను నిర్ణయించేప్పుడు ఈ ప్రామాణిక సూచీలను పరిగణనలోనికి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పింది. ఇందులో ఏది తీసుకోవాలి, దానిపై ఎంత శాతం అధికంగా వడ్డీ నిర్ణయించవచ్చు అన్నది బ్యాంకులను బట్టి మారొచ్చు. రుణం తీసుకునేప్పుడు రుణ గ్రహీత వీటిలో ఏదో ఒకటి ఎంచుకోవాలి.. రుణ వ్యవధి తీరే వరకు ఇదే వడ్డీ రేటు వర్తిస్తుంది. ఈ విధానాలను ప్రతిపాదించి, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొన్నప్పటికీ.. ఇప్పటికీ దీనిపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.

ఏం జరుగుతోందంటే..

ఈ ఏడాది అంటే.. 2019లో మొత్తం మొత్తం నాలుగు సమీక్షల్లో కలిపి ఆర్‌బీఐ రెపో రేటును దాదాపు 110 బేసిస్ పాయింట్లు (1.1శాతం) తగ్గించింది. ప్రస్తుతం రెపో రేటు 5.4 శాతానికి చేరింది. అయినప్పటికీ ఈ మొత్తం ప్రయోజనాన్ని బ్యాంకులు తమ ఖాతాదారులకు మళ్లించలేదు. ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కలిపి ఆర్‌బీఐ 50 బేసిస్ పాయింట్లను తగ్గిస్తే.. బ్యాంకులు మాత్రం 21 బేసిస్ పాయింట్ల మేరకే ఈ తగ్గింపును వర్తింపజేశాయి. జులైలోనూ 10-20 బేసిస్ పాయింట్లనే బ్యాంకులు తగ్గించాయి. ఇక తాజాగా ఆర్‌బీఐ 35 బేసిస్ పాయింట్లను తగ్గించింది. దీంతో బ్యాంకులు తమ ఎంసీఎల్ఆర్‌లను సవరించడం ప్రారంభించాయి. బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ ముందుగానే 15 బేసిస్ పాయింట్లను తగ్గించింది. దీంతోపాటు ఆంధ్రా బ్యాంకు, కెనరా బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియాలు తమ వడ్డీ రేట్లను 0.25శాతం చొప్పున తగ్గించాయి. కొన్ని బ్యాంకులు 10-20 శాతం వరకూ తగ్గించాయి.

ఎందుకు ఆలస్యం చేస్తున్నాయి?

ఆర్‌బీఐ వరమిచ్చినా.. దాని ఫలితాలను తమ రుణ గ్రహీతలకు బదిలీ చేయడంలో బ్యాంకులు ఎందుకు ఆలస్యం చేస్తాయన్నది చిక్కు ప్రశ్నే. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించగానే.. వాటి ఎంసీఎల్ఆర్ తగ్గించాలి. కానీ, కొత్తగా నిధుల సమీకరణ కోసం చేస్తున్న వ్యయాలు పెరిగిపోతుండటంతో పాటు, క్యాష్ రిజర్వ్ రేషియో (సీఆర్ఆర్), ఎస్ఎల్ఆర్, నిరర్థక ఆస్తు (ఎన్‌పీఏ)లకు కేటాయింపులను పరిగణనలోనికి తీసుకుని రేట్లను నిర్ణయిస్తున్నాయి బ్యాంకులు. ఇదంతా ఒక భ్రమణం. బ్యాంకుల డిపాజిట్ రేట్లు తరచూ మారకపోతే.. వాటి రుణాలపైనా పెద్దగా ప్రభావం ఉండదు. ఇక్కడ మరో విషయమూ గమనించాలి.. డిపాజిట్ చేసినప్పుడు ఉన్న రేటునే వ్యవధి తీరేంత వరకు కొనసాగించాలి. ఈ మధ్య డిపాజిట్ల రేట్లు తగ్గినా.. బ్యాంకులు పాతవాటిపై అధిక వడ్డీనే ఇవ్వాల్సి వస్తోంది. ఇది బ్యాంకులకు భారమే. అయితే, ఎంసీఎల్ఆర్‌ను మార్చినప్పుడు కొత్తగా రుణాలు తీసుకునే వారికి బ్యాంకులు వాటినే వర్తింపచేయడం సహజం. దీనివల్ల రుణ గ్రహీతలకు మేలు చేకూరుతుంది.

కొత్త విధానంలో...

ఆర్‌బీఐ గతంలో సూచించిన వడ్డీ రేట్ల విధానంలోకి మారేందుకు ఇప్పుడు బ్యాంకులు సిద్ధమవుతున్నాయి. ముందుగా ఎస్‌బీఐ తన వడ్డీ రేటును ఆర్‌బీఐ రెపో రేటుకు అనుసంధానం చేస్తున్నట్లు ప్రకటించింది. దీనిబాటలోనే ఇతర ప్రభుత్వ బ్యాంకులు, కొన్ని ప్రైవేటు బ్యాంకులు తామూ రెపో రేటు ఆధారంగానే వడ్డీ వసూలు చేస్తామని తెలిపాయి. ఆర్‌బీఐ కొత్త వడ్డీ రేట్ల విధానం గురించి ఏం చెప్పకపోయినా.. బ్యాంకులు మాత్రం దీనికి సిద్ధమవడం గమనార్హం. కొన్ని బ్యాంకులు ఎంసీఎల్ఆర్‌ను తగ్గించినా.. తమ వడ్డీ రేట్లను రెపో రేటుకు అనుసంధానం చేసే విషయాన్ని ప్రకటించాయి. ఎస్‌బీఐతో పాటు బ్యాంక్ బరోడా, సిండికేట్ బ్యాంక్‌లూ రెపో రేటుకు మారాయి. ఇక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రా బ్యాంక్, కెనరా బ్యాంక్‌లు తామూ త్వరలోనే రెపో రేటుకు మారుతామని ప్రకటించాయి. కొన్ని ప్రైవేటు బ్యాంకులూ దీనికి సిద్ధం అంటున్నాయి.

లాభమా? నష్టమా?

వడ్డీ రేట్లు తగ్గడం రుణ గ్రహీతకు ఎప్పుడూ లాభమే. వడ్డీ తక్కువగా ఉంటే.. స్థిరాస్తి రంగంతో పాటు, ఇతర పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందుతాయి. రిటైల్ రుణ గ్రహీతలకూ లాభమే. వడ్డీ రేట్లలో పూర్తి పారదర్శకత ఉంటుంది. ఇవన్నీ ప్రయోజనాలే. బ్యాంకుల విషయానికి వచ్చేసరికి ఇది కాస్త భిన్నంగా ఉంటుంది. ఇన్నాళ్లూ తమకు అయ్యే వ్యయాలను బట్టి, రుణ వడ్డీ రేట్లను నిర్ణయించాయి. ఇప్పుడు రెపో రేటుకు మారితే.. నిధుల సమీకరణతో నిమిత్తం లేకుండా రెపో రేటు మారితే.. దానికి అనుసంధానంగా ఉన్న వడ్డీ రేట్లు కూడా మారిపోతుంటాయి. ఇది జరిగితే.. బ్యాంకులు తాము సమీకరించే నిధులతో సంబంధం లేకుండా.. రుణాల వడ్డీ రేట్లను నిర్ణయించాలి కాబట్టి, వాటి లాభదాయకతపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

– ఈనాడు, హైదరాబాద్

వాణిజ్య స్థలాలకు భలే గిరాకీ

- బెంగళూరును అధిగమించనున్న హైదరాబాద్!
- నగరంలో జేఎల్ఎల్ ఇండియా నూతన కార్యాలయం

హైదరాబాద్ (రాయదుర్గం), న్యూస్‌టుడే: గత నాలుగేళ్లలో హైదరాబాద్‌కు రూ.10,100 కోట్ల పెట్టుబడులు వచ్చాయని జేఎల్ఎల్ ఇండియా సీఈఓ, కంట్రీహెడ్ రమేశ్ నాయర్ తెలిపారు. హైదరాబాద్‌లో 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ సంస్థలో ప్రపంచ వ్యాప్తంగా 11వేల మంది ఉద్యోగులుంటే, అందులో భారత్‌లో 1,200 మంది ఉన్నారన్నారు. హైదరాబాద్‌లో వాణిజ్య స్థలాలకూ గిరాకీ పెరిగిందనీ, 70 శాతం పెట్టుబడులు ఐటీ వెళ్తున్నాయన్నారు. ఐటీ, ఐటీ ఆధారిత రంగాల వ్యాప్తి వల్లే స్థిరాస్తి రంగానికి గిరాకీ పెరుగుతోందన్నారు. ఈ ఏడాది హైదరాబాద్‌లో 11-12 మిలియన్ చదరపు అడుగుల వాణిజ్య స్థలానికి గిరాకీ ఉందని, ఇది బెంగళూరును అధిగమించేందుకు ఆస్కారం ఉందని పేర్కొన్నారు. జేఎల్ఎల్ ఇండియా హైదరాబాద్ కార్యాలయాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావు మాట్లాడుతూ హైదరాబాద్ నగర పశ్చిమ దిశలో నగర జన సాంద్రత పెరిగిన నేపథ్యంలో పెట్టుబడిదారులు తూర్పుతో పాటు నగరం చుట్టూరా తమ వ్యాపార సంస్థలను ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ నుంచి ఐటీ ఉత్పత్తులు రూ.1,09,208 కోట్లకు చేరుకున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ హాజరయ్యారు.

జేఎల్ఎల్ ఇండియా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయం ప్రారంభం సందర్భంగా కేటీఆర్‌తో జేఎల్ఎల్ హైదరాబాద్ ఎండీ సందీప్ పట్నాయక్, రమేశ్ నాయర్, జయేశ్ రంజన్

రిటర్నుల దాఖలు తప్పనిసరి

ఈనాడు, రామోజీ ఫిలిం సిటీ: ఆన్‌లైన్‌లో ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలుపై అవగాహన పెంచేందుకు ఆదాయపు పన్ను శాఖ పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 'కర్‌దాతా ఈ-సహయోగ్ అభియాన్' పేరిట హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీ (ఆర్ఎఫ్‌సీ)లో బుధవారం ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆదాయపు పన్ను విభాగ డిప్యూటీ కమిషనర్ జయప్రకాశ్, ఆదాయపు పన్ను శాఖ ఆఫీసర్ శోభారాణి పాల్గొని ఆర్ఎఫ్‌సీలోని ఉద్యోగులకు రిటర్నులపై ఉన్న సందేహాలను నివృత్తి చేసి, ఇ- ఫైలింగ్‌పై అవగాహన కల్పించారు. సులువుగా రిటర్నులు దాఖలు చేసుకోవడానికి ఆదాయపుపన్ను విభాగం చేసిన ఏర్పాట్లను విశదీకరించారు. పన్ను విధించే పరిమితికి లోబడి ఆదాయం కలిగిన చిన్న ఉద్యోగులూ, సొంతంగా వ్యాపారం నిర్వహించుకునే వారు కూడా రిటర్నులు దాఖలు చేయడం మంచిదని, ఇది వారికి భవిష్యత్తులో ఉపకరిస్తుందని తెలిపారు. గడువులోపు రిటర్నులు సమర్పించడం వల్ల అపరాధ రుసుం పడకుండా చూసుకోవచ్చని పేర్కొన్నారు.

రామోజీ ఫిల్మ్‌సిటీలో బుధవారం జరిగిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఆదాయపు పన్ను శాఖ డిప్యూటీ కమిషనర్ జయప్రకాశ్, ఇన్‌కంట్యాక్స్ ఆఫీసర్ శోభారాణి, ఇన్‌స్పెక్టర్లు వంశీకృష్ణ, ధనుంజయ్

ఈనాడు బిజినెస్

సెన్సెక్స్	నిఫ్టీ
▲ 353	▲ 104
37312	11029

డోజోన్స్	నాస్‌డాక్
▼ 591	▼ 204
25688	7813

అమెరికా కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 1.00కు (భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు).

రూపాయి	ముడిచమురు
▲	▼
71.27	58.66
13 పైసలు	
(ఒక అమెరికా డాలరుకు)	(బ్రెంట్ ధర డాలర్లలో)

ఘనం (+)			గ్రహణం (-)		
నిఫ్టీ	14న	మార్పు%	నిఫ్టీ	14న	మార్పు%
VEDANTA	146.55	4.87	SUN PHARMA	417.15	-5.03
UPL	527.20	4.79	INDIABULLS HSG	551.35	-3.80
BAJAJ FINSERV	7415.20	4.60	WIPRO	251.05	-2.88
TATA STEEL	364.65	4.57	DR. REDDYS LAB	2511.95	-1.74
ZEE ENTERTAINMENT	341.60	4.37	COAL INDIA	200.50	-1.60
YES BANK	76.55	4.01	BRITANNIA	2478.90	-1.31

విదేశీ మారకపు రేట్లు

(థామస్ కుక్) (రూ.లలో)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం			
అమెరికా డాలరు	64.54	74.83	బహ్రెయిన్ దీనార్	174.44	199.85
పౌండ్ స్టెర్లింగ్	77.79	90.22	కువైట్ దీనార్	192.97	239.89
యూరో	72.08	83.61	ఒమన్ రియాల్	170.92	195.80
జపనీస్ యెన్/100	60.69	70.38	సౌదీ రియాల్	17.12	20.34
ఆస్ట్రేలియా డాలరు	43.81	50.70	యూఏఈ దిర్హమ్	17.52	20.54
సింగపూర్ డాలరు	46.60	55.21	మలేషియా రింగిట్	15.10	18.56
థాయ్ బాత్/100	209.47	250.44	చైనీస్ యువాన్	7.15	11.59

ఏప్రిల్-జూన్ త్రైమాసిక ఫలితాలు

(రూ.కోట్లలో)

కంపెనీ	నికర లాభం/(నష్టం)		మొత్తం ఆదాయం	
	2019-20	2018-19	2019-20	2018-19
గ్రానిమ్ ఇండస్ట్రీస్	1786.37	1399.51	19091.85	16937.33
వోఖార్డ్	(44.98)	(86.18)	863.11	1007.71
సీఈఎస్‌సీ	231	215	3257	3007
సుజ్లాన్ ఎనర్జీ	336.88	575.10	851.09	1289.94
ఎడెల్‌వీస్ ఫైనాన్షియల్	134.49	263.32	2545.93	2476.14
ఇంద్రప్రస్థ గ్యాస్ (స్టాండలోన్)	218	176	1738	------
జేఎస్‌పీఎల్	(87)	110	9946	9665
ఐడీబీఐ బ్యాంక్	(3801)	(2410)	------	------
ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్	174	194.24	1209.08	1177.39
ఐడీఎఫ్‌సీ	5.18	51.21	133.04	124.41

14న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(100కు రూపాయలలో)

కోడిగుడ్లు

హైదరాబాద్	328	వరంగల్	331
చిల్లరగా(ఒక గుడ్డు)	3.90	విశాఖపట్నం	352
బెంగళూరు	340	చెన్నై	355
15వ తేదీకి...		చిత్తూరు	348
విజయవాడ	339	నమక్కల్	350
గోదావరి	334		

కొనుగోళ్ల కళ

- బలంగా పుంజుకున్న సూచీలు
- సెన్సెక్స్‌కు 353 పాయింట్ల లాభం

ఒక రోజు భారీ నష్టం తర్వాత సూచీలు బలంగా పుంజుకున్నాయి. చైనా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై సుంకాలను డిసెంబరు వరకు జాప్యం చేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో మార్కెట్లకు ఉపశమనం లభించింది. లోహ, వాహన, బ్యాంకింగ్ షేర్లకు కొనుగోళ్ల మద్దతు దక్కింది. రిటైల్, టోకు ద్రవ్యోల్బణం స్వల్పంగా తగ్గడం మదుపర్ల సెంటిమెంట్‌పై సానుకూల ప్రభావం చూపింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 13 పైసలు పెరిగి 71.27 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా చూస్తే.. ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగియగా, ఐరోపా షేర్లు డీలా పడ్డాయి.

సెన్సెక్స్ ఉదయం 37,233.50 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే జోరు కొనసాగించిన సూచీ.. ఇంట్రాడేలో 37,473.61 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 353.37 పాయింట్ల లాభంతో 37,311.53 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 103.55 పాయింట్లు పెరిగి 11,029.40 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 10,935.60- 11,078.15 పాయింట్ల మధ్య కదలాడింది.

- జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో లాభం 36 శాతం పెరగడంతో మణప్పురం ఫైనాన్స్ షేర్లు రాణించాయి. ఇంట్రాడేలో 6.49 శాతం పెరిగిన షేరు రూ.123.85 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 5.50 శాతం లాభంతో రూ.122.70 వద్ద ముగిసింది.
- ఆకర్షణీయ త్రైమాసిక ఫలితాలు ప్రకటించడంతో రిలయన్స్ ఇన్‌ఫ్రా షేరు వెలుగులోకి వచ్చింది. ఇంట్రాడేలో 12.98 శాతం లాభపడ్డ షేరు రూ.50.90 వద్ద గరిష్ఠానికి చేరింది. చివరకు 9.66 శాతం పెరిగి రూ.49.40 దగ్గర స్థిరపడింది.



సమీక్ష

సెన్సెక్స్ 30 షేర్లలో 25 లాభాలతో ముగిశాయి. వేదాంతా 4.87%, టాటా స్టీల్ 4.61%, యెస్ బ్యాంక్ 4.01%, టెక్ మహీంద్రా 3.12%, హీరో మోటోకార్ప్ 2.73%, భారతీ ఎయిర్‌టెల్ 2.73%, ఎస్‌బీఐ 2.28%, ఎం అండ్ ఎం 2.17%, బజాజ్ ఫైనాన్స్ 2.06%, యాక్సిస్ బ్యాంక్ 2.01% చొప్పున రాణించిన వాటిలో ఉన్నాయి. సన్‌ఫార్మా 4.69%, కోటక్ బ్యాంక్ 1.32%, ఓఎన్‌జీసీ 1.21%, టాటా మోటార్స్ 0.94% మేర నష్టపోయాయి. రంగాల వారీ సూచీల్లో లోహ, టెలికాం, యంత్ర పరికరాలు, చమురు- గ్యాస్, ఫైనాన్స్, బ్యాంకింగ్, టెక్ 2.68% వరకు రాణించాయి. ఆరోగ్య సంరక్షణ మాత్రం డీలాపడింది. బీఎస్‌ఈలో 1320 షేర్లు లాభాల్లోనూ, 1150 షేర్లు నష్టాలతోనూ ముగిశాయి. 145 షేర్లలో ఎటువంటి మార్పు లేదు.

వాహన పరిశ్రమకు ప్రధాని భరోసా: సియామ్

దిల్లీ: మన దేశంలో సంప్రదాయ పెట్రో ఆధారిత ఇంజిన్ వాహనాలతో పాటు విద్యుత్ వాహనాలకు సరిపడా మార్కెట్ ఉందని, ఈ రెండింటి మనుగడకు ఢోకా లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తాజాగా పేర్కొనడంపై వాహన తయారీ పరిశ్రమ హర్షం వ్యక్తం చేసింది. ఇప్పటివరకు దీనిపై స్పష్టత లేనందునే కొత్త పెట్టుబడులు పెట్టేందుకు వాహన సంస్థలు వెనుకాడుతున్నాయని తెలిపింది. సుస్థిర రవాణా దిశగా భారత్ అడుగులు వేయాలంటే అన్ని రకాల వాహనాలకు స్థానం ఉండాలన్న భారత వాహన తయారీదారుల సంఘం (సియామ్) సిఫారసులకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలున్నాయని సంఘం అధ్యక్షుడు రాజన్ వధేరా పేర్కొన్నారు. అన్ని భవిష్యత్ టెక్నాలజీలకు దీర్ఘకాల వ్యూహాలు రూపొందిస్తేనే, పరిశ్రమలో విశ్వాసం ఇనుమడిస్తుందని పేర్కొన్నారు. వాహన రంగంలో కొత్త పెట్టుబడులు వచ్చేందుకు, ఉద్యోగాల సృష్టికి నరేంద్ర మోదీ వ్యాఖ్యలు దోహదపడతాయని టీవీఎస్ మోటార్ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్ తెలిపారు. ఈ రంగంపై ఆధారపడిన కోట్ల మందికి భరోసా ఏర్పడిందని వివరించారు. విపణిలో నగదు లభ్యత పెంచాలని కోరారు. అమ్మకాల్లో భారీ క్షీణత ఎదుర్కొంటున్న దేశీయ వాహన పరిశ్రమకు స్థైర్యం కలిగేలా నరేంద్ర మోదీ మాటలున్నాయని టయోటా కిర్లోస్కర్ సంయుక్త ఎండీ ఎన్.రాజా వెల్లడించారు. ఇందువల్ల పెట్రోల్/డీజిల్ వాహనాలు కొనాలా వద్దా అని సందేహిస్తున్న వారు, ధైర్యంగా ముందడుగు వేయొచ్చని పేర్కొన్నారు.

బ్లాక్‌స్టోన్ చేతికి కాఫీడే టెక్‌పార్క్

రూ.3000 కోట్లకు విక్రయ ఒప్పందం

దిల్లీ: రుణభారం తగ్గించుకునేందుకు బెంగళూరులోని గ్లోబల్ విలేజ్ టెక్‌పార్క్‌ను బ్లాక్‌స్టోన్‌కు రూ.3,000 కోట్లకు విక్రయించాలని నిర్ణయించినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు కాఫీడే ఎంటర్‌ప్రైజెస్ తెలిపింది. రుణ ఒత్తిడితో కాఫీడే వ్యవస్థాపకులు వీజీ సిద్ధార్థ ఆత్మహత్య చేసుకున్న కొన్ని వారాల తరవాత సంస్థ ఈ ప్రకటన చేసింది. గ్రూప్ అభివృద్ధిపై చర్చించిన సంస్థ డైరెక్టర్లు టెక్‌పార్క్, అనుబంధ టాంగ్లిన్ డెవపల్‌మెంట్స్‌ను బ్లాక్‌స్టోన్‌కు విక్రయించాలని నిర్ణయించినట్లు, ఇందువల్ల రూ.2600-3000 కోట్లు లభిస్తాయని పేర్కొంది. ఇందుకు 30-45 రోజుల్లో ఆమోదాలు లభించగలవనే అంచనాను వ్యక్తం చేసింది.

ఎగుమతులు పెరిగాయ్

- జులైలో 2.25 శాతం వృద్ధి
- 4 నెలల కనిష్ఠానికి వాణిజ్య లోటు

దిల్లీ: భారత ఎగుమతులు పెరిగాయి. రసాయనాలు, ముడి ఇనుము, ఎలక్ట్రానిక్స్, సముద్ర ఉత్పత్తులు, ఔషధ విభాగాలు దన్నుగా నిలవడంతో జులైలో ఎగుమతులు 2.25 శాతం వృద్ధితో 26.33 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.1.84 లక్షల కోట్ల)కు చేరాయి. ఏడాది క్రితం ఇదే నెలలో ఇవి 25.75 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. పసిడి, చమురు దిగుమతులు తగ్గడంతో వాణిజ్య లోటు 4 నెలల కనిష్ఠానికి చేరింది. 2018 జులైలో వాణిజ్య లోటు 18.63 బిలియన్ డాలర్లుగా ఉండగా, గత నెలలో 13.43 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.94,000 కోట్లు)గా నమోదైంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం..

- జులైలో పసిడి దిగుమతులు 42.2 శాతం తగ్గి 1.71 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. చమురు దిగుమతులు 22.15 శాతం క్షీణతతో 9.6 బిలియన్ డాలర్లకు, చమురేతర దిగుమతులు 5.92 శాతం తగ్గి 30.16 బిలియన్ డాలర్లకు చేరాయి.
- గత నెల ఎగుమతులు చూస్తే.. రత్నాలు, ఆభరణాలు (-6.82 శాతం), ఇంజినీరింగ్ (-1.69 శాతం), పెట్రోలియం ఉత్పత్తులు (-5 శాతం) చొప్పున ప్రతికూల వృద్ధి నమోదు చేశాయి.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జులై మధ్య కాలంలో ఎగుమతులు 0.37 శాతం తగ్గి 107.41 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇదే సమయంలో దిగుమతులు 3.63 శాతం తగ్గి 166.8 బిలియన్ డాలర్లకు చేరాయి.
- ఫలితంగా వాణిజ్య లోటు 59.39 బిలియన్ డాలర్లుగా నమోదైంది. 2018-19 ఇదే సమయంలో వాణిజ్య లోటు 65.27 బిలియన్ డాలర్లుగా ఉంది. ఏప్రిల్- జులై మధ్య చమురు దిగుమతులు 47.13 బిలియన్ డాలర్ల నుంచి 5.69 శాతం తగ్గి 44.45 బిలియన్ డాలర్లకు చేరాయి.
- అంతర్జాతీయ గిరాకీ మందగించడం, సుంకాల ఉద్రిక్తతలతో ప్రపంచవ్యాప్తంగా ఎగుమతులు తగ్గాయని ఫియో తెలిపింది.

25 నెలల కనిష్ఠానికి టోకు ద్రవ్యోల్బణం

గత నెలలో 1.08 శాతం

దిల్లీ: టోకు ధరల సూచీ ఆధారిత (డబ్ల్యూపీఐ) ద్రవ్యోల్బణం 25 నెలల కనిష్ఠానికి చేరింది. జులైలో ఇది 1.08 శాతంగా నమోదైంది. టోకు ద్రవ్యోల్బణం గత మూడు నెలలుగా తగ్గుతూ రావడం గమనార్హం. ఆహార పదార్థాలు, ఇంధనం, తయారీ ఉత్పత్తుల ధరలు తగ్గడంతోనే టోకు ద్రవ్యోల్బణం కూడా దిగివచ్చిందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ ఏడాది జూన్‌లో టోకు ద్రవ్యోల్బణం 2.02 శాతం కాగా, 2018 జులైలో ఇది 5.27 శాతంగా ఉంది. 2017 జూన్‌లో నమోదైన 0.9 శాతమే ఇప్పటి వరకు అతి తక్కువగా నమోదైన టోకు ద్రవ్యోల్బణం. పరపతి విధాన సమీక్షలో టోకు ద్రవ్యోల్బణాన్ని ఆర్‌బీఐ పరిగణనలోకి తీసుకోకపోయినా, రిటైల్ ద్రవ్యోల్బణానికి తోడుగా బాగా తగ్గడంతో వడ్డీ రేట్ల కోతకు బలాన్ని చేకూర్చే అంశమని వారు అభిప్రాయపడుతున్నారు.

- టోకు ద్రవ్యోల్బణంలో 15 శాతం వాటా ఉండే ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం గత నెలలో 6.15 శాతంగా నమోదైంది. జూన్‌లో ఇది 6.98 శాతంగా ఉంది.
- కూరగాయల ధరల ద్రవ్యోల్బణం 24.76 శాతం నుంచి 10.67 శాతానికి తగ్గింది.
- పండ్ల ధరల ద్రవ్యోల్బణం మాత్రం 1.87 శాతం నుంచి 15.38 శాతానికి ఎగబాకింది.
- ఇంధనం, విద్యుత్ విభాగ ద్రవ్యోల్బణం -2.2 శాతం నుంచి -3.64 శాతానికి చేరింది.
- ఆహారేతర పదార్థాల ద్రవ్యోల్బణం 5.06 శాతం నుంచి 4.29 శాతానికి తగ్గింది.
- టోకు ద్రవ్యోల్బణంలో 64.23 శాతం వాటా ఉండే తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 0.94 శాతం నుంచి 0.34 శాతానికి పరిమితమైంది.

యోగా శిక్షణకూ 18% చెల్లించాల్సిందే

ఐటీ చట్టంలోని సెక్షన్ 12ఏఏ కింద నమోదైతేనే మినహాయింపు



? 2017-18లో మా వ్యాపార సంస్థ వ్యాట్ విధానంలో కాంపోజిషన్ డీలరుగా లైసెన్సు కలిగి ఉంది. ఆ ఏడాది జులైలో జీఎస్‌టీ విధానం అమల్లోకి వచ్చాక మేం కాంపోజిషన్ డీలర్ కోసం దరఖాస్తు చేసుకున్నాం. అయితే రెగ్యులర్ డీలర్‌గా లైసెన్సు ఇచ్చారు. మేం జీఎస్‌టీఆర్-3బీ నెల వారీ రిటర్న్‌లు దాఖలు చేసేటప్పుడు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) క్లెయిమ్ చేసుకున్నాము. మా వద్ద కొనుగోలు బిల్లు కూడా అట్టేపెట్టుకున్నాం. కానీ జీఎస్‌టీఆర్-9 రిటర్న్‌ల్లో ఐటీసీ కనిపించడం లేదు. మాకు చేసిన సరఫరాలపై జీఎస్‌టీ వసూలు చేశారు. 2019 ఆగస్టు 31లోగా మేము జీఎస్‌టీఆర్-9 వార్షిక రిటర్న్‌ను రెగ్యులర్ డీలర్‌గా దాఖలు చేయాల్సి ఉంది. ఇప్పుడు మేము ఏం చేయాలి

– పి.ఎస్.ఆర్.సి.మూర్తి

సతీష్ సరాఫ్, చార్టర్డ్ అకౌంటెంట్

మీరు ఇచ్చిన సమాచారాన్ని బట్టి జీఎస్‌టీఆర్-3బీ రిటర్న్ దాఖలు చేసేటప్పుడు ఐటీసీ క్లెయిమ్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది. మీరు సరఫరాదారుకు జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ సంఖ్య ఇచ్చి ,ఉంటే, ప్రతి నెలా జీఎస్‌టీఆర్-2ఏ రిటర్న్‌లో అది కనిపిస్తుంది. అందువల్ల ఒకసారి మీరు ఆ వివరాలు ఉన్నాయో లేదో అందులో చూడండి. ఐటీసీ కోసం జీఎస్‌టీఆర్-9 రిటర్న్‌లోని గడి సంఖ్య 8ఏ ని గమనించండి. ఒక వేళ మీ కొనుగోలు రశీదుల్లో జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ సంఖ్య లేకుంటే మీరు ఇన్‌పుట్ క్రెడిట్ పొందేందుకు అర్హులు కాదని అర్థం. అప్పుడు మీరు క్లెయిమ్ చేసుకున్న ఐటీసీని, వడ్డీతో కలిపి ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది.

? మాది ఔషధాల పంపిణీ వ్యాపారం. మా టర్నోవరు రూ.10 లక్షల వరకు ఉంటుంది. మేం 28.06.2017న జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ తీసుకున్నాం. ఇప్పటివరకు మేం జీఎస్‌టీ రిటర్న్‌లు దాఖలు చేయలేదు. ఇప్పుడు మేం జీఎస్‌టీ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసుకోవచ్చా

– గడ్డె అశోక్

ఒక వ్యక్తి జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ తీసుకుంటే.. జీఎస్‌టీ చట్టానికి సంబంధించి అన్ని రకాల మార్గదర్శకాలను తప్పక పాటించాల్సి ఉంటుంది. మీరు జీఎస్‌టీ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసుకోదలిస్తే.. ముందుగా పన్ను బకాయి, దానిపై వడ్డీ, ఆలస్య రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ మీ రిజిస్ట్రేషన్‌ను ఇప్పటికే జీఎస్‌టీ విభాగం రద్దు చేసుంటే మీరు ఇవేమీ చేయాల్సిన అవసరం ఉండదు. అలాగే ఇప్పుడు మీరు జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ రద్దు చేసుకున్నా కూడా భవిష్యత్‌లో టర్నోవరు నిర్దేశిత పరిమితి మించినప్పుడు తిరిగి తీసుకోవచ్చు.

? నేను నిర్మాణంలో ఉన్న ఓ ఫ్లాటు కొనుగోలు చేశాను. 2019 మే 27న రిజిస్ట్రేషన్ పూర్తయింది. ఫ్లాటు ధరపై 12% జీఎస్‌టీ చెల్లించమని యజమాని అడుగుతున్నారు. మేం ఎంత మేర జీఎస్‌టీ చెల్లిచాల్సి ఉంటుంది. ఆయన ప్రభుత్వానికి ఏ రేటు ప్రకారం జీఎస్‌టీ కట్టాల్సి ఉంటుంది

– రవి, రాజమండ్రి

మీ ప్రశ్న ప్రకారం చూస్తే.. మీరు స్థల యజమాని వాటా కింద వచ్చిన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు అర్థమవుతోంది. స్థల యజమాని తన వాటా కింద వచ్చిన ఫ్లాట్లను విక్రయించినప్పుడు ఆయన ఎలాంటి జీఎస్‌టీ చెల్లించనక్కర్లేదన్నది నా అభిప్రాయం. ఇలాంటప్పుడు మీరు కూడా జీఎస్‌టీ కట్టనవసరం లేదు. అయితే కొందరు జీఎస్‌టీ కన్సల్టెంట్లు మాత్రం.. స్థల యజమాని కూడా జీఎస్‌టీ కట్టాల్సి ఉంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ మీరు వీళ్ల అభిప్రాయాన్ని అనుసరిస్తే.. నిర్మాణదారుకు ఎంతైతే జీఎస్‌టీ రేటు వర్తిస్తుందో, యజమానికీ అదే రేటు వర్తిస్తుంది. అందువల్ల మీరు నిర్మాణదారును సంప్రదించి.. ఆయనకు ఎంత జీఎస్‌టీ రేటు వర్తిస్తుందో తెలుసుకుని అప్పుడు నిర్ణయం తీసుకోండి.

? మేం మా స్థిరాస్తిని వాణిజ్య కార్యకలాపాల నిమిత్తం అద్దెకు ఇచ్చాం. నెలకు రూ.4 లక్షల వరకు అద్దె వస్తుంది. అయితే అద్దెకు తీసుకున్న వ్యక్తి అద్దెపై జీఎస్‌టీ చెల్లించేందుకు నిరాకరిస్తున్నారు. ఇప్పుడు మేం ఏం చేయాలి

– కుమారస్వామి కన్‌స్ట్రక్షన్స్

వాణిజ్య కార్యకలపాలకు అద్దెకు ఇస్తే, అద్దెపై 18 శాతం జీఎస్‌టీ వర్తిస్తుంది. జీఎస్‌టీ చట్టంలోని నిబంధనల ప్రకారం.. అద్దెకు తీసుకున్న వ్యక్తి అద్దెతో కలిసి ఈ జీఎస్‌టీ చెల్లించాల్సి ఉంటుంది. అయితే యజమాని, అద్దెకున్న వ్యక్తి మధ్య ముందుగా కుదుర్చుకున్న ఒప్పందంపై కూడా ఇది ఆధారపడి ఉంటుంది. అందువల్ల లీజ్ డీడ్ లేదా రెంటల్ అగ్రిమెంటును ఒకసారి పరిశీలించండి. అందులో అద్దె పన్నుతో కలిపి అని ఉంటే.. అద్దెకున్న వ్యక్తి నిర్ణయం సరైనదే. ఒకవేళ అద్దె పన్నుతో కలిపి లేకుండా ఉంటే.. న్యాయవాది సలహా తీసుకుని అప్పుడు మీరు నిర్ణయం తీసుకోండి.

? మేం హైదరాబాద్‌లో గేటెడ్ కమ్యూనిటీలో నివసిస్తున్నాం. ఇందులో యోగా కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. యోగా రుసుము కింద నెలకు రూ.500 వసూలు చేస్తున్నారు. దీనిపై 18 శాతం జీఎస్‌టీ కలిపి రూ.590 మేం చెల్లిస్తున్నాం. ఈ వివరాలు రశీదులో కూడా ఉంటున్నాయి. యోగా శిక్షణకు జీఎస్‌టీ వర్తిస్తుందా? ఒకవేళ వర్తిస్తే ఎంత రేటు ప్రకారం చెల్లించాలో తెలియజేయగలరు?

–కె.రాఘవరావు

మీ కమ్యూనిటీ, ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 12ఏఏ కింద రిజిస్టర్ అయి ఉంటే.. వాళ్లు అందించే యోగా సేవలకు జీఎస్‌టీ నుంచి మినహాయింపు ఉంటుంది. ఒకవేళ రిజిస్టర్ కాకుంటే 18% చొప్పున జీఎస్‌టీ చెల్లించాల్సి ఉంటుంది.

మరిన్ని ప్రశ్నలు-సమాధానాలు www.eenadu.net బిజినెస్ విభాగంలో చూడగలరు

మీ సందేహాలు పంపండి

జీఎస్‌టీకి సంబంధించి మీ సందేహాలు మాకు పంపించండి.. మీ సందేహాలు ఎలాంటివైనా సరే అవి క్లుప్తంగాను, సరళంగాను ఉండాలి.. మా చిరునామా

eenadubusinessdesk@gmail.com; businessdesk@eenadu.net

జీఎంఆర్ ఇన్‌ఫ్రా నష్టం రూ.335 కోట్లు

ఈనాడు, హైదరాబాద్: మౌలిక సదుపాయాల రంగంలో కార్యకలాపాలు సాగిస్తున్న జీఎంఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏకీకృత ఖాతాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి రూ.335 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో నికర నష్టం రూ.238 కోట్లు ఉండగా, తాజాగా నష్టాలు పెరిగినట్లు స్పష్టమవుతోంది. అదే సమయంలో స్థూల ఆదాయం మాత్రం స్వల్పంగా పెరిగింది. ప్రస్తుత మొదటి త్రైమాసికంలో రూ.1992 కోట్ల స్థూల ఆదాయాన్ని ఈ సంస్థ నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో స్థూల ఆదాయం రూ.1738 కోట్లు ఉంది.

కొన్ని పరిణామాలు: జీఎంఆర్ ఇన్‌ఫ్రా అనుబంధ సంస్థ అయిన జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ లిమిటెడ్‌లో రూ.8000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిన ట్రిల్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, ఎస్ఎస్‌జీ కేపిటల్ మేనేజ్‌మెంట్, జీఐసీ అనుబంధ సంస్థతో పెట్టుబడి ఒప్పందం కుదుర్చుకున్నట్లు యాజమాన్యం వెల్లడించింది.

- దిల్లీ విమానాశ్రయం నుంచి 50 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని అద్దెకు తీసుకున్న భారతీ రియాల్టీ లిమిటెడ్ దానిపై అద్దె చెల్లించటం ప్రారంభించింది. 2036 వరకూ ఏటా రూ.363.5 కోట్ల అద్దె లభిస్తుందని జీఎంఆర్ ఇన్‌ఫ్రా పేర్కొంది.
- ఖాయిలా పడిన చత్తీస్‌గఢ్ విద్యుత్తు ప్లాంటు, రాజమండ్రి విద్యుత్తు ప్లాంటులకు రుణ పరిష్కార ప్రణాళిక సాధించినట్లు వివరించింది.

సువెన్ లైఫ్ సైన్సెస్ లాభం రూ.57 కోట్లు

ఈనాడు, హైదరాబాద్: బయోఫార్మాస్యూటికల్ కంపెనీ అయిన సువెన్ లైఫ్‌సైన్సెస్ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి రూ.202 కోట్ల ఆదాయాన్ని, రూ.57 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ.199.8 కోట్లు, నికరలాభం రూ.38.8 కోట్లు ఉన్నాయి. దీంతో పోల్చితే ఈసారి నికరలాభం 47.38 శాతం పెరిగినట్లు అవుతోంది. ఆదాయం మాత్రం స్థిరంగా ఉంది. పరిశోధన- అభివృద్ధి కార్యకలాపాలపై ఈ మొదటి త్రైమాసికంలో రూ.131 కోట్లు (ఆదాయంలో 6.49 శాతం) ఖర్చు చేసినట్లు కంపెనీ పేర్కొంది.

దివాలా చట్ట పరిధిలోని విలీనాలకు నేరుగా సీసీఐ ఆమోదం

- అత్యున్నత స్థాయి కమిటీ ప్రతిపాదన
- కాంపిటీషన్ కమిషన్ చట్టంలో సవరణలకు సిఫారసు

దిల్లీ: కాంపిటీషన్ కమిషన్ చట్టంలో విస్తృత మార్పులను అత్యున్నత స్థాయి కమిటీ సూచించింది. దివాలా చట్ట పరిధిలో సంస్థల విలీనాలు, కొనుగోళ్లకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నేరుగా (గ్రీన్ ఛానల్) ఆమోదం తెలిపేలా సిఫారసు చేసింది. కాంపిటీషన్ చట్ట పరిధిలో ఒక నిర్దిష్ట పరిమితికి మించిన విలీనాలు/కొనుగోళ్లకు సీసీఐ అనుమతి తప్పనిసరి. ఈ చట్టంలోని నియంత్రణ నిబంధనల్ని (రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్) సమీక్షించాల్సిందిగా కార్పొరేట్ వ్యవహారాల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ నేతృత్వంలో ప్రభుత్వం ఒక అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. చట్టాన్ని సమీక్షించిన కమిటీ పలు మార్పుల్ని సూచించింది. సీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా గ్రీన్ ఛానల్ కింద నోటిఫికేషన్‌కు అర్హత ఉందో లేదో ఇరు పార్టీలు స్వీయ మదింపు చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. సీసీఐతో సంప్రదించి ప్రభుత్వం పూర్తిస్థాయి అర్హత ప్రమాణాలను రూపొందించే అవకాశం ఉంది. గ్రీన్ ఛానల్ మార్గం ద్వారా ఎక్కువ కేసుల్లో ఆమోదం లభిస్తుంది. దివాలా చట్టం (ఐబీసీ) కింద దివాలా పరిష్కార ప్రక్రియ నుంచి వచ్చే విలీనాలు, కొనుగోళ్లకు గ్రీన్ ఛానల్ మార్గానికి అర్హత ఉంటుందని నివేదిక పేర్కొంది. విలీనాలు/కొనుగోళ్లకు సంబంధించిన అప్పీళ్లను వినేందుకు జాతీయ కంపెనీ లా అప్పిలేట్ ట్రైబ్యునల్‌లో (ఎన్‌సీఎల్‌ఏటీ) ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయాలని కూడా సిఫారసు చేసింది. ఛైర్మన్, ఆరుగురు శాశ్వత, ఆరుగురు తాత్కాలిక సభ్యులతో పాలక మండలిని నియమించాలని ప్రతిపాదించింది. ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఇంజేటి శ్రీనివాస్ నివేదికను బుధవారం అందచేశారు.

చాంపియన్స్

18 ఏళ్ల తర్వాత స్వర్ణం

మెరిసిన దీపక్

ప్రపంచ జూనియర్ రెజ్లింగ్‌లో భారత్‌కు పసిడి

తల్లిన్ (ఈస్తోనియా): జూనియర్ ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత కుర్రాడు దీపక్ పునియా సరికొత్త చరిత్ర సృష్టించాడు. భారత 18 ఏళ్ల పసిడి కరవుకు తెరదించాడు. అద్భుత ప్రదర్శనతో సత్తాచాటిన అతను 86 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో పసిడితో మెరిశాడు. బుధవారం హోరాహోరీగా సాగిన ఫైనల్లో దీపక్.. రష్యా రెజ్లర్ అలిక్ షెజుకోవ్‌పై విజయం సాధించాడు. తుదిపోరు ముగిసే సరికి స్కోరు 2-2తో సమమైంది. చివరి పాయింట్ సాధించిన దీపక్‌ను రిఫరీలు విజేతగా ప్రకటించారు. గతేడాది ఈ ఛాంపియన్‌షిప్‌లో రతజం నెగ్గిన దీపక్.. ఈ సారి పట్టువదలకుండా ప్రయత్నించి బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. మరోవైపు విక్కీ చాహల్ (92 కేజీలు) కాంస్యం సొంతం చేసుకున్నాడు. జూనియర్ రెజ్లింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో చివరి సారిగా 2001లో భారత రెజ్లర్లు రమేశ్ కుమార్ (69 కేజీలు), పల్విందర్ సింగ్ (130 కేజీలు) పసిడి పతకాలు నెగ్గారు.

వర్షం అంతరాయం కలిగించిన మూడో వన్డేలో భారత్‌కు వెస్టిండీస్ గట్టి సవాల్ విసిరింది. వాన వల్ల ఇన్నింగ్స్‌ను 35 ఓవర్లకు కుదించగా.. గేల్ వీర విధ్వంసంతో మొదట విండీస్ 7 వికెట్లకు 240 పరుగులు చేసింది. డకవర్త్ లూయిస్ పద్ధతిలో లక్ష్యాన్ని 255 పరుగులకు సవరించగా.. భారత్ పోరాడుతోంది.

భారత్ లక్ష్యం 255

ఛేదనలో 17 ఓవర్లలో 111/3

పోర్ట్ ఆఫ్ స్పెయిన్

మూడో వన్డే ఆసక్తికరంగా సాగుతోంది. బుధవారం 255 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ కడపటి వార్తలందేసరికి 17 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. కోహ్లి (44), శ్రేయస్ అయ్యర్ (12) క్రీజులో ఉన్నారు. ధావన్ (36), రోహిత్ శర్మ (10), పంత్ (0) ఔటయ్యారు. ఓపెనర్లు క్రిస్ గేల్ (72; 41 బంతుల్లో 8×4, 5×6), లూయిస్ (43; 29 బంతుల్లో 5×4, 3×6) మెరవడంతో మొదట విండీస్ 35 ఓవర్లలో 7 వికెట్లకు 240 పరుగులు సాధించింది.

గేల్ మోత..

వెస్టిండీస్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. ఓపెనర్లు ఆరంభంలో జాగ్రత్తగా ఆడారు. తొలి నాలుగు ఓవర్లలో స్కోరు 13 పరుగులే. కానీ ఐదో ఓవర్ నుంచి మోత మొదలైంది. మొదట బ్యాట్ ఝుళిపించింది లూయిస్. భువనేశ్వర్ వేసిన ఇన్నింగ్స్ ఐదో ఓవర్లో అతడు రెండు ఫోర్లు, ఓ భారీ సిక్స్ కొట్టాడు. ఆ తర్వాత గేల్ గేర్ మార్చాడు. తన తొలి 16 బంతుల్లో 10 పరుగులే చేసిన అతడు.. షమి ఓవర్లో ఓ సిక్స్ మూడు ఫోర్లు దంచాడు. అదే జోరు కొనసాగించాడు. గేల్, లూయిస్ ధాటికి ఖలీల్ తన తొలి రెండు ఓవర్లలో 33 పరుగులు సమర్పించుకున్నాడు. గేల్ కేవలం 30 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసుకోగా.. విండీస్ 10 ఓవర్లలో 114/0తో అత్యంత బలమైన స్థితిలో నిలిచింది. 11వ ఓవర్లో లూయిస్‌ను చాహల్ ఔట్ చేయడంతో ఎట్టకేలకు తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. భారత్ ఊపిరి పీల్చుకుంది. తర్వాతి ఓవర్లోనే గేల్‌ను ఖలీల్ వెనక్కి పంపాడు. ఆ తర్వాత పరుగుల వేగం తగ్గింది. అయితే హోప్ (24), హెట్‌మయర్ (25)మరో వికెట్ పడనివ్వలేదు. చాహల్, కేదార్ జాదవ్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. వర్షంతో 22 ఓవర్ల వద్ద ఆట చాలా సేపు నిలిచిపోయింది. అప్పటికి స్కోరు 158/2. వర్షం తగ్గాక ఇన్నింగ్స్‌ను 35 ఓవర్లకు కుదించారు. హోప్, హెట్‌మయర్ వెంటవెంటనే ఔటైనా.. పూరన్ (30; 16 బంతుల్లో 1×4, 3×6) మెరవడంతో విండీస్ 7 వికెట్లకు 240 పరుగులు చేసింది.

సంక్షిప్త స్కోర్లు

వెస్టిండీస్ ఇన్నింగ్స్: 240/7 (72, లూయిస్ 43, హోప్ 24, హెట్‌మయర్ 25, పూరన్ 30, హోల్డర్ 14, బ్రాత్‌వైట్ 16; ఖలీల్ 3/68, షమి 2/50)

భారత్ ఇన్నింగ్స్: 17 ఓవర్లలో 111/3

ఓ పోరాట యోధుడు.. ఓ విధ్వంసకారుడు.. ఒంటిచేత్తో జట్టుకు విజయాలు అందించగల వీరుడు.. భయంకరమైన బౌలింగ్ లైనప్‌ను కూడా చీల్చిచెండాడే ధీరుడు.. అందరితో కలిసిపోయి సరదాలు పంచే ఓ మంచి మిత్రుడు.. వెస్టిండీస్ దిగ్గజ ఓపెనర్ క్రిస్ గేల్ గురించి ఇలా ఎంత చెప్పినా తక్కువే. మైదానంలో ఆటతో.. పాటతో.. చిందులతో.. ప్రపంచ క్రికెట్ అభిమానులను అలరిస్తాడు. బంతులేయాలంటే బౌలర్లకు వణుకు పుట్టేలా.. బౌండరీలు దాటుతున్న బంతిని చూస్తూ ఫీల్డర్లకు విసుగు వచ్చేలా.. విధ్వంసకాండ సాగిస్తాడు. బ్యాట్‌ను ఆయుధంగా మలచి.. రికార్డుల దుమ్ము దులిపి, క్రికెట్‌తో పెనవేసుకున్న ప్రతి హృదయాన్ని గెలిచి, ఆటకు కొత్త రూపు తెచ్చిన అతని వన్డే కెరీర్ ముగిసినట్లే!

జి'గేల్' రాజా

ఈనాడు క్రీడావిభాగం

20 ఏళ్ల సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్. వెస్టిండీస్ తరపున అత్యధిక వన్డేలు (301) ఆడడంతో పాటు ఆ ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు (10,480) చేసిన క్రికెటర్‌గా రికార్డు. విండీస్ క్రికెట్‌ను, క్రిస్ గేల్‌ను వేరు చూసి చూడలేం. ఆ దేశం పేరు చెప్పగానే ఈ తరానికి ముందుగా గుర్తొచ్చే పేరు అతనిదే. మ్యాచ్‌లో అతను ఉంటే.. ప్రత్యర్థి బౌలర్లను భయపెడుతూ బ్యాట్‌తో శివాలెత్తుతుంటే.. చూసే అభిమానులకు కిక్కే కిక్కు! అతను కసి తీరా బంతిని బాదుతుంటే.. బంతిని స్టాండ్స్‌లోకి పంపిస్తుంటే అభిమాని మనసు ఆనందంతో గంతులేస్తుంది. విండీస్ మ్యాచ్ కదా.. ఎందుకు చూడాలి? అనుకునే వాళ్లు ఉండరు అంటే అతిశయోక్తి కాదు. దేశాలు దాటి అభిమానులను సంపాదించుకున్న ఘనత అతని సొంతం.

బాదుడే... బాదుడు

ఓపికగా గంటల పాటు క్రీజులో కుదురుగా ఉండడం గేల్‌కు తెలీని విషయం. డిఫెన్స్ ఆడుతూ సమయం వృథా చేయడం అతనికి నచ్చదు. క్రీజులో అడుగుపెట్టినప్పటి నుంచి ఒకటే లక్ష్యం.. బంతిని బాదడమే. బౌలర్లు శత్రువులన్నట్లు.. దూసుకొచ్చే బంతుల్ని తరిమికొట్టడమే ధ్యేయమన్నట్లు అతని బ్యాటింగ్ తీరు సాగుతుంది. ఆ లక్షణమే వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన అతి కొద్దిమంది క్రికెటర్లలో ఒకడిగా అతణ్ని నిలిపింది. ఇప్పటి వరకు పురుషుల క్రికెట్లో గేల్‌తో కలిపి మొత్తం ఆరుగురు (సచిన్, రోహిత్, గప్తిల్, సెహ్వాగ్, ఫకర్ జమాన్) వన్డేల్లో ద్విశతకాలు చేశారు. 2015 ప్రపంచకప్ గ్రూప్ మ్యాచ్‌లో జింబాబ్వేపై గేల్ రెచ్చిపోయాడు. అతని విధ్వంసం మామూలు స్థాయిలో సాగలేదు. బ్యాట్ బద్దలయ్యేలా.. బంతి భయపడేలా.. బౌండరీలు చిన్నబోయేలా అతని జోరు సాగింది. 135 బంతుల్లోనే ద్విశతకం అందుకున్న అతను అత్యంత వేగంగా డబుల్ సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు నమోదు చేశాడు. ఆ మ్యాచ్‌లో ఏకంగా 16 సిక్సర్లు బాదాడు. మొత్తం 147 బంతుల్లో 215 పరుగులు చేశాడు. అతడి నిర్దాక్షిణ్య విధ్వంసానికి ఆ ఇన్నింగ్స్ ఓ మచ్చుతునక మాత్రమే.. 2006 ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై అజేయంగా చేసిన 133 పరుగులు, 2004 నాట్‌వెస్ట్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో 132 పరుగుల అజేయ ఇన్నింగ్స్.. ఇలా చెప్పుకుంటే అతడు మెరుపు ఇన్నింగ్స్‌లు చాలానే.

ఆ కిక్కే వేరు

"ఈ రోజు విండీస్ మ్యాచ్ ఉందిరా!" అని ఎవరైనా చెప్పగానే.. "విండీస్ ఆడుతుందా.. అయితే గేల్ ఉన్నాడా?" అని అవతలి నుంచే వచ్చే ప్రశ్న మనం ఎన్నోసార్లు విని ఉంటాం. 'యూనివర్స్ బాస్' అంటూ తనకు తానే ప్రకటించుకున్నా.. ఆ పేరుకు అతను అతికినట్లు సరిపోతాడనేది సత్యం. అతని కోసమే మ్యాచ్‌లు చూసే అభిమానులకు లెక్కేలేదు. విండీస్ ఆట తీరు నానాటికీ తీసికట్టుగా తయారవుతున్నా కేవలం గేల్ గురించే ఆ జట్టు ఆడే మ్యాచ్‌లు చూస్తున్నారంటే వింతేం కాదు. తనదైన బ్యాటింగ్ శైలితో మెరుపులు మెరిపిస్తాడు. మైదానంలో చిందులు వేస్తూ అభిమానులను ఆనందపరుస్తాడు. సహచర, ప్రత్యర్థి ఆటగాళ్లతో సరదాగా ఉంటూ నవ్వులు చిందిస్తాడు. పరుగులు చేసినా.. చేయకపోయినా.. అతను మైదానంలో అడుగు పెడితే ఆ మాజాయే వేరు. ప్రేక్షకులకు పూర్తి స్థాయి వినోదాన్ని అందించి మరీ అలరిస్తాడు. తన ఉనికితోటే అందరినీ కట్టిపడేస్తాడు. అందుకే అతను కేవలం క్రికెటర్ కాదు.. అంతకుమించి పూర్తి స్థాయిలో వినోదాన్ని పంచే ఎంటర్‌టైనర్.

301 ఓకే గడ!

ఆట రెండు ఓవర్లు సాగిందో లేదో.. ఎప్పటిలాగే అభిమానులను విసిగిస్తూ వర్షం వచ్చేసింది. కాస్త విరామం తర్వాత మళ్లీ ఆట మొదలైంది. మళ్లీ 22 ఓవర్ల తర్వాతా ముంచెత్తింది. ఆ మధ్య కాలమంతా వరుణుడు ఆగాడనుకుంటే పొరపాటే. గేల్ రూపంలోనూ కాసేపు ప్రతాపం కొనసాగించాడు. బౌలర్లపై నిర్దయగా విరుచుకుపడి పరుగుల వర్షం కురిపించాడు. స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు.

యూనివర్స్ బాస్‌లో అదే ప్రశాంతత.. ఆటలో అదే పదును. కానీ నమ్మడానికి ఎవరూ ఇష్టపడని వాస్తవమేంటంటే.. ఆ విధ్వంసకారుడికి బహుశా అదే ఆఖరి వన్డే ఇన్నింగ్స్. అంతవరకు అతడు అధికారికంగా ప్రకటించలేదు.. కానీ ఖలీల్ బౌలింగ్‌లో ఔటై వెనుదిరుగుతుంటే అందరికీ అర్థమైపోయింది అదే అతడి ఆఖరి మ్యాచ్ అని. భారత ఆటగాళ్లంతా అతణ్ని అభినందించారు. కోహ్లీతో కలిసి తనదైన శైలిలో ఎ స్టెప్పు వేసిన గేల్.. మైదానాన్ని వీడుతూ హెల్మెట్లో బ్యాట్‌ను పెట్టి పైకెత్తి అభిమానులకు అభివాదం చేశాడు.

నిజానికి గేల్ ముందే సూచన ప్రాయంగా తన ఉద్దేశాన్ని చెప్పాడు. తన వన్డే కెరీర్‌కు డిక్లరేషన్ అన్నట్లుగా.. తన 301 వన్డేలో 301 నంబర్ జెర్సీని వేసుకుని బరిలోకి దిగాడు. చివరగా తనదైన శైలిలో ఓ మెరుపు ఇన్నింగ్స్‌తో సగర్వంగా నిష్క్రమించాడు.

వన్డే కెరీర్

మ్యాచ్‌లు	పరుగులు	అ.స్కోరు	సగటు	100
301	10480	215	37.83	25

తొలి రోజు వర్షార్పణం

యాషెస్ రెండో టెస్టు

లండన్: ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య యాషెస్ రెండో టెస్టు తొలి రోజు ఆట వర్షం కారణంగా తుడిచిపెట్టుకుపోయింది. బుధవారం ఒక్క బంతి కూడా పడలేదు. అసలు టాసే వేయలేదు. ఈ మ్యాచ్‌తో ఇంగ్లాండ్ టెస్ట్ క్యాప్ అందుకున్న జోఫ్రా ఆర్చర్‌కు వర్షం వల్ల ఇంకా ఆడే అవకాశం రాలేదు. తొలి టెస్టు ఆసీస్ 251 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్‌లో ఆసీస్ యాషెస్ సిరీస్ గెలిచి 18 సంవత్సరాలైంది.

అఖిల తిప్పేశాడు

న్యూజిలాండ్ 203/5

గాలె: శ్రీలంక, న్యూజిలాండ్ తొలి టెస్టుకు సిసలైన ఆరంభం లభించింది.. బంతితో లంక స్పిన్నర్ అఖిల ధనంజయ (5/57) మాయ చేస్తే.. పట్టుదలగా ఆడిన కివీస్ బ్యాట్స్‌మన్ రాస్ టేలర్ (86 బ్యాటింగ్; 131 బంతుల్లో 6×4) అర్ధశతకంతో మెరిసి జట్టును నిలబెట్టాడు. మొత్తానికి తొలి రోజు ఆట మలుపులు తిరుగుతూ.. ఉత్కంఠ రేపుతూ సాగింది. ఓ దశలో 71 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడినట్లు కనిపించిన జట్టును టేలర్ ఆదుకున్నాడు. బుధవారం, తొలి రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 68 ఓవర్లలో 203/5తో నిలిచింది. వర్షం కారణంగా ఆటను 22 ఓవర్ల ముందుగానే నిలిపేశారు. కివీస్ ఓపెనర్లు జీత్ రావల్ (33), టామ్ లాథమ్ (30) కుదురుకుంటున్న దశలో ఆఫ్ స్పిన్నర్ ధనంజయ ఆ జట్టును గట్టి దెబ్బ తీశాడు. ఒకే ఓవర్లో లాథమ్, కెప్టెన్ కేన్ విలియమ్సన్ (0)లను పెవిలియన్ చేర్చాడు. రావల్‌ను కూడా తన బుట్టలో వేసుకోవడంతో కివీస్ 71/3తో లంచ్‌కు వెళ్లింది. నికోలస్ (42)తో కలిసి వికెట్ల పతనాన్ని అడ్డుకున్న టేలర్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే బాధ్యతను భుజాలకెత్తుకున్నాడు. విజృంభించిన ధనంజయ.. నికోలస్‌ను ఎల్బీగా వెనక్కిపంపాడు. తన తర్వాతి ఓవర్లోనే వాట్లింగ్ (1)నూ బలితీసుకున్నాడు. తొలి రోజు వికెట్లన్నీ అతడి ఖాతాలోనే చేరాయి.

ఐటా విజ్ఞప్తిని తోసిపుచ్చిన ఐటీఎఫ్

దిల్లీ: పాకిస్థాన్‌తో జరగాల్సిన డేవిస్ కప్ పోరును వాయిదా వేయాలని లేదంటే తటస్థ వేదికలో నిర్వహించాలన్న అఖిల భారత టెన్నిస్ సంఘం (ఐటా) విజ్ఞప్తిని అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) తోసిపుచ్చింది. సెప్టెంబరు 14, 15 తేదీల్లో ఇస్లామాబాద్‌లో జరగాల్సిన ఆసియా ఓసియానియా జోన్-1 డేవిస్ పోరు తేదీలను, వేదికను మార్చేందుకు నిరాకరించింది. ఈమేరకు ఐటాకు ఐటీఎఫ్ సమాచారం అందించింది. అంతకుముందు ఐటీఎఫ్‌కు ఐటా మెయిల్ రాసింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోరును వాయిదా వేయడం లేదా తటస్థ వేదికపై నిర్వహించే అంశాన్ని సుమోటాగా స్వీకరించాలంటూ ఐటా పేర్కొంది. ఐటీఎఫ్ నుంచి ప్రతికూల సమాధానం రావడంతో భవిష్యత్ కార్యాచరణపై ఐటా దృష్టిసారించింది. "మ్యాచ్‌ల తేదీలు, వేదికను మార్చమని ఐటీఎఫ్ స్పష్టం చేసింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల్ని వారు అర్థం చేసుకోవట్లేదు" అని ఐటా కార్యదర్శి హిరణ్మయి ఛటర్జీ తెలిపాడు.

హరియాణా హ్యాట్రిక్

అహ్మదాబాద్

యూపీ యోధపై విజయం

ప్రొ కబడ్డీ లీగ్ ఏడో సీజన్‌లో హరియాణా స్టీలర్స్ వరుస విజయాలతో దూసుకెళ్తోంది. బుధవారం హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో ఆ జట్టు 36-33 తేడాతో యూపీ యోధను ఓడించి హ్యాట్రిక్ విజయాల్ని నమోదు చేసింది. రైడింగ్‌లో వికాస్ కండోలా (12), ట్యాక్లింగ్‌లో సునీల్ (6) రాణించి హరియాణాను విజయ తీరాలకు చేర్చారు. యూపీ జట్టులో రైడర్లు శ్రీకాంత్ జాదవ్ (9), మోను గోయత్ (5) పోరాటం వృథా అయింది. వికాస్ ఆరంభం నుంచే చెలరేగడంతో 11వ నిమిషంలో ప్రత్యర్థిని ఆలౌట్ చేసిన హరియాణా 11-7 ఆధిక్యం సంపాదించింది. అదే జోరు కొనసాగించిన ఆ జట్టు తొలి అర్ధభాగాన్ని 12-16తో ముగించింది. విరామం తర్వాత యూపీ పుంజుకోవడంతో పోరు ఉత్కంఠభరితంగా సాగింది. రెండు జట్ల ఆటగాళ్లు పాయింట్ల కోసం తీవ్రంగా పోరాడారు. ఓ దశలో స్కోరు 17-17తో సమమైంది. అదే తీవ్రత కొనసాగించిన యూపీ.. హరియాణాను ఆలౌట్ చేసి 21-19తో ఆధిక్యం సాధించింది. చివరి నిమిషంలో యూపీని ఆలౌట్ చేసిన హరియాణా తిరిగి ఆధిక్యం సాధించి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. మరో మ్యాచ్‌లో బంగాల్ వారియర్స్ 28-26తో గుజరాత్ ఫార్చ్యూన్‌జెయింట్స్‌పై గెలిచింది. బంగాల్ తరపున ప్రపంజన్ (8), మహమ్మద నబీ బక్ష్ (5), మణిందర్ సింగ్ (5) మెరిశారు. గుజరాత్ జట్టులో సోను (8), సచిన్ (6), సునీల్ కుమార్ (6) ఆకట్టుకున్నారు.

ప్రొ కబడ్డీలో ఈనాడు జైపుర్ పింక్‌పాంథర్స్ × పుణెరి పల్టాన్ (రా.7:30 నుంచి)

జెండా పండగకు సిద్ధమైన కశ్మీరం

- నేడు శ్రీనగర్‌లో పెద్ద ఎత్తున వేడుక
- అధికరణం 370 రద్దు తర్వాత తొలి భారీ కార్యక్రమం
- త్రివర్ణ పతాకం ఎగరవేయనున్న గవర్నర్ సత్యపాల్ మాలిక్

ఈనాడు, దిల్లీ: అధికరణం 370ని తొలగించి జమ్మూ-కశ్మీర్ రాష్ట్రాన్ని కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజిస్తూ నిర్ణయం తీసుకున్న తర్వాత జరుగుతున్న తొలి స్వాతంత్ర్య దినోత్సవానికి భారీ ఏర్పాట్లు చేశారు. శ్రీనగర్‌తోపాటు జిల్లాల్లో జెండా పండగకు రంగం సిద్ధమైంది. అన్ని పంచాయతీల్లో సర్పంచులు పతాకాన్ని ఎగరేసేలా ఆదేశాలు జారీ చేయాలని డిప్యూటీ కమిషనర్లను గవర్నర్ మాలిక్ ఆదేశించారు. షేర్-ఇ-కశ్మీర్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో గవర్నర్ మాలిక్ జాతీయపతాకాన్ని ఎగరవేస్తారు. జమ్మూలో గవర్నర్ సలహాదారు, మాజీ ఐపీఎస్ అధికారి విజయ్‌కుమార్ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. మూడు ప్రాంతాల కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసుల ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేశారు. గవర్నర్ ప్రతి కార్యక్రమంలోనూ బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ ధరించి పాల్గొనను న్నారు. ఆయన కోసమే 200 మందితో ప్రత్యేక భద్రతాదళాన్ని ఏర్పాటుచేశారు. ప్రస్తుతానికి జమ్మూ-కశ్మీర్ వ్యాప్తంగా పరిస్థితులు నియంత్రణలో ఉన్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి, రాష్ట్ర ప్రణాళిక, అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి రోహిత్ కన్సాల్ తెలిపారు. శ్రీనగర్‌లోని పలుప్రాంతాలతోపాటు, ఇతర జిల్లాల్లో స్థానికంగా కొన్ని సంఘటనలు చోటు చేసుకున్నాయని, వాటిని స్థానికంగానే నియంత్రిస్తున్నామని రాష్ట్ర శాంతిభద్రతల వ్యవహారాల అదనపు డీజీ మునీర్‌ఖాన్ చెప్పారు. పెల్లెట్ గాయాలు తగిలిన కొందరికి వెంటనే చికిత్స అందించి ఇంటికి పంపేశామన్నారు. జమ్మూ డివిజన్‌లో ఆంక్షలు పూర్తిగా ఎత్తేసినా.. కశ్మీర్ ప్రాంతంలో కొనసాగుతున్నాయి. 2009 సివిల్స్‌లో అగ్రస్థానంలో నిలిచి.. ఐఏఎస్ ఉద్యోగాన్ని వదులుకుని పార్టీ స్థాపించిన కశ్మీరీ నేత షాఫైజల్‌ను పోలీసులు దిల్లీ విమానాశ్రయంలో అడ్డుకున్నారు. ఆయన విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా అదుపులోకి తీసుకొని కశ్మీర్‌కు పంపి గృహనిర్బంధం చేశారు.

ఎప్పుడు రావాలి: రాహుల్

జమ్మూ-కశ్మీర్ పర్యటనకు ఎప్పుడు రావాలని గవర్నర్ మాలిక్‌ను రాహుల్‌గాంధీ అడిగారు. ఎలాంటి షరతుల్లే కుండా వస్తానని, ఎప్పుడు రావాలని ట్వీట్ చేశారు. రాహుల్ ట్వీట్‌పై గవర్నర్ మాలిక్ స్పందిస్తూ.. ప్రస్తుతం రాష్ట్ర అధికార యంత్రాంగం స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లలో నిమగ్నమై ఉందని, సరైన సమయంలో అధికారులే సంప్రదిస్తారని పేర్కొన్నారు.

లాల్‌చౌక్‌లో జెండా ఎగరేస్తారా?

ఈనాడు, దిల్లీ: ప్రతిసారీ స్వాతంత్ర్య దినోత్సవాల వేళ.. శ్రీనగర్‌లోని లాల్‌చౌక్ ఉద్రిక్త పరిస్థితులకు వేదికగా మారుతుంది. అక్కడ ఎలాగైనా జెండా ఎగరేయాలని భాజపా నేతలు ప్రయత్నించడం, అధికారులు అడ్డుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతుంటుంది. ఈసారి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అక్కడ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని కొన్ని మాధ్యమాల్లో వార్తలు రావడంతో వేడి రాజుకొంది. ఆ వార్తలను రాష్ట్ర గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఖండించడంతో అది చల్లారింది. "అదో వదంతి. హోంమంత్రికి అలాంటి ఆలోచనలేమీ లేవు. లాల్‌చౌక్ లాల్‌ఖిల్లా కాదు. శ్రీనగర్‌లో దానికో గుర్తింపు ఉంది. అంతమాత్రాన అక్కడ జెండా ఎగరేసి రాజకీయ ప్రకటనలు చేయలేం" అని మాలిక్ స్పష్టం చేయడంతో ఇప్పుడెవ్వరూ మాట్లాడటం లేదు. అయితే.. అక్కడ జాతీయ పతాకం ఆవిష్కరించేందుకు దేశం నలుమూలల నుంచి 35 మంది యువకులు తరలి వెళ్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం అక్కడున్న ఆంక్షలను దాటుకొని జెండా ఎగరేయడం అంత సులువేమీ కాదని తెలుస్తోంది.

సిక్కింలో ఎస్‌డీఎఫ్‌కి ఎదురుదెబ్బ

- ఆ పార్టీ ఎమ్మెల్యేల్లో 10 మంది భాజపా గూటికి..
- మరో ఇద్దరు అధికార ఎస్‌కేఎంలో చేరిక
- ఒంటరైన మాజీ సీఎం పవన్‌కుమార్ చామ్లింగ్

గ్యాంగ్‌టక్: సిక్కిం రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. రాష్ట్ర శాసనసభలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్(ఎస్‌డీఎఫ్)కి గత రెండురోజుల్లో వరసగా గట్టి ఎదురు దెబ్బలు తగిలాయి. ఆ పార్టీకి ఉన్న మొత్తం 13 మంది శాసనసభ్యుల్లో పది మంది మంగళవారం భాజపా తీర్థం పుచ్చుకోగా మరో ఇద్దరు ఎమ్మెల్యేలు బుధవారం అధికారపక్షమైన సిక్కిం క్రాంతికారీ మోర్చా (ఎస్‌కేఎం)లో చేరిపోయారు. దీంతో ఎస్‌డీఎఫ్ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి పవన్‌కుమార్ చామ్లింగ్ ఒక్కరే ఇప్పుడు శాసనసభలో ఆ పార్టీకి మిగిలారు. పవన్‌కుమార్ చామ్లింగ్ 25ఏళ్ల పాటు సిక్కింకు ముఖ్యమంత్రిగా ఉన్నారు. శాసనసభకు ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికల్లో ఎస్‌డీఎఫ్ అధికారాన్ని కోల్పోయింది. భాజపా ఒక్క స్థానాన్నీ గెలుచుకోలేకపోయింది. తాజాగా పది మంది ఎమ్మెల్యేలు కాషాయ దళంలో చేరడంతో శాసనసభలో భాజపాకు ప్రధాన ప్రతిపక్ష హోదా లభించింది. ఎస్‌డీఎఫ్ నుంచి వచ్చిన ఇద్దరు ఎమ్మెల్యేలతో అధికార ఎస్‌కేఎం బలం 18కి పెరిగింది. మొత్తం 32 స్థానాలున్న సిక్కిం శాసనసభలో మూడు స్థానాలు ఖాళీగా ఉన్నాయి.

అభినందన్‌కు నేడు వీర్ చక్ర

- దాడిలో పాల్గొన్న అయిదుగురు పైలట్లకు వాయుసేవ పతకాలు
- శౌర్యపతకాల్లో అగ్రస్థానం సీఆర్‌పీఎఫ్‌దే

దిల్లీ: పాకిస్థాన్‌లోని బాలాకోట్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడి అనంతర ఘటనలో ధైర్య సాహసాలు ప్రదర్శించిన వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ (36)కు ప్రభుత్వం 'వీర్ చక్ర' పతకాన్ని బహూకరించనుంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం దీన్ని ప్రదానం చేయనుంది. ప్రభుత్వం ప్రకటించే అత్యున్నత పురస్కారాల్లో వీర్ చక్రది మూడో స్థానం కావడం గమనార్హం.

మహిళా ఫైటర్ కంట్రోలర్ మింటీ అగర్వాల్‌కూ...

బాలాకోట్ దాడిలో పాల్గొన్న పలువురు వైమానిక దళ పైలట్లకు కూడా పురస్కారాలు లభించాయి. ఫైటర్ కంట్రోలర్‌గా కీలక బాధ్యతలు వహించిన స్క్వాడ్రన్ లీడర్ మింటీ అగర్వాల్‌కు యుద్ధ సేవా మెడల్ లభించింది. మిరాజ్ యుద్ధ విమానాలు నడిపిన మరో అయిదుగురు యుద్ధ పైలట్లకు వాయుసేన పతకాలు బహూకరించనుంది. మొత్తంగా వైమానిక దళానికి 13 పతకాలు రాగా, అందులో అయిదు యుద్ధ సేవా, ఏడు వాయుసేన పతకాలు ఉన్నాయి. శాంతి సమయంలో ఇచ్చే అత్యున్నత సేవా పతకాల్లో రెండోదైన 'కీర్తి చక్ర'..రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన సప్పేర్ ప్రకాశ్ జాదవ్‌కు మరణాంతర పురస్కారంగా బహూకరించనుంది. సైన్యానికి 8 శౌర్య చక్ర పతకాలు, 98 సేనా పతకాలు లభించగా, నేవీకి ఒక శౌర్య చక్ర పతకం వచ్చింది. జమ్మూ-కశ్మీర్‌లో ఉగ్రవాదం, మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో తీవ్రవాదంపై పోరాడిన కేంద్ర భద్రతాదళాల యోధులకు అత్యధిక సంఖ్యలో శౌర్యపతకాలు లభించాయి. కేంద్ర సాయుధ పోలీసుదళాల అధికారులు, సిబ్బంది, రాష్ట్రాల పోలీసు అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్ర హోంశాఖ పతకాలు ప్రకటించింది. సీఆర్‌పీఎఫ్ సిబ్బందిలో ఒకరికి కీర్తిచక్ర, ఇద్దరికి శౌర్యచక్ర పతకాలు లభించాయి. సెప్టెంబరులో జమ్మూలో ముగ్గురు కరడుగట్టిన జైష్-ఎ-మొహ్మద్ ఉగ్రవాదులను హతమార్చిన హర్పాల్‌సింగ్‌కు కీర్తిచక్ర లభించింది. ఆయనతో పాటు కలిసి పోరాడిన కానిస్టేబుల్ జకీర్ హుస్సేన్‌కు శౌర్యచక్ర ప్రకటించారు. బారాముల్లాలో ఇద్దరు జైష్ ఉగ్రవాదులను చంపిన కానిస్టేబుల్ సజ్జే ద్యానేశ్వర్ శ్రీరామ్‌కూ శౌర్యచక్ర లభించింది. జమ్మూ-కశ్మీర్‌లో పనిచేసిన సిబ్బందికి 114 శౌర్యపతకాలు వచ్చాయి. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లోని సిబ్బందికి 62 రాగా, ఈశాన్యరాష్ట్రాల్లో చొరబాటు నిరోధక బృందాలకు 4 పతకాలు లభించాయి.

ఎవరికెన్ని పతకాలు

సీఆర్‌పీఎఫ్	72
జమ్మూ-కశ్మీర్ పోలీసులు	61
సీబీఐ అధికారులు	32
ఒడిశా పోలీసులు	23
ఛత్తీస్‌గఢ్ పోలీసులు	9
సరిహద్దు భద్రతాదళం	5
ఇండో-టిబెటన్ సరిహద్దు పోలీసు	5

ఏ పతకాలు ఎందరికి

రాష్ట్రపతి పోలీసు పతకాలు	89
పోలీసు పతకాలు	677
సేవాపతకాలు	56
హోంగార్డు, పౌరరక్షణ పతకాలు	44
కరెక్షనల్ సేవా పతకాలు	40

ముప్పన్నెల చెట్టు

దిల్లీలోని మోహన్‌గార్డెన్‌లోని ఓ పాఠశాలలో ఉన్న చెట్టు ఇది. స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో బుధవారం ఇలా జాతీయ పతాకంలోని రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారు

అయోధ్య రాముడి జన్మస్థానమన్నది విశ్వాసం

- సుప్రీంకోర్టులో విరాజ్‌మాన్ తరఫు న్యాయవాది వాదన

దిల్లీ: అయోధ్య శ్రీరాముడి జన్మస్థానమని, ప్రస్తుతం వివాదాస్పదమైన స్థలంలోని నిర్మాణంలోనే జన్మించాడన్నది హిందువుల ప్రగాఢ విశ్వాసమని రామ్‌లల్లా విరాజ్‌మాన్ సంస్థ తరఫు న్యాయవాది వైద్యనాథన్ బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనానికి తెలిపారు. శ్రీరాముడు అయోధ్యలోనే జన్మించాడని పురాణాలు చెబుతున్నాయని, కోర్టు ఇంతకు మించి హేతుబద్ధతను చూడాల్సిన అవసరం లేదన్నారు. 1608-11 సంవత్సరాల మధ్య ఆంగ్లేయ వ్యాపారి విలియం ఫిన్చ్ తన పర్యటనావిశేషాలను వివరిస్తూ రాసిన పుస్తకంలో అయోధ్యలో కోట ఉందని అక్కడ శ్రీరాముడు జన్మించినట్లు ప్రజలు విశ్వసిస్తారని రాశారని వివరించారు. ఈ సందర్భంగా ధర్మాసనం కలగజేసుకొని బాబ్రీమసీదు అని మొదటగా ఎప్పుడు పిలిచారని, బాబర్‌నామాలో ఇందుకు సంబంధించిన ప్రస్తావనలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించింది. 19వ శతాబ్దంలోనే బాబ్రీమసీద్ అని పిలిచినట్లుగా ఉందని అంతకుముందు ఎలాంటి ప్రస్తావనా లేదని వైద్యనాథన్ సమాధానమిచ్చారు. బాబర్‌నామాలో ఏ విషయమూ లేదని, బాబర్ అక్కడి కట్టడాన్ని కూల్చివేయమని తన సేనాధిపతిని ఆదేశించారని వివరించారు. దీనిపై ముస్లింల తరఫు న్యాయవాది రాజీవ్ ధావన్ అభ్యంతరం చెబుతూ బాబర్‌నామాలో ఈ విషయం ప్రస్తావించలేదనడం సరికాదన్నారు. బాబర్ అయోధ్యకు వెళ్లేందుకు నదిని కూడా దాటినట్లు ఉందని చెప్పారు.

యుద్ధమంటూ వస్తే అంతు తేలుస్తాం

- పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్

ఇస్లామాబాద్: పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో యుద్ధమంటూ వస్తే అంతు తేలుస్తామని, దెబ్బకు దెబ్బ తప్పదని, గుణపాఠం చెప్పడానికి తమ సైనికులు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. భారత్-పాక్ నడుమ యుద్ధం తలెత్తితే అందుకు అంతర్జాతీయ సమాజమే బాధ్యత వహించాలని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం ఆయన ముజఫరాబాద్‌లో పాక్ ఆక్రమిత కశ్మీర్ చట్టసభను ఉద్దేశించి మాట్లాడారు.

మోదీది వ్యూహాత్మక తప్పిదం: "జమ్మూ-కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడం ద్వారా మోదీ వ్యూహాత్మక తప్పిదం చేశారు. దీని వల్ల ఆయనకూ, భాజపాకూ భారీ నష్టం తప్పదు. కశ్మీర్ లోయలో మానవత్వ సంక్షోభం నెలకొంది. వారి స్వాతంత్ర్య సాధనకు పోరాడతాం. కశ్మీర్ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు భారత్ 'యాక్షన్ ప్లాన్'తో ఉన్నట్టు సమాచారముంది. దీటైన బదులిచ్చేందుకు మా సైనికులు, ప్రజలు పూర్తి సంసిద్ధతతో ఉన్నారు. మేమిక ఏమాత్రం సహించేది లేదు. మాకు పాఠం చెప్పాలనుకుంటున్నారేమో. జాగ్రత్తగా వినండి. మేం మీకు గుణపాఠం చెప్పే సమయమొచ్చింది. యుద్ధ నివారణ కోసం ఏర్పడ్డ అంతర్జాతీయ వేదికలకు ఇదే మా సందేశం. భారత్-పాక్‌ల మధ్య యుద్ధం వస్తే అందుకు బాధ్యత మీదే" అని ఖాన్ చెప్పారు.

నేడు ఎర్రకోట నుంచి మోదీ ప్రసంగం

దిల్లీ: ప్రధాని నరేంద్రమోదీ వరుసగా ఆరోసారి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఎర్రకోట నుంచి ప్రసంగించనున్నారు. గతంలో ఈ ప్రసంగాల్లోనే ఆయన స్వచ్ఛభారత్, ఆయుష్మాన్ భారత్, గగన్‌యాన్ తదితర ప్రతిష్టాత్మక కార్యక్రమాలను ప్రకటించారు. ఈసారి ప్రసంగంలో ప్రధానంగా జమ్మూ-కశ్మీర్ అంశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భారత వైమానిక దళానికి చెందిన ముగ్గురు అధికారిణులు ఆయనకు సహకరించనున్నారు. ఫ్లయింగ్ ఆఫీసర్ ప్రీతమ్ సంగ్వాన్ ప్రధాని జాతీయపతాకాన్ని ఆవిష్కరించే సమయంలో ఆయనకు సహకరిస్తారని, ఫ్లైట్ లెఫ్టినెంట్‌లు జ్యోతియాదవ్, మన్సీ గెడాలు వేదికకు రెండువైపులా నిలబడతారని రక్షణ శాఖ తెలిపింది.

సమాజ నిర్మాణంలో మమేకమవ్వండి

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి పిలుపు

ఈనాడు, దిల్లీ: ప్రతి వ్యక్తీ సమాజధర్మాన్ని పాటిస్తూ సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన దేశ ప్రజలకు సందేశం ఇచ్చారు. దేశాభివృద్ధి అంటే ప్రతి పౌరుని అభివృద్ధి అని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్, యోగా మాదిరిగానే కేంద్ర ప్రభుత్వ ప్రతి కార్యక్రమం ప్రజా ఉద్యమంగా మారాలన్నారు. గ్రామాలు, పట్టణాల మధ్య అంతరం తగ్గాలని ఆకాంక్షించారు.

విదేశీ పర్యటనకు ఉపరాష్ట్రపతి

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఈ నెల 17 నుంచి 21 వరకూ లిత్వేనియా, లాట్వియా, ఎస్టోనియాల్లో పర్యటించనున్నారు. అక్కడ జరిగే ఉన్నత స్థాయి సమావేశాల్లో పాల్గొంటారు.

అడ్వాణీకి జ్వరం.. జెండా ఆవిష్కరణకు దూరం

దిల్లీ: స్వాతంత్ర్య దినోత్సవవేళ ప్రతిసారీ తన నివాసంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసే భాజపా సీనియర్ నేత ఎల్‌కే అడ్వాణీ (91) ఈసారి ఆ కార్యక్రమానికి దూరం కానున్నారు. గత ఐదు రోజులుగా వైరల్ ఫీవర్‌తో బాధ పడుతున్న అడ్వాణీ జాతీయపతాకాన్ని ఆవిష్కరించలేరని ఆయన కార్యాలయం బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది.

పెహ్లూఖాన్ కేసులో నిందితులంతా నిర్దోషులు

జైపుర్: రెండేళ్ల క్రితం గోసంరక్షక దళాల చేతిలో మూకదాడికి గురై మృతిచెందిన పెహ్లూఖాన్ కేసును అల్వార్ న్యాయస్థానం కొట్టివేసింది. నిందితులుగా అభియోగం ఎదుర్కొన్న ఆరుగురిని నిర్దోషులుగా నిర్ధరిస్తూ అదనపు న్యాయమూర్తి బుధవారం తీర్పు చెప్పారు. ఈ తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అపీల్ చేస్తామని రాజస్థాన్ హోంశాఖ అదనపు ప్రధాన కార్యదర్శి రాజీవ స్వరూప్ తెలిపారు.

వాట్సాప్‌కు వేలిముద్ర రక్షణ

శాన్‌ఫ్రాన్సిస్కో: మీ చరవాణిలోని వాట్సాప్ సందేశాలు ఇతరులు చూడకూడదని భావిస్తున్నారా? మీలాంటి వారికిది శుభవార్తే. చరవాణుల్లో ఆండ్రాయిడ్ బీటా వినియోగదారుల కోసం వేలిముద్ర రక్షణ (ఫింగర్‌ప్రింట్ లాక్) సదుపాయాన్ని వాట్సాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. కొత్త విధానంలో వినియోగదారుడి వేలిముద్ర ఉంటేనే యాప్ తెరుచుకుంటుంది. ఇందుకోసం మనం మన మొబైల్‌లోని వాట్సాప్ సెట్టింగ్స్‌లోకి వెళ్లాలి. అకౌంట్‌లోకి వెళ్లి ప్రైవసీ విభాగంలోని 'వేలిముద్ర రక్షణ'ను ఎంపిక చేసుకోవాలి. దానికి ముందు మీరు మీ వాట్సాప్‌ను 2.19.211 ఆండ్రాయిడ్ బీటా వెర్షన్‌లోకి మార్చుకోవాలి. యాప్ లాక్‌చేసి ఉన్నా వినియోగదారులు ఇతరులతో సంభాషించవచ్చునని (వాట్సాప్ కాల్స్) మంగళవారం ఓ వెబ్‌సైట్ వెల్లడించింది.

ఆసియాలో భారత్ ఆర్థికశక్తే: ట్రంప్

వాషింగ్టన్: భారత్, చైనాలు ఆసియాలో పెద్ద ఆర్థికశక్తులని, అవి ఇంక అభివృద్ధి చెందుతున్న దేశాల వర్గీకరణలోకి రావని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఆ రెండూ అభివృద్ధి చెందిన దేశాలేనని చెప్పారు. మంగళవారం పెన్సిల్వేనియాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలమని చెప్పుకొని అవి ప్రపంచ వాణిజ్యసంస్థ (డబ్ల్యూటీవో) ద్వారా రాయితీలు పొందుతున్నాయని ఆక్షేపించారు. ఇకపై దీన్ని కొనసాగనీయబోమని చెప్పారు. అమెరికా వస్తువులపై దారుణంగా పన్నులు వేస్తోందంటూ భారత్‌ను 'పన్నుల రాజు' అని అభివర్ణించారు.

'కార్బెట్'లో పులి దాడి.. వ్యక్తి మృతి

డెహరాడూన్: జిమ్ కార్బెట్ పులుల అభయారణ్యంలో గస్తీకాస్తున్న బిషన్‌రామ్(55)పై పులి దాడిచేసి సంహరించింది. బిషన్‌రామ్ సహా మరికొందరు తున్‌భుజి ప్రాంతంలో గస్తీ కాస్తుండగా పొంచి ఉన్న పులి దాడి చేసింది. బిషన్‌రామ్‌ను పులి నోట కరచుకొని అడవిలోకి లాక్కొని పోయింది. పులి తినగా మిగిలిన బిషన్‌రామ్ మృతదేహాన్ని కనుగొనడం కూడా కష్టమైందని అభయారణ్య వార్డెన్ శివరాజ్ చంద్ తెలిపారు.

రైల్వేల రక్షణకు 'కోరస్' ప్రారంభం

దిల్లీ: రైల్వేల పరిరక్షణ కోసం ఏర్పాటయిన కమాండో విభాగం 'కోరస్' (కమాండోస్ ఫర్ రైల్వే సేఫ్టీ)ను బుధవారం ఇక్కడ ఆ శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రారంభించారు. తొలుత దీన్ని ఛత్తీస్‌గఢ్‌కు పంపించారు. ప్రయాణికుల భద్రత కోసం ప్రతి రైల్వేస్టేషన్‌లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేస్తామని, వాటిని రైల్వే పోలీసు, రైల్వే రక్షణదళం (ఆర్‌పీఎఫ్) కార్యాలయాలతో అనుసంధానం చేస్తామని చెప్పారు.

గ్రేటర్ కరాచీ సాధనకు స్వరం పెంచిన మొహాజిర్లు

వాషింగ్టన్: పాకిస్థాన్‌లో 'గ్రేటర్ కరాచీ' ఏర్పాటు కోసం దశాబ్దాలుగా డిమాండ్ చేస్తున్న మొహాజిర్లు తాజాగా తమ స్వరం పెంచారు. ఉర్దూ మాట్లాడే వీరంతా దేశ విభజన సమయంలో భారత్ నుంచి పాకిస్థాన్‌కు వెళ్లినవారే. అమెరికా నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న 'వాయిస్ ఆఫ్ కరాచీ' సంస్థ... గ్రేటర్ కరాచీ ప్రణాళిక పేరున బుధవారం నమూనా రాజ్యాంగాన్ని విడుదల చేసింది. తాము పాకిస్థాన్‌లో అంతర్భాగంగానే ఉంటామని, స్వయం ప్రతిపత్తి ఇస్తే చాలని సంస్థ ప్రతినిధి నదీమ నుస్రత్ వివరించారు.

లద్దాఖ్ శాంతి ధామం.. ప్రధాని అదే చెప్పారు

'ఈటీవీ భారత్'తో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్

దిల్లీ: జమ్మూ-కశ్మీర్‌లోని లద్దాఖ్ శాంతి ధామమని.. విశేష సాంస్కృతిక చరిత్ర కలిగిన ఇది ప్రపంచ పర్యాటక హబ్‌గా తయారవుతుందంటూ ప్రధాని నరేంద్ర మోదీ సరిగ్గా చెప్పారని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ చెప్పారు. 'ఈటీవీ భారత్'తో ఆయన బుధవారం ప్రత్యేకంగా మాట్లాడారు. 370 అధికరణం రద్దు అనంతరం ప్రధాని మోదీ తొలిసారి జాతిని ఉద్దేశించి మాట్లాడిన అంశాలను మంత్రి గుర్తుచేశారు. లద్దాఖ్ అతిపెద్ద ఆధ్యాత్మిక, పర్యావరణ, సాహస పర్యాటక కేంద్రంగా తయారయ్యేందుకు అవసరమైన వనరులన్నీ అక్కడ ఉన్నట్లు ప్రధాని మోదీ చెప్పారన్నారు. జమ్మూ, కశ్మీర్, లద్దాఖ్‌లలో పర్యాటకం గురించి మోదీ చెప్పినవన్నీ అక్షర సత్యాలని ఉద్ఘాటించారు. ఇది ప్రపంచంలోనే ఖ్యాతి గాంచిన ప్రాంతమని చెప్పారు. "లద్దాఖ్‌పై ప్రత్యేక దృష్టి సారించాం. ప్రధాని మోదీ సెప్టెంబరు మొదటి వారంలో లేహ్‌లో పర్యటించే అవకాశం ఉంది. అధిక సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చేలా చేయడమే పర్యాటక శాఖ ముందున్న ఏకైక సవాల్. లద్దాఖ్ పరిశుభ్రతకు ఆదర్శ ప్రాంతం. ఇక్కడ పర్యటించే వారు తప్పనిసరిగా ఆనందానికి లోనవుతారు. ఇక్కడ శాంతి, సంస్కృతులకు ఇబ్బంది కలగకుండా మేం చూడాలి." అని మంత్రి అన్నారు.

కర్తవ్యమే మిన్నగా..!

కర్ణాటక: ఎంతో ప్రేమగా చూసుకునే తాతయ్య చనిపోయినా వెళ్లకుండా.. వృత్తి పట్ల అంకితభావంతో వరద బాధితులకు సాయం అందించడంలోనే నిమగ్నమైన విజయపుర జిల్లా కలెక్టర్ వైఎస్ పాటిల్ అందరి మన్ననలు పొందారు. చిన్ననాటి నుంచి ప్రేమను చూపి లాలించిన తాతయ్య అంత్యక్రియలా? వరద బాధితుల సహాయమా? అన్న ప్రశ్న ఉత్పన్నమయితే నిరాశ్రయులకు అండగా నిలవడానికే ఆయన మొగ్గు చూపారు. వరదముంపులో చిక్కుకుపోయిన వారికి సాయం అందించే పనుల్లో నిమగ్నమయ్యారు.

బాలుడికి వాతలు పెట్టి.. కాలితో తన్ని..!

ఛత్తీస్‌గఢ్: రాయ్‌పుర్‌లో అకారణంగా ఓ బాలుడిపై ముగ్గురు పోలీసులు క్రౌర్యం ప్రదర్శించారు. వాతలు పెట్టి.. కాలితో తన్ని చిత్రహింసలకు గురిచేశారు. అంతటితో ఆగక అతని పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. రోడ్డు మీద వెళుతున్న బాలుడిపై పోలీసులు ఇలా జులుం ప్రదర్శించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. ఆ ముగ్గురు కానిస్టేబుళ్లను అధికారులు విధుల నుంచి తొలగించారు.

ఈటీవీ భారత్

యాప్ స్టోర్ & గూగుల్ ప్లే ద్వారా డౌన్‌లోడ్ చేసుకోండి

జెండాలో రాఖీ

గుజరాత్: స్వాతంత్ర్య దినోత్సవం, రాఖీ పౌర్ణమి ఒకేరోజు జరపడం ఈ ఏడాది ప్రత్యేకత. ఈ నేపథ్యంలో సూరత్‌లోని ఖతార్‌గామ్ ప్రాంతంలోని గురుకుల విద్యాలయ విద్యార్థులు 670 మంది కలిసి తమ పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకం, పెద్ద రాఖీ ఆకృతిలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

ప్రియుడి కోసం.. జైల్లోకి దూరి..

దిల్లీ: జైదీగా ఉన్న తన ప్రియుడి కోసం సిబ్బందిని పక్కదారి పట్టించి, ఓ మహిళ జైలు లోపలికి వెళ్లేది.. గంటలకొద్దీ కాలక్షేపం చేసేది.. తాను ఓ స్వచ్ఛందసంస్థ వాలంటీర్‌గా నమ్మబలకడంతో ఆమెను అధికారులు అనుమతించేవారు. ఇలా కొద్దిరోజులు గడిచాక విషయం బయటపడింది. ఇదంతా ఎంతో కట్టుదిట్టమైన భద్రత ఉన్న తిహార్ జైలులో చోటు చేసుకోవడంతో ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణిస్తూ విచారణ చేపట్టారు. జైలులో శిక్ష అనుభవిస్తున్న ఆమె ప్రియుడు హేమంత్ దీనికి పథకం రచించినట్లు అనుమానిస్తున్నారు. ఆమెతో స్నేహంగా ఉండే జైలు అధికారి ఒకరి పాత్రపైనా విచారణ చేపట్టారు. ఆమె మాటలను సిబ్బంది ఎలా విశ్వసించారన్న విషయమై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇది తీవ్రమైన నిర్లక్ష్యమని, విచారణ కమిటీ నివేదిక రాగానే కఠిన చర్యలు చేపడతామని జైళ్ల ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

తలపై కొబ్బరికాయలు కొట్టించుకుని..

తమిళనాడు: అమ్మవారి పండగ సందర్భంగా ఆ గ్రామంలో ఓ వింత ఆచారాన్ని పాటిస్తారు. గ్రామస్థులు తమ తలలపై కొబ్బరికాయలు కొట్టించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఇలాచేస్తే మంచి జరుగుతుందని వారి విశ్వాసం. కులితలాయ్‌కు సమీపంలోని మెట్టు మహాదానపురంలో కురుంబా గిరిజన పండగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా ప్రధానపూజారి భక్తుల చేతులపై కొరడాతో కొట్టారు. తలలపై కొబ్బరికాయలు పగలగొట్టారు. దీంతో 20 మంది గాయపడ్డారు. వారికి చికిత్స కోసం పోలీసులు అంబులెన్స్‌లు, వైద్యశిబిరాలు ఏర్పాటుచేసినా.. భక్తులెవరూ చికిత్సకు ముందుకు రాలేదు. గాయాలకు పసుపు, విభూతి రాస

సూది బెజ్జంలో స్వాతంత్ర్య స్ఫూర్తి

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్‌కు చెందిన స్వర్ణకారుడు, ప్రముఖ సూక్ష్మ శిల్పి మట్టెవాడ అజయ్‌కుమార్ పలువురు స్వాతంత్ర్య సమరయోధుల శిల్పాలను సూది రంధ్రంలో చెక్కి అబ్బురపరిచారు. సహజత్వానికి దగ్గరగా చంద్రశేఖర్ ఆజాద్, బాల గంగాధర తిలక్, అంబేద్కర్, మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్, అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్, జవహర్‌లాల్ నెహ్రూ, సరోజినీనాయుడుల సూక్ష్మ శిల్పాలను రూపొందించారు. మైనంతో రూపొందించిన వీటి ఎత్తు 1.09 మిల్లీమీటర్లు, వెడల్పు 0.24 మిల్లీమీటర్ల నుంచి 0.15 మిల్లీమీటర్ల వరకు ఉన్నాయి. ఈ సూక్ష్మశిల్పాల తయారీకి 27 పని దినాలలో 67 గంటల సమయం పట్టినట్లు అజయ్‌కుమార్ బుధవారం 'న్యూస్‌టుడే'కు తెలిపారు. గత సంవత్సరం అక్టోబరు 2న మహాత్మాగాంధీ 150వ జయంతి ఉత్సవాల ప్రారంభ సందర్భంగా.. దండి సత్యాగ్రహం వివిధ దశలను శిల్పాలుగా రూపొందించారు. వాటిని భారత ప్రభుత్వం గుజరాత్‌లోని నవ సారి జిల్లా దండి గ్రామంలో రూ.100 కోట్లతో నిర్మించిన మ్యూజియంలో శాశ్వత ప్రదర్శనకు ఉంచింది.

– న్యూస్‌టుడే, గిర్మాజీపేట (వరంగల్)

కీలక ఘట్టానికి చంద్రయాన్-2

- చంద్రుడి కక్ష్యలోకి కదులుతున్న ఉపగ్రహం
- 20న జాబిల్లి చెంతకు..

వ్యోమనౌక కక్ష్య పెంపు కార్యక్రమంలో పాల్గొన్న ఇస్రో అధిపతి శివన్, తదితరులు

శ్రీహరికోట, న్యూస్‌టుడే: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) గత నెల 22న శ్రీహరికోట నుంచి రోదసిలోకి పంపిన చంద్రయాన్-2 ఉపగ్రహం భూకక్ష్య నుంచి చంద్రుడి కక్ష్యలోకి కదులుతోంది. బుధవారం వేకువజామున వ్యోమనౌకను తుది కక్ష్యలోకి పెంచేందుకు అందులోని ద్రవ ఇంజిన్‌ను 1203 సెకన్లపాటు మండించారు. జులై 23 నుంచి ఈ నెల 6వ తేదీ వరకు వ్యోమనౌక కక్ష్య పెంచేందుకు ఐదు సార్లు ద్రవ ఇంజిన్‌ను మండించారు. ఈ ప్రక్రియ అంతా బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయం నుంచే జరిగింది. ఇందులో ఇస్రో అధిపతి డాక్టర్ శివన్, వివిధ విభాగాల సంచాలకులు పాల్గొన్నారు. బెంగళూరు సమీపంలోని బైలాలు వద్ద ఏర్పాటు చేసిన ఇండియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్ యాంటెన్నాల సాయంతో ఇస్రో టెలిమెట్రీ ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్ (ఇస్ట్రాక్)లోని మిషన్ అపరేషన్స్ కాంప్లెక్సు నుంచి వ్యోమనౌక పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. జులై 22న ప్రయోగం జరిగినప్పటి నుంచి ఇంతవరకు వ్యోమనౌకలోని అన్ని వ్యవస్థలు బాగా పనిచేస్తున్నట్లు ఇస్రో వర్గాలు వెల్లడించాయి.

ఏడు రోజుల పయనం: బుధవారం వ్యోమనౌక భూకక్ష్య నుంచి చంద్రుడి కక్ష్యలోకి అడుగిడిన తర్వాత ఏడురోజులపాటు పయనించి చంద్రుడి దగ్గరకు చేరుకోనుంది. వ్యోమనౌక చంద్రుడి చుట్టూ తిరిగేలా తరచూ దానిని శాస్త్రవేత్తలు మార్పు చేస్తుంటారు. సెప్టెంబరు 7న వ్యోమనౌక ల్యాండర్, రోవర్‌ను తీసుకెళ్లి చంద్రుని దక్షిణ ధ్రువం వద్ద సాఫ్ట్ ల్యాండింగ్ చేయనుంది. ఈ నెల 20న వ్యోమనౌక చంద్రుడి వద్దకు చేరుకోనుంది. ఆపై చంద్రుడి కక్ష్యలోకి చొప్పించడానికి అందులోని ద్రవ ఇంజిన్‌ను మళ్లీ మండించనున్నారు. దీనిని అనుసరించి వ్యోమనౌక దాని చివరి కక్ష్యలోకి ప్రవేశించడానికి నాలుగు విన్యాసాలు ఉంటాయి. చంద్రుడి ఉపరితలం నుంచి వంద కిలోమీటర్ల దూరంలో చంద్ర స్తంభాల మీదుగా వెళుతోంది. ఇస్రో ప్రతిష్ఠాత్మకమైన ఈ ప్రయోగాన్ని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఎత్తులో మూడు దశల రాకెట్ ద్వారా చేపట్టింది.

తీవ్రవాదానికి పుట్టినిల్లు కశ్మీర్

- మోదీ-అమిత్‌షాలు రాజతంత్రంతో వ్యవహరించారు
- ప్రముఖ నటుడు రజనీకాంత్ వ్యాఖ్యలు

చెన్నై, న్యూస్‌టుడే: కశ్మీర్ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాజతంత్రంతో చాకచక్యంగా వ్యవహరించారని ప్రముఖ నటుడు రజనీకాంత్ అన్నారు. బుధవారం చెన్నైలోని పోయెస్‌గార్డెన్‌లో తన నివాసంలో పాత్రికేయులతో మాట్లాడారు. కశ్మీర్ అంశంలో మోదీ, అమిత్‌షాలు కృష్ణార్జునులుగా వ్యవహరించారని ఆయన గతంలో చేసిన వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో స్పందిస్తూ...భారతదేశంలో తీవ్రవాదులు చొరబడేందుకు కశ్మీర్ ప్రవేశమార్గంగా ఉందని అన్నారు. ఇంత క్లిష్టమైన అంశంపై మోదీ, అమిత్‌షాలు రాజతంత్రంతో వ్యవహరించినందునే వాళ్లను కృష్ణార్జునులుగా అభివర్ణిస్తూ, అభినందనలు తెలియజేశానన్నారు. కొందరు నేతలకు ఏ విషయాన్ని రాజకీయం చేయాలి, దేన్ని చేయకూడదో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళ చిత్రాలకు జాతీయ అవార్డులు రాకపోవడం బాధాకరంగా ఉందని పేర్కొన్నారు. పార్టీ ప్రారంభించడానికి సంబంధించి త్వరలోనే మీడియాతో సమావేశం ఉంటుందని తెలిపారు.

రేపటి నుంచి ఆరోగ్యశ్రీ సేవల బంద్!

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో శుక్రవారం నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోనున్నాయి. బకాయిలను పూర్తి స్థాయిలో చెల్లించే వరకూ ఉద్యోగులు, పింఛనుదారులు, పాత్రికేయుల ఆరోగ్య పథకాన్ని(ఈజేహెచ్ఎస్) కూడా అందించేదిలేదని ఆరోగ్యశ్రీ అనుసంధాన ఆసుపత్రుల సంఘం(తన్హా) స్పష్టంచేసింది. తెలంగాణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల సంఘం(టీషా) ఈ నెల 10 నుంచే కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ, ఈజేహెచ్ఎస్ సేవలను పూర్తిగా నిలిపివేసింది. ఆరోగ్యశ్రీ, ఈజేహెచ్ఎస్ పథకాలు రెండింటికీ కలిపి తమకు(తన్హా, టీషా) సుమారు రూ.1500 కోట్ల బకాయిలు పేరుకుపోయాయనీ, ఈ పరిస్థితుల్లో ఆయా పథకాలను కొనసాగించడం తమ వల్ల కాదని తన్హా రాష్ట్ర అధ్యక్షుడు రాకేశ్, టీషా అధ్యక్షుడు భాస్కరరావు వెల్లడించారు.

ఇచ్చింది రూ.300 కోట్లే!

ఆరోగ్యశ్రీ, ఈజేహెచ్ఎస్ సేవల్లో ఆటంకాలు ఎదురుకాకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే రూ.100 కోట్లు ఇచ్చింది. ప్రాధాన్య క్రమంలో అనుసంధాన ఆసుపత్రులకు నిధులను విడుదల చేసింది. ఒకట్రెండు రోజుల్లో మరో రూ.200 కోట్లను కూడా ఇవ్వనున్నట్లు వైద్యవర్గాలు తెలిపాయి. టీషా, తన్హా ప్రతినిధులు మాత్రం నిధుల విడుదలపై అసంతృప్తి వ్యక్తంచేశారు. రూ.1500 కోట్ల బకాయిల్లో రూ.300 కోట్లు ఇస్తే ఎంత మేరకు సరిపోతాయని ప్రశ్నించారు. మరోవైపు బకాయిలు రూ.700 కోట్ల వరకే ఉంటాయని.. దశలవారీగా మొత్తం చెల్లిస్తామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పేర్కొంటున్నారు. తన్హా, టీషాలు వైద్యసేవలను కొనసాగించాలని కోరుతున్నారు. ఇప్పటికే కార్పొరేట్ ఆసుపత్రులు సేవలు నిలిపివేయడంతో ఇబ్బందులు పడుతున్న రోగులకు.. 16 నుంచి ప్రైవేటు ఆసుపత్రులు కూడా సేవలను నిరాకరిస్తే ఇక్కట్లు మరింతగా పెరుగుతాయనటంలో సందేహం లేదు.

For a test drive, SMS 'RENAULT' to 53030 or call on 1800 300 44444 (Open from Monday to Sunday, 7:00 am -11:00 pm). Also available in CSD. Special offers for Defence Personnel, Government, PSU and Corporate employees.

^Terms and conditions apply. #Price mentioned is for KWID, CAPTUR and DUSTER base variant for ex-showroom Hyderabad and is exclusive of local taxes. Offers may vary across variants and cities. Benefits are applicable only on select variants of 2019 manufacturing. The above mentioned offers are valid till 31st Aug, 2019 and are through Renault dealership. **Warranty of 4 Years includes Manufacturer Warranty 2 Years or 50 000 km + Extended Warranty 2 Years or 50 000 km + 4 Years 24x7 Road Side Assistance. *Zero down payment includes ex showroom price, registration charges & insurance only and is at sole discretion of financier. Rate of interest & EMI may vary based on loan amount, tenure and financier. ****Exchange bonus of ₹ 10 000 applicable for all versions except STD 0.8L, RXE 0.8L and RXL 0.8L. Exchange at the sole discretion of Renault Selection. ***Insurance at ₹ 1 applicable to all versions and through Renault Assured only. ^^Loyalty bonus at sole discretion of Renault India. ^^^Benefits up to ₹ 1 Lakh include cash benefit of ₹ 50 000 & exchange bonus of ₹ 50 000 for select stock of Diesel versions. Additional offers available on select stocks only. ^^^^ Benefits up to ₹ 50 000 include exchange bonus of ₹ 50 000 on Platine Petrol & Diesel versions only of 2019 manufacturing. For further details, please check T&C on website. Exchange at the sole discretion of Renault Selection. ##PayTM offer available on all range across all authorised dealerships of Renault India Pvt Ltd. For detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right to change or modify the mentioned schemes and conditions without prior notice.

SHOWROOMS: TELANGANA: KARIMNAGAR: RENAULT Karimnagar Mob: +91 9582305983. **MAHBUBNAGAR**: RENAULT Mahbubnagar Mob: +91 7799766431. **NIZAMABAD**: RENAULT Nizamabad Mob: +91 7799739175. **NIRMAL**: RENAULT Nirmal Mob: +91 8527232744. **KHAMMAM**: RENAULT Khammam Mob: +91 8527234093. **SIDDIPET**: RENAULT Siddipet Mob: +91 8527235114. **MANCHERIAL**: RENAULT Mancherial Mob: +91 9582571953. **WARANGAL**: RENAULT Warangal Mob: +91 9582230038.

L&K | SAATCHI & SAATCHI

For further information, call Suzuki Motorcycle India Private Limited (toll-free): 1800 - 121 - 7996 (09:00AM To 05:30PM from Mon.- Sat.) or write to us at: customer.queries@suzukimotorcycle.in. Visit website: www.suzukimotorcycle.co.in for *T&C and more.

Hyderabad: Secunderabad: Saboo Suzuki, Ph: 040-66388888, 9848688888, **Safilguda: Saboo Suzuki,** Ph: 8186022222, **Bowenpally: Prime Suzuki,** Ph: 8886690104, 6309678991, **Habsiguda: Mahalaxmi Suzuki,** Ph: 040-27004441, 9030068701, **Uppal: Om Sai Suzuki** Ph: 9121166214, 9121166216; **Himayatnagar: Maanya Suzuki,** Ph: 040-48516660, 8080663311, **Malakpet: Midas Suzuki,** Ph: 040-66021132, 7702775555, **Vanastalipuram: A.V. Suzuki,** Ph: 9542111185, **Tolichowki: Malik Suzuki,** Ph: 8008967000, 8008910000, **Attapur: Aarush Suzuki,** Ph: 9133536633, 9133206633, **Somajiguda: Gem Suzuki,** Ph: 9912342653, 9133392314, **Kondapur: Gem Suzuki,** Ph: 040-45464546, 9133392319, **Madinaguda: Gem Suzuki,** Ph: 9912349850, **Kukatpally: Jayan Suzuki,** Ph: 6281732403, 9100577746, **RC Puram: Shri Sai Suzuki,** Ph: 7799963004, 7799733004, **Karimnagar: Sandeep Suzuki,** Ph: 0878-2276111, 7095199999, **Ramagundam: Sandeep Suzuki,** Ph: 9948481135, **Mancherial: Omshriram Suzuki,** Ph: 9949620343, 9581320002, **Nalgonda: Casa Suzuki,** Ph: 08682-248333, 8184900090, **Khammam: Rayapudi Suzuki,** Ph: 9701188007, 9885456105, **Kotthagudem: Rayapudi Suzuki,** Ph: 8297192277, **Warangal: Chilupuri Suzuki,** Ph: 9849841155, 9849140300, **Hanamkonda: Mithra Suzuki,** Ph: 9849654891, 9581320077, **Nizamabad: Sarang Suzuki,** Ph: 9393164848.

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Private Limited, and printed at Eenadu Press, Alugunoor, Karimnagar - 505 527, Telangana. Cell: 99590 21802, 99590 21803 RNI No. 52793/92, Regd. No. G/RN/KAR/48/2018-20 Eenadu, Karimnagar. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10.00

వసుంధర

భర్త... గుండెల్లో తుపాకీ గుండ్లు దిగినా దేశం కోసం పోరాడాడు... వెన్ను చూపక ఉగ్ర మూకల్ని సంహరించే నేలకొరిగాడు... ఆయన వీరమరణం ఆమెను కుంగదీయ లేదు... దేశం కోసం ప్రాణాలడ్డుపెట్టిన భర్తను చూసి గర్వపడింది. ఆయన మృత దేహంపై పరచిన ముప్పన్నెల జెండాను చూసి మురిసింది. స రిహద్దుల్లోని శత్రువులను మట్టుబెట్టాలని శపథం పూనింది. భర్తలాగే బెదరకుండా రక్షణ రంగంలో చేరింది. కొడుకునూ దేశం కోసమే పెంచుతానంటోంది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఆ వీరనారి గురించి తెలుసుకుందామా...

ఆయన అడుగుజాడల్లోనే...

మా వారు... నాతో గడిపిన సమయం తక్కువే కానీ... ప్రతి క్షణం నాకు ఓ మధుర జ్ఞాపకమే. ఆయన పేరు... మేజర్ కౌస్తుభ్ అని చెబుతున్నప్పుడు ఆనందంగా కన్నా గర్వంగా అనిపిస్తుంది. ఉన్న కొద్దికాలంలోనే ఆయన నన్ను మార్చేశారు. నేను తీసుకున్న నిర్ణయమే... దానికి ఉదాహరణ. ఇప్పుడు నేనూ మా వారిలానే సైన్యంలోకి రాబోతున్నా. వార్ విడోస్ విభాగంలో సర్వీస్ సెలక్షన్ బోర్డ్ పరీక్ష రాసి... అర్హత సాధించా. శిక్షణ తరువాత కమాండెంట్‌గా పనిచేయబోతున్నా. దీనికి కారణం ఒకవిధంగా మా వారు అందించిన స్ఫూర్తే. పెళ్లిళ్లు స్వర్గంలో నిర్ణయమవుతాయని అంటారు. మా జంటా అందుకు మినహాయింపు కాదేమో! అసలు మా పరిచ యమే అనుకోకుండా జరిగింది. మాది ముంబయి. నేను కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ పూర్తిచేసి ఎంబీఏ అర్హత పరీక్షకు హాజరయ్యా. అక్కడ మా ఇద్దరికీ పరిచయం అయ్యింది. ఆ స్నేహం ప్రేమగా మారింది. మా ప్రేమ వయసు ఆరున్నరేళ్లు. ఆయన అప్పటికే ఆర్మీలో లెఫ్టినెంట్ హోదాలో ఉన్నారు. నేనో కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం చేసేదాన్ని. సైన్యంలోకి రావడం తన చిన్ననాటి కల అని ఓసారి చెప్పడం నాకు ఇప్పటికీ గుర్తే. ఓ రోజు ఉన్నట్టుండి 'మనం పెళ్లి చేసుకుందామా...' అని అడిగారు. ఏ మాత్రం ఆలోచించకుండా సరే అనేశా. ఆ రోజు నేను తీసుకున్న నిర్ణయానికి ఈ రోజు వరకూ బాధపడలేదు. పెద్దలను ఒప్పించి అయిదేళ్ల క్రితం ఒక్కటయ్యాం. క్రమంగా కౌస్తుభ్ ఒక్కో మెట్టూ ఎక్కుతూ... మేజర్ స్థాయికి చేరారు. ఉద్యోగ బాధ్యతలు పెరిగిపోవడంతో ఆయన మాతో గడిపే సమయం క్రమక్రమంగా తగ్గి పోయింది. మా అనుబంధానికి గుర్తు అగస్త్య. నేను బాబు, అత్తమా మలతో ముంబయిలో ఉండేదాన్ని. చాలా అరుదుగా మేం ఆయన దగ్గరకు వెళ్లేవాళ్లం. ఎంత దూరంలో ఉన్నా... ప్రతిరోజూ రాత్రి పన్నెండున్నర గంటలకు ఫోను చేసి కాసేపు మాట్లాడేవారు.

.....

కౌస్తుభ్ ఎప్పుడో ఓసారి వచ్చేవారు. ఉన్న కొద్దిరోజులూ చాలా సర దాగా, చకచకా గడిచిపోయేవి. తను వెళ్తున్నప్పుడూ నన్ను బాధపడొ ద్దని గట్టిగానే చెప్పేవారు. నేను పనిచేసేది కశ్మీరు సరిహద్దుల్లో. అక్కడ విధులంటే ప్రమాదపుటంచులపై నడవడమే. ఎలాంటి పరిస్థితి ఎదురైనా సరే... నువ్వు ధైర్యంగా ఉండాలి. పిల్లాడిని పెంచి పెద్ద చేయాలి. దేశరక్ష ణలో మరణం పెద్దది కాదు...' అని నచ్చజెప్పేవారు. ఆయన ఉన్న స్థావరం పక్కనే బాంబు పేలుళ్లు ఎలా జరుగుతాయో చెబుతుంటే భయం వేసేది. నా భర్త ఇంటికి క్షేమంగా తిరిగిరావాలని ప్రతిరోజూ దేవుడికి దణ్ణం పెట్టుకునే దాన్ని. అన్నీ మనం అనుకున్నట్లు జరగవుగా...

.....

అది ఆగస్టు 6, 2018. రాత్రి తొమ్మిది గంటలు. ఆయ న్నుంచి ఫోను. 'కొన్నిరోజులపాటు నాకు నీతో మాట్లాడే తీరిక ఉండదు. నా ఫోన్ కోసం ఎదురు చూడొద్దు, ఎప్పుడు ఎలా ఉంటుందో ఊహించలేం, ఏ కబురుకైనా సిద్ధంగా ఉండు..' అని చెబుతుండ గానే పై అధికారి నుంచి పిలుపు రావడంతో కట్‌చే శారు. ఆ మర్నాడే ఆయన చనిపోయారు. నాతో మాట్లాడిన రోజు...'రాత్రి రెండు గంటల సమ యంలో ఎల్‌ఓసీ వద్ద కౌస్తుభ్ మరో ముగ్గురితో కలిసి గస్తీకి వెళ్లారు. అక్కడ ఎనిమిది మంది ఉగ్రవాదులు మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించడం గుర్తించి, కాల్పులు జరిపారు. ఆ పరస్పర కాల్పుల్లోనే ఆయన చనిపోయారు...' అని ఆర్మీ అధికారులు వివరించారు. ఓ వైపు తూటాల నొప్పి మెలిపెడుతున్నా... ఎదురుగా ఉన్న ఇద్దరు ఉగ్రవాదులను కాల్చి మరీ నేలకొరిగారని అధికారులు వివరిస్తున్నప్పుడు అంత బాధలోనూ గర్వంగా అనిపించింది.

ఆయన అంత్యక్రియలు జరిగాక ఎవరెవరో వచ్చి పరామర్శించే వారు. 'నువ్వే అత్తమామల్ని, బిడ్డను జాగ్రత్తగా చూసుకోవాలి...' అని చెప్పేవారు. దేశంకోసం ఆయన చేసిన త్యాగం గర్వకార ణమే అయినా... ఓ సగటు ఆడదానిగా ఆలోచిస్తే... నాకు ఇంతకన్నా ఇంకేం మిగల్లేదుగా. అప్పుడప్పుడూ ఆయన అక్కడే ఉన్నారేమోనని అనిపించేది. ఒకప్పటిలా అర్ధరాత్రి పన్నెండుగంట లకు ఫోనుచేస్తారేమోనని చాలా రోజులు నిద్రపోయేదాన్ని కాదు. నేను ఏడుస్తూ కూర్చుంటే... బాబు పరిస్థితి ఏంటని అనిపిం చింది ఓసారి. కష్టమైనా మళ్లీ మామూలు మనిషి అయ్యేందుకు ప్రయత్నించా. ఏదో ఒకటి చేయాలనుకుంటున్నప్పుడు కౌస్తుభ్ అన్న మాటలు గుర్తొచ్చాయి. ఓ ఆర్మీ అధికారి చనిపోయాక ఆయన భార్య వైమానిక రంగంలో చేరి శిక్షణ తీసుకుందట. 'నాకు ఏదైనా జరిగితే నువ్వేం చేస్తావు, మన అగస్త్య నిన్ను చూసి గర్వపడాలి. నీకు నచ్చినట్లు ఉండు. మన కుటుంబాన్ని జాగ్రత్తగా చూసుకో' అని చెప్పడమూ గుర్తుంది. ఆయన జ్ఞాపకా ల్లాగే... ఆ మాటలూ నన్ను వెంటాడాయి. నేను ఆయనలో సగం కాబట్టి భర్త లక్ష్యాన్నీ పంచుకోవాలనుకున్నా. సైన్యంలోకి వెళ్లడానికి సిద్ధమయ్యా. అత్తమామల్ని ఒప్పించా. దానికి సంబంధించిన పరీక్ష రాసి... అర్హత సాధించా. త్వరలో నా శిక్షణా మొదలవబోతోంది. సైన్యంలో పనిచేస్తూనే... అగస్త్యను ఆయనలా పెంచాలనుకుంటున్నా. నా భర్త ఎక్కడున్నా నేను తీసు కున్న నిర్ణయాన్ని సమర్థిస్తారనే అనుకుంటున్నా. అన్నట్లు నా పేరు చెప్ప లేదు కదూ... కనికా రాణే.. వైఫ్ ఆఫ్ మేజర్ కౌస్తుభ్.

- జైహింద్

సోదరికీ కావాలి స్వాతంత్ర్యం

కళ్లుమూసుకుపోయిన
మృగాల నుంచి...
తొమ్మిది నెలల పసిపాపలకు!
ఒళ్లు తెలియని కామాంధుల
నుంచి..
ముక్కుపచ్చలారని ఐదేళ్ల
బాలికలకు!
శరీరాలు మరిగిన
చీడపురుగుల నుంచి..
ప్రపంచం పోకడ తెలియని
అమ్మాయిలకు!
వెంటాడి... వేధించే దుర్మార్గుల
నుంచి...
చెల్లెళ్లందరికీ స్వాతంత్ర్యం
కావాలి...
ఇందుకు అన్నలందరూ
తోడు రావాలి.

ప్రేమ ముసుగేసుకున్న తోడేళ్ల
నుంచి అమాయక ఆడపిల్లలకు!
ఫేస్‌బుక్ వల వేస్తున్న స్మార్ట్‌కేడీల
నుంచి నేటి మహిళలకు!
వీధి చివరన కామెంట్ల కోరలు
చాచే పాముల నుంచి
సాధారణ గృహిణులకు!
కార్యాలయాల్లో
కాటేయడానికి కాచుకున్న
తాచుల నుంచి
పనేలోకంగా బతికే
ఉద్యోగినులకు!
ఈ అక్కలందరికీ
స్వాతంత్ర్యం కావాలి...
ఇందుకు తమ్ముళ్లందరూ
అండగా నిలవాలి.

అడుగడుగునా
అన్నాతమ్ముళ్లై...
అక్కాచెల్లెళ్లుగా ఆదరిస్తే...
'భారతీయులందరూ నా
సహోదరులు' అని ప్రమాణం
చేసిన భారత చెల్లి రాఖీ
జెండా ఎగరేస్తుంది.
స్వాతంత్ర్యాన్ని
'రక్షాబంధన్'లా వేడుక
చేస్తుంది.

జెండా మొక్కయితే...

జెండా పండగ అయ్యాక.. దుస్తులకు అంటించు కున్న ప్లాస్టిక్ జెండాలను పక్కన పెట్టేస్తాం కదా... అవి ఇలా వృథాగా మారకూడదనే విత్తనాలు పొదిగిన జెండాలు తయారు చేస్తోంది దిల్లీకి చెందిన కృతికా సక్సేనా. ఆమెకు చిన్నప్పటి నుంచి పచ్చదనమంటే ఇష్టం. పర్యావరణానికి హితం చేసేలా జెండాలను రూపొందించాలని అనుకుంది. 'మాకు బ్రిట్ అనే సంస్థ ఉంది. వివాహ ఆహ్వాన పత్రికలు, క్యాలెండర్ల తయారీలో విత్తనాలను పొదిగిన కాగితాన్ని వినియోగిస్తాం. తరువాత వాటిని మట్టిలో ఉంచితే మొక్కలు వస్తాయి. ఇలా జాతీయ జెండాలనూ ఎందుకు చేయకూడదని అనిపించింది. కిందటేడాది ఈ ఆలోచనను అమలు చేశాం. మేం సాధారణంగా పత్తి మొక్క కాడల నుంచి పీచుని విడ దీసి రీసైకిల్ ద్వారా హ్యాండ్‌మేడ్ పేప ర్‌ను తయారుచేస్తాం. అందులో తులసి, టొమాటో, బంతి, ఎండుమిర్చి వంటి విత్తనాలను పొందుపరుస్తాం. విత్తనా లకు హాని కలగకుండా జెండాకు సహజ వర్ణా లను ఉపయోగిస్తున్నాం. వీటిని మట్టిలో ఉంచిన 10 నుంచి 15 రోజుల్లో మొలకెత్తుతాయ'ని చెబుతుందామె. కోడ్ నిబంధనల మేరకు జెండాను మట్టిలో ఉంచేవ రకు పాటించాల్సిన విషయాలను వినియోగదా రులకు తెలియజేస్తుంది. ఈ జెండా ఖరీదు ఆరు రూపాయలే. హైదరాబాద్ నుంచీ ఆమెకు ఎన్నో ఆర్డర్లు వచ్చాయి.

వృక్షాబంధన్

రక్తసంబంధం విలువను చాటి చెప్పే రక్షా బంధన్ కేవలం మనుషులకే పరిమితం కాదు... చెట్లకూ రాఖీ కట్టి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రచారం చేస్తున్నాయి విశాఖపట్టణంలోని

పర్యావరణ మార్గదర్శి వైశాఖీ, గ్రీన్ క్లైమెట్ సంస్థలు. ఏటా రాఖీకి రెండు రోజుల ముందు వృక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నాయివి. ప్లాస్టిక్‌కు బదులుగా విత్త నాలతో రాఖీలను రూపొందిస్తారు నిర్వాహకులు. విద్యార్థులు, ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తున్నారు. ప్రస్తుతం జీవీఎంసీ పరిధి లోని అన్ని విద్యాసంస్థలను ఇందులో భాగం చేశారు. అన్ని రకాల ఆకుకూరలు, కూరగాయల దేశీ విత్తనాలను రాఖీ తయారీలో ఉపయోగిస్తున్నారు. మూడే ళ్లుగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు రెండు లక్షల మంది విద్యార్థులు పాల్గొనడం విశేషం.

బంగారం వెండి

14న ముగింపు-క్రితం

తమిళనాడు (రూ. లలో)		
ఆర్నమెంట్ (గ్రా)	3,578	3,627
వెండి (గ్రా)	47.90	49.00

	హైదరాబాద్		విజయవాడ		ఫ్రొద్దుటూరు		రాజమహేంద్రవరం		విశాఖపట్నం	
బంగారం(24క్యా)	38,600	39,290	38,570	39,390	37,600	37,500	39,040	39,260	38,610	38,940
ఆర్నమెంట్	36,070	36,680	35,720	36,480	34,450	34,470	35,780	36,270	35,910	36,220
వెండి(కిలో)	44,890	45,900	44,800	45,800	43,500	43,900	45,400	45,700	45,700	45,000

ఈనాడు సినిమా

చిరంజీవి

రెండు రోజులు ముందే...

చిరంజీవి పుట్టినరోజు అంటే ఆయన అభిమానులకి పండగే. ఆ ఆనందం ఈసారి రెండు రోజుల ముందే రాబోతోంది. అందుకు కారణం... 'సైరా నరసింహారెడ్డి' టీజర్ విడుదలవుతండడమే. చిరంజీవి పుట్టినరోజు ఆగస్టు 22. ఈ సందర్భంగా 20నే 'సైరా..' టీజర్‌ని విడుదల చేయాలని నిర్ణయించింది చిత్రబృందం. చిరంజీవి కథానాయకుడిగా, సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. కొణిదెల ప్రొడక్షన్ పతాకంపై రామ్‌చరణ్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటున్న ఈ సినిమా మేకింగ్ వీడియోని బుధవారం విడుదల చేశారు. భారీ హంగులతో చిత్రం రూపొందుతున్న విషయం మేకింగ్ వీడియోతో స్పష్టమైంది. సినిమాలో కీలక పాత్రలు పోషించిన తారలు అమితాబ్ బచ్చన్, సుదీప్, విజయ్ సేతుపతి, నయనతార, తమన్నా, జగపతిబాబు, రవికిషన్, నిహారిక టీజర్‌లో తళుక్కున మెరిశారు. తెలుగుతో పాటు పలు భాషల్లో, అక్టోబరు 2న విడుదలవుతోంది. ఛాయాగ్రహణం: రత్నవేలు, సంగీతం: అమిత్ త్రివేది, కూర్పు: శ్రీకర్ ప్రసాద్, విజువల్ ఎఫెక్ట్స్: కమల్ కణ్ణన్, రచన: పరుచూరి బ్రదర్స్, మాటలు: సాయిమాధవ్ బుర్రా, పోరాటాలు: గ్రెగ్ పావెల్, లీ విట్టాకర్, రామ్‌లక్ష్మణ్.

'సాహో'లో ప్రభాస్, శ్రద్ధాకపూర్

రామోజీ ఫిలింసిటీలో 'సాహో' వేడుక

ప్రభాస్ హీరోగా యు. వి. క్రియేషన్స్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రం 'సాహో'. శ్రద్ధా కపూర్ కథానాయిక. సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. వంశీకృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి, భూషణ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఈ నెల 30న చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా ఈ నెల 18న రామోజీ ఫిలింసిటీలో విడుదల ముందస్తు వేడుక జరగనుంది. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు హాజరయ్యే ఈ వేడుకని ఇప్పటివరకు ఎవరూ చేయని రీతిలో అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నట్టు నిర్మాతలు తెలిపారు. అందుకోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించారు. "హాలీవుడ్ సినిమాల స్థాయి యాక్షన్ సన్నివేశాలతో రూపొందిన చిత్రమిది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌తో పాటు ప్రచార చిత్రాలూ ప్రేక్షకుల్ని అలరించాయి. ఆ సందడిని మరింత పెంచుతూ విడుదల ముందస్తు వేడుక జరపబోతున్నాం. ఉత్కంఠ రేకెత్తించే యాక్షన్ సన్నివేశాలతో పాటు భావోద్వేగాలు, అందమైన ప్రేమకథ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి" అని చెప్పారు నిర్మాతలు. నీల్ నితిన్ ముఖేష్, అరుణ్ విజయ్, జాకీ ష్రాఫ్ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సంగీతం: తనిష్క్ బగేచీ, గురు రంధ్వా, నేపథ్య సంగీతం: జిబ్రాన్, ఛాయాగ్రహణం: ఆర్. మది.

గూఢచారి 'చాణక్య'

గోపీచంద్

గోపీచంద్ కథానాయకుడిగా ఎ. కె. ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రం 'చాణక్య'. మెహరీన్ కథానాయిక. తిరు దర్శకత్వం వహిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర నిర్మాత. టాకీభాగం చిత్రీకరణ పూర్తయినట్టు చిత్రబృందం తెలిపింది. "స్పై థ్రిల్లర్ సినిమా ఇది. గూఢచారి చాణక్యగా గోపీచంద్ అభినయం, ఆయన కనిపించే విధానం ఆకట్టుకుంటుంది. విదేశాల్లో చిత్రీకరించే పాటలతో సినిమా పూర్తవుతుంది. డబ్బింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. సెప్టెంబరులో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామ"ని చిత్ర వర్గాలు వెల్లడించాయి. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: వెట్రి, సంగీతం: విశాల్ చంద్రశేఖర్, రచన: అబ్బూరి రవి.

గీతోపదేశం

స్వాతంత్ర్యం వచ్చెననీ సభలే చేసి
సంబరపడగానే సరిపోదోయి
సాధించిన దానికి సంతృప్తిని పొంది
అదే విజయమనుకుంటే పొరపాటోయి
ఆగకోయి భారతీయుడా
కదలి సాగవోయి ప్రగతిదారుల

గీతం: పాడవోయి భారతీయుడా...
చిత్రం: వెలుగు నీడలు
రచన: శ్రీశ్రీ
– పంపినవారు: లక్కు మణికాంత్, సుల్తానాబాద్

నితిన్, శర్వానంద్

యువ హీరోలకు శర్వానంద్ ఆదర్శం

"అండదండలు లేకుండా శర్వానంద్ ఈ స్థాయికి రావడం గొప్ప విషయం. తను యువ హీరోలకి ఆదర్శం" అన్నారు నితిన్. హైదరాబాద్‌లో జరిగిన 'రణరంగం' విడుదల ముందస్తు వేడుకకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శర్వానంద్, కాజల్, కల్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమిది. సుధీర్‌వర్మ దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ నిర్మాత. గురువారం విడుదలవుతోంది. నితిన్ మాట్లాడుతూ "ప్రచార చిత్రాలు చూశాక శర్వా 45 ఏళ్ల వ్యక్తిగా ఎంత బాగా ఒదిగిపోయాడో అర్థమైంది. ఈ చిత్రంతో మరోసారి మంచి దర్శకుడు అనిపించుకొంటాడు సుధీర్ వర్మ" అన్నారు. "సుధీర్‌వర్మ శైలి, దివాకర్ మణి విజువల్స్ చిత్రానికి హైలెట్‌గా నిలుస్తాయి" అన్నారు శర్వానంద్. "శర్వా రెండు విభిన్న పాత్రల్లో చాలా బాగా నటించారు. ఇతర నటీనటులు, సాంకేతిక బృందం చక్కటి పనితీరును ప్రదర్శించింది" అన్నారు సుధీర్ వర్మ. ఈ కార్యక్రమంలో కల్యాణి ప్రియదర్శన్, ఛాయాగ్రాహకుడు దివాకర్ మణి, భద్రం, సుదర్శన్, మహేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

పంచ్ డైలాగ్

మంచి చేయాలనే ఆలోచన
రక్తంలోంచే కాదు..
తత్వంలోంచి కూడా వస్తుంది

చిత్రం: దమ్ము
– పంపిన వారు: బాలకృష్ణ, హైదరాబాద్

"హీరో అంటే ఇలాగే చేయాలంటూ తొలినాళ్లలో అనవసర చెత్తని ఎక్కించేశారు నాలో. ఆ తర్వాత అసలు విషయం అర్థమైంది. అప్పట్నుంచి మనసుకి నచ్చిందే చేస్తున్నా" అంటున్నారు అడివి శేష్. 'అమీతుమీ', 'క్షణం', 'గూఢచారి' తదితర చిత్రాలతో విజయాలు అందుకున్న హీరో ఆయన. తనలో మంచి కథకుడు కూడా ఉన్నారు. 'క్షణం', 'గూఢచారి' ఆయన కథలతో తెరకెక్కినవే. 'ఎవరు'తో మరోసారి థ్రిల్ చేసేందుకు సిద్ధమయ్యారు. వెంకట్ రామ్‌జీ తెరకెక్కించిన ఈ చిత్రం గురువారం విడుదలవుతోంది. బుధవారం విలేకర్లతో ముచ్చటించారు శేష్. ఆ విశేషాలివీ...

ఆమీర్‌ఖాన్ నాకు స్ఫూర్తి!

అడివి శేష్

పెళ్లెప్పుడు చేసుకుంటారు?

మా ఇంట్లో పెళ్లి గురించి అడుగుతూనే ఉంటారు. ప్రస్తుతానికి నా దృష్టంతా సినిమాలపైనే ఉంది.

'ఎవరు' ఎలా ఉంటుంది?

ఒక నేరాన్ని చూశాక... ఇదెవరు చేసుంటారనే ఆలోచనే వస్తుంది. 'ఎవరు' అందుకు భిన్నం. పోలీసేమో మర్డర్ అంటాడు. రెజీనా అత్యాచారం అంటుంది. ఇంతకీ నేరం ఏమిటి? ఎవరు చేశారు? ఎవరి మీద జరిగిందనే విషయాలతో మూడు కోణాల్లో సాగే కథ ఇది. నేను ఎన్నెగా కనిపిస్తా. నేను దర్శకుడు కొత్తా, పాతా అని చూడను. కథపై పట్టుందా లేదా? అన్నదే చూస్తా. రామ్‌జీ నాలో ఓ కొత్త కోణాన్ని చూపించాడు.

మీ కథల్ని మీరే తీస్తే?

నా దృష్టిలో నేనొక ఫెయిల్యూర్ దర్శకుడిని. నాకు నటన అంటేనే ఇష్టం. దర్శకత్వంపై ఆసక్తి మధ్యలో వచ్చింది. అది మెదడుతో చేయాల్సిన పని కాబట్టి చాలా కష్టం.

శేష్ అంటే థ్రిల్లర్ సినిమాలకి కేరాఫ్ అనే ఇమేజ్ వచ్చిందే?

అందుకు సంతోషమే. కానీ నేను వరుసగా థ్రిల్లర్‌లే చేయడం లేదు. 'క్షణం' తర్వాత చేసిన 'అమీతుమీ' కామెడీ ఎంటర్‌టైనర్. 'గూఢచారి' కమర్షియల్ యాక్షన్ చిత్రం. 'ఎవరు' పక్కా థ్రిల్లర్. ఇలాంటి కథల్లో ప్రతి మలుపు వెనుక బలమైన భావోద్వేగాలు ఉండాలనుకుంటా.

కథల పరంగా ఇంత పట్టు ఎలా సాధించారు?

నేను తెరకెక్కించిన 'కిస్' నేర్పిన పాఠమే. ఆ సినిమాతో నేను మొత్తం పోగొట్టుకున్నా. అప్పట్నుంచే నన్ను నేను మార్చుకున్నా. కథ రాసేటప్పుడు, నటించేటప్పుడు హీరోగిరీని ఇష్టపడను. ఈ విషయంలో ఆమీర్‌ఖాన్ నాకు స్ఫూర్తి. ఎన్ని విజయాలున్నా ఆయనలో హీరోగిరీ కనిపించదు. సినిమాలో నా పాత్రకు ప్రాధాన్యం ఉంటే విలన్ పాత్రకైనా సిద్ధం. 'మేజర్ పూర్ణయ్యాక 'గూఢచారి 2'లో నటిస్తా. ఈ రెండిటికీ నేనే కథలు అందిస్తున్నా. అవి పూర్ణయ్యాకే '2 స్టేట్స్' రీమేక్ గురించి ఆలోచిస్తా.

అమర వీరులకు బాలీవుడ్ జోహార్లు

పుల్వామా ఉగ్రదాడిలో అసువులు బాసిన వీర జవానులకు నివాళి అర్పించేందుకు బాలీవుడ్ ప్రముఖులు ఒక్కటయ్యారు. అమరవీరుల పోరాట స్ఫూర్తిని మననం చేసుకుంటూ రూపొందించిన ఓ ప్రత్యేక వీడియో గీతంలో వారు భాగస్వాములు అయ్యారు. 'తు దేశ్ మేరా..' అంటూ సాగే ఈ వీడియోలో ప్రముఖ నటులు అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్, ఆమీర్ ఖాన్, ఐశ్వర్యరాయ్, రణ్‌బీర్ కపూర్, టైగర్ ష్రాఫ్, కార్తిక్ ఆర్యన్ కనిపించి అమరవీరులకు జోహారులు అర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ గీతాన్ని విడుదల చేయనున్నారు. దానికి ఒకరోజు ముందుగా ఈ పోస్టర్‌ను నీఆర్‌పీఎఫ్ ట్విటర్‌లో విడుదల చేసింది.

కౌసల్య ఆట రక్తికడుతుంది

భీమనేని శ్రీనివాసరావు, కె.ఎస్.రామారావు, హనుమాన్

"ఆటల నేపథ్యంలో ఒక అమ్మాయి కథగా తెరకెక్కిన మా చిత్రం హృదయాల్ని హత్తుకొంటుంది" అన్నారు కె.ఎస్.రామారావు. ఆయన క్రియేటివ్ కమర్షియల్ పతాకంపై సమర్పిస్తున్న చిత్రం 'కౌసల్య కృష్ణమూర్తి'. ఐశ్వర్యా రాజేష్ ప్రధాన పాత్రధారి. రాజేంద్రప్రసాద్, కార్తీక్ రాజు, వెన్నెల కిషోర్ కీలక పాత్రలు పోషించారు. భీమనేని శ్రీనివాసరావు దర్శకుడు. కె.ఎ.వల్లభ నిర్మాత. శివ కార్తికేయన్ ప్రత్యేక పాత్రధారి. 23న చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. "జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్న తెలుగమ్మాయి ఐశ్వర్య రాజేష్. ఆమె నటించిన తమిళ చిత్రానికి రీమేక్ ఇది. ఐశ్వర్యని తెలుగులో పరిచయం చేయాలనే 'కౌసల్య కృష్ణమూర్తి' చేశా. 18న విడుదల ముందస్తు వేడుకని నిర్వహిస్తామ"న్నారు కె.ఎస్.రామారావు. సినిమాలో కౌసల్య ఆట రక్తికడుతుందన్నారు దర్శకుడు. "క్రికెట్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకుల్నీ మెప్పిస్తుంది" అన్నారు నిర్మాత కె.ఎ.వల్లభ. కార్యక్రమంలో హనుమాన్ చౌదరి పాల్గొన్నారు.

సముద్రం నేపథ్యంలో...

సీమర్, రమాకాంత్, మోనల్

రమాకాంత్, మోనల్, సీమర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సముద్రుడు'. నగేష్ నారదాసి దర్శకుడు. బాదావత్ కిషన్ నిర్మాత. బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభమైందీ చిత్రం. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు రమేష్ వర్మ క్లాప్‌నివ్వగా, ముత్యాల రాందాసు కెమెరా స్విచ్చాన్ చేశారు. సముద్ర గౌరవ దర్శకత్వం వహించారు. మల్టీ డైమన్షన్ వాసు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. "సముద్రం, మత్స్యకారుల జీవితాల నేపథ్యంలో సాగే చిత్రమిద"ని చిత్రబృందం చెప్పింది. సుమన్‌తో పాటు ఇతర చిత్రబృందం పాల్గొంది.

'పాగల్' ప్రేమకథ

విశ్వక్‌సేన్

'ఫలక్‌నుమా దాస్'తో గుర్తింపు తెచ్చుకున్న విశ్వక్‌సేన్ నటిస్తున్న తదుపరి చిత్రం 'పాగల్'. బెక్కెం వేణుగోపాల్ నిర్మాత. నరేష్‌రెడ్డి కుప్పిలి దర్శకుడు. చిత్రీకరణ వచ్చే నెలలో మొదలవుతుంది. నిర్మాత మాట్లాడుతూ "మా 'హుషారు' విజయం మరింత మంది కొత్తవాళ్లని పరిచయం చేయడానికి ఉత్సాహాన్నిచ్చింది. నరేష్‌రెడ్డి చెప్పిన ప్రేమకథ ఆసక్తికరం. విశ్వక్‌సేన్‌తో చేయడం ఆనందంగా ఉంద"న్నారు.

విడుదలకు సిద్ధం

'బాట్లా హౌస్'లో ఆ రోజు ఏం జరిగింది?



'బాట్లా హౌస్'

గతేడాది యథార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన 'పరమాణు'తో విజయాన్నందుకున్నారు జాన్ అబ్రహామ్. మరోసారి అలాంటి చిత్రంతోనే రాబోతున్నారు. అదే 'బాట్లా హౌస్'. 2008లో సంచలనం సృష్టించిన బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్ ఆధారంగా ఈ చిత్రం రూపొందింది. నిఖిల్ అడ్వాణీ దర్శకత్వం వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఈ చిత్రం గురువారం విడుదలవుతోంది. ఈ సంర్భంగా 'బాట్లా హౌస్' విశేషాలివీ.

జాన్ అబ్రహామ్ ఈ చిత్రంలో ఏసీపీ సంజయ్ కుమార్‌గా నటించారు. దిల్లీలో వరుస బాంబు పేలుళ్లకు కారణమైన ఉగ్రవాదులు అక్కడి బాట్లా హౌస్ ప్రాంతంలో దాక్కొని ఉన్నారని సంజయ్‌కు తెలుస్తుంది. ఆయన తన బృందంతో వెళ్లి వారిపై దాడి చేస్తాడు. ఈ క్రమంలో ఎన్‌కౌంటర్ జరుగుతుంది. ఇద్దరు ఉగ్రవాదులు చనిపోతారు. దీని గురించి మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. అది నకిలీ ఎన్‌కౌంటర్ అని, అసలు వారు ఉగ్రవాదులు కారన్న విమర్శలు వెల్లువెత్తుతాయి. రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో సంజీవ్ హత్యానేరాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. మరి అతడు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోగలిగాడా లేదా అనే విషయాన్ని ఉత్కంఠ కలిగేలా తెరకెక్కించారు. నోరా ఫతేహి ఓ పాత్రలో నటించడంతో పాటు ఓ ప్రత్యేక గీతంలో మెరిసింది.

మహిళా శక్తిని చాటే 'మిషన్ మంగళ్'

'మిషన్ మంగళ్'

అంతరిక్ష రంగంలో భారత సత్తాను ప్రపంచానికి చాటి చెప్పింది మంగళ్‌యాన్ మిషన్. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మంగళ్‌యాన్ ప్రయోగం నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం 'మిషన్ మంగళ్'. అక్షయ్ కుమార్‌తో పాటు విద్యా బాలన్, తాప్సి, సోనాక్షి సిన్హా, నిత్యా మేనన్, కీర్తి కుల్హరి తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు. కొత్త దర్శకుడు జగన్ శక్తి తెరకెక్కించారు. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఈ చిత్రం గురువారం విడుదల అవుతోంది. ఈ సందర్భంగా ఆ సినిమా విశేషాలివీ.

గరిటె పట్టి కమ్మటి వంట చేసి పెట్టే చేతులతోనే, గగన తలానికి రాకెట్లనూ పంపించగలమని నిరూపించుకున్న మహిళా శాస్త్రవేత్తలు వారు. అవకాశం అందివ్వాలే కానీ వినువీధుల్లో సైతం అద్భుతాలు సృష్టిస్తామని చాటి చెప్పిన ధీర వనితలు వారు. అత్యంత తక్కువ ఖర్చుతోనే మంగళ్‌యాన్ మిషన్‌ను విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తల బృందంలోని మహిళల పాత్రను ఆవిష్కరించిన చిత్రం 'మిషన్ మంగళ్'. మహిళా శాస్త్రవేత్తల పాత్రల్లో విద్యా బాలన్, తాప్సి, సోనాక్షి, నిత్యా మేనన్, కీర్తి నటించగా, వారికి సారథిగా అక్షయ్ కుమార్ నటించారు. మంగళ్‌యాన్ ప్రయోగం సమయంలో వారికి ఎదురైన సవాళ్లు, వారు ఎదుర్కొన్న భావోద్వేగాలను ఈ చిత్రంలో కళ్లకుకట్టనున్నారు.

■ makarandam@eenadu.in

మకరందం

15 కరీంనగర్, గురువారం ఆగస్టు 15, 2019 ఈనాడు

మా చిరునామా: మకరందం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, హైదరాబాద్ - 501 512



చదువున్నచోట జ్ఞానముంటుంది. జ్ఞానం ధనాన్ని సంపాదిస్తుంది. ధనం ఆనందానికి మూలమవుతుంది. అందుకే చదువు రావాలన్నా, జ్ఞానం వృద్ధి చెందాలన్నా, సంపదలు చేకూరాలన్నా జ్ఞానానందమయుడైన హయగ్రీవుణ్ణి ఆరాధించడం ఆనవాయితీగా వస్తోంది.

అశ్వ రూపం విశ్వ తేజం!

'జ్ఞానానందమయం దేవం నిర్మల స్ఫటికా కృతిం ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవముపాస్మహే'

ఇది హయగ్రీవ స్తోత్రంలోని మొదటి శ్లోకం. ఇందులోనే స్వామితత్త్వం అంతా ఇమిడి ఉంది. హయగ్రీవుడు చదువులకు అధిదేవుడు. సృజనాత్మకత, సందర్భానుసారంగా నేర్చుకున్న విద్యలన్నీ గుర్తుకురావడం, తెలివితేటలు, జ్ఞాపకశక్తి వృద్ధిచెందడంలాంటి వాటికోసం ఆయనను ఆరాధించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. తెలుగు సాహితీ ప్రక్రియల్లో విశేషమైన అవధానం, ఆశు కవిత, సభారంజకంగా ఉపన్యసించడంలో పేరుపొందిన పండితులంతా హయగ్రీవ ఉపాసన చేస్తుంటారు.

ఎవరీయన?

ధర్మరక్షణ కోసం మహావిష్ణువు ఎత్తినవి దశావతారాలని అందరికీ తెలుసు.. కొందరు అవి 21 అని చెబుతారు. వాటిలో ఒకటి హయగ్రీవ రూపం.. శ్రవణానక్షత్రంతో కూడిన పౌర్ణమినాడు ఈ స్వామి అవతరించినట్లు చెబుతారు. మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రవణా నక్షత్రం. లక్ష్మీదేవి పుట్టిన తిథి. శ్రావణ పౌర్ణమి. వారిద్దరి జన్మ నక్షత్ర తిథులతో కలిసి ఉంటుంది కాబట్టి ఆనాడు లక్ష్మీసహిత హయగ్రీవ ఆరాధన మంచిదని చెబుతారు.

మధుకైటభారి?

హయగ్రీవ అవతరణ వివరాలు మహాభారతం, దేవీ భాగవతంలో ఉన్నాయి. సకల చరాచర సృష్టికి కర్తయిన బ్రహ్మకు శక్తినిచ్చేవి వేదాలు. ధర్మమూలాలైన వేదాల సంరక్షణ బాధ్యత శ్రీ మహావిష్ణువుది. మధుకైటభులనే రాక్షసులు సృష్టి ప్రారంభ పనిలో నిమగ్నమై ఉన్న బ్రహ్మదేవుడి దగ్గర ఉన్న నాలుగు వేదాలను అపహరించి, రసాతలానికి చేరుకున్నారు. దాంతో బ్రహ్మకు సృష్టి ఎలా చేయాలో తెలియకుండా పోయింది. అప్పుడు మహావిష్ణువు వేద సంరక్షణ కోసం హయగ్రీవుని అవతారం ధరించాడు. గుర్రం ముఖం, మానవ శరీరంతో ఈ అవతారం ఉంది. అది విశ్వమంతా నిండి మహోన్నతంగా కనిపించింది. నక్షత్రాలతో నిండిన ఆకాశం తల భాగంగా, సూర్యకిరణాలు కేశాలుగా, సముద్రాలు కనుబొమలుగా, సూర్యచంద్రులు కళ్లుగా, ఓంకారం అలంకారంగా, మెరుపులు నాలుకగా, పితృదేవతలు దంతాలుగా, గోలోకం, బ్రహ్మలోకం రెండు పెదవులుగా, తమోమయమైన కాళరాత్రి మెడ భాగంగా కనిపించాయి. ఈ దివ్యరూపంలోని హయగ్రీవుడు క్షణకాలంలో బ్రహ్మముందు అంతర్ధానమై రసాతలాన్ని చేరాడు. అక్కడ ప్రణవనాదం చేశాడు. ఉదాత్త, అనుదాత్త స్వరయుక్తంగా సామ వేదాన్ని గానం చేశాడు. ఆ మధుర గానవాహిని రసాతలమంతా మార్మోగింది. అది విన్న మధుకైటభులిద్దరూ వేదాలను వదిలి ఆ నాదం వినిపిస్తున్న వైపు పరుగులు పెట్టారు. అప్పుడు హయగ్రీవుడు రాక్షసులు, వేదాలను దాచి ఉంచిన చోటికి వెళ్లి వాటిని తీసుకుని వచ్చి బ్రహ్మకు ఇచ్చాడు. అక్కడ రాక్షసులకు వేదనాదం చేసిన వాళ్లెవరూ కనిపించలేదు. వెనక్కి తిరిగి వచ్చి చూస్తే వేదాలు లేవు. వాటిని తీసుకెళ్లింది శ్రీమహావిష్ణువేనని గ్రహించిన వాళ్లిద్దరూ ఆయనతో యుద్ధానికి దిగారు. ఆ స్వామి రాక్షసులిద్దరినీ సంహరించి మధుకైటభారిగా అందరి స్తుతులందుకున్నాడు. వేదాలు జ్ఞానానికి చిహ్నాలు, అలాంటి జ్ఞానాన్ని రక్షించి తిరిగి బ్రహ్మకు ప్రసాదించిన అవతారం కాబట్టి హయగ్రీవుణ్ణి జ్ఞానానందావతారంగా చెబుతారు.

– యల్లాప్రగడ మల్లికార్జునరావు

నేడు శ్రావణ పౌర్ణమి

- ఈ రోజు ఉపనయన అర్హత ఉన్నవాళ్లు గాయత్రీ మాతను ఆరాధించి నూతన యజ్ఞోపవీతం ధరిస్తారు. ఈ ఏడాది ఉపనయనం అయిన వాళ్లకు ఉపాకర్మ చేస్తారు. వేదాధ్యయనం ప్రారంభిస్తారు.
- రక్షాబంధన పౌర్ణమి కూడా నేడే. సోదరుడి కుడి చేతికి రాఖీ కట్టి సోదరి మిఠాయి తినిపిస్తుంది. సోదరుడు ఆమె సుఖశాంతుల కోసం దీక్ష పట్టినట్లు అవుతుంది.
- హయగ్రీవుడుగా మహావిష్ణువు అవతరించిన రోజు కాబట్టి మంచి విద్యలనిమ్మని ఆయనను ఆరాధిస్తారు. ఆయన అనుగ్రహం జ్ఞానదాయకమని వ్యాస మహర్షి తెలిపారు.

ఆ రూపం ఎందుకు?

హయం అంటే గుర్రం. గర్రుపు తలతో కనిపించే హయగ్రీవుడి రూపాన్ని ఓ జ్ఞానదీపంగా భావిస్తారు సాధకులు. గుర్రపు సకిలింతలో ఉన్న క్లీం, హ్రీం, శ్రీం అనే బీజాక్షరధ్వని అశ్వ వేగంలోని యోగ రహస్యంగా గుర్తించారు. ఇందులో క్లీం అనే అక్షరాన్ని కామరాజ బీజమని కూడా పిలుస్తారు. యోగమార్గంలో త్వరగా కోర్కెల సాధనకు ఇది గొప్ప సాధకం. క్లీంలో వినిపించే 'ఈ' కారానికి కూడా విశేషముంది. దీన్ని 'కేవలా' అంటారు. కేవలా అంటే మాత్రమే అని అర్థం. లలితా సహస్రనామంలోని 'కేవలా' ఇదేనని చెబుతారు. సృష్టి మొత్తానికి మూలం ఆమె శక్తి మాత్రమే అని భావం.

లలితను అందించింది ఆయనే...

ప్రస్తుతం భక్తజనలోకంలో లలితా సహస్రనామాలకున్న ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. జన్మతారకాలైన ఆ నామాలను మానవాళికి అందించింది ఈ స్వామే. ఆ నామావళి చివర ఈ విషయం ఉంటుంది. బ్రహ్మాండ పురాణంలో దీనికి సంబంధించిన వివరణ ఉంది. అగస్త్య మహర్షి హయగ్రీవుడిని గురించి తపస్సు చేశాడు. అప్పుడా స్వామి ప్రత్యక్షమై వరం కోరుకోమన్నప్పుడు అగస్త్యుడు లలితా పరమేశ్వరి గురించి వివరించమని అడిగాడు. అప్పుడు హయగ్రీవుడు అమ్మ సహస్రనామాలను అంగన్యాస కరన్యాస పూర్వకంగా మహర్షికి ఉపదేశించాడు. లోకక్షేమం కోసం లలితా పరమేశ్వరి సంకల్పంతో వీటిని చెప్పినట్లు వివరిస్తాడు.

తుంబురుడెవరు?

అశ్వ ముఖంతో కనిపించే మరో ఆధ్యాత్మిక పాత్ర తుంబురుడిది. ఆయనో గంధర్వుడు. నారదుడితో కలిసి శ్రీహరిని స్తుతిస్తుండేవాడు. ఆయనో రాజును గురించి గానం చేయడం నారదుడు విన్నాడు. పరమాత్మను స్తుతించే నోటితో ఓ సాధారణ రాజుపై పాడడమేంటని ఆగ్రహించి శపించడంతో తుంబురుడి తల తెగి పడింది. శ్రీమహావిష్ణువు కరుణతో ప్రాణాలు నిలిపి గుర్రం ముఖాన్నిచ్చాడు.

శ్రావణ మాసమంటే
గోపురం
పసుపు పాడి మరియు కుంకుమ
Shop Online @ www.gopuramproducts.com
Email : yvs@gopuramproducts.com

దర్శనీయం — అక్షర హయగ్రీవుడు!

యాదగిరిగుట్ట సమీపంలోని లక్ష్మీ హయగ్రీవ సన్నిధి తెలుగు రాష్ట్రాల్లోనే ప్రముఖమైంది. ఇక్కడ స్వామికి నిత్యారాధనలు జరుగుతాయి. వార్షికోత్సవాలు నిర్వహిస్తారు. యాదాద్రి ప్రధానార్చకులు తండ్రి నల్లందిగల్ ధర్మాచార్యులు 2000 సంవత్సరంలో స్వామి సన్నిధిని నిర్మించారు. ఇక్కడ స్వామి దర్శనంతో విద్యా, ఐశ్వర్య ప్రాప్తి కలుగుతాయని నమ్ముతారు.. తిరుమల, మచిలీపట్నంలో హయగ్రీవ ఆలయాలున్నా పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా పూజాదికాలు, వార్షికోత్సవాలు జరిగేది మాత్రం లక్ష్మీ హయగ్రీవుని సన్నిధిలోనే. ఇక్కడే వేద పాఠశాల కొనసాగుతోంది. ఈ ఆలయంలో వేలాది మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తుంటారు. చిన్నారుల నాలుకపై బీజాక్షరాలు లిఖిస్తుంటారు.

– అశోక్‌కుమార్, యాదగిరిగుట్ట

ఇస్లాం సందేశం

ప్రవక్త మసీదులో కూర్చుని తన చుట్టూ ఉన్న సహచరులతో "మీలో ఎవరికైనా స్వర్గవాసిని చూడాలనుందా?' అనడిగారు. "అవును... తప్పకుండా చూపండి" అందరూ తలలూపారు. 'అయితే మీరంతా ఆ మసీదు ద్వారం వైపు చూస్తూ ఉండండి. ముందుగా మసీదులోకి ఎవరు అడుగుపెడతారో అతడే స్వర్గవాసి' అని చెప్పారు.

అందరూ తమ చూపులను మసీదు తలుపువైపే నిలిపారు. అదృష్టవంతుడైన ఆ స్వర్గవాసిని చూడాలని. అంతలోనే ఒక పెద్ద మనిషి అందరికంటే ముందుగా మసీదులో అడుగుపెట్టాడు. అందరూ అతన్ని చూస్తూ ఉండిపోయారు.

తరువాత రోజూ ప్రవక్త ఇలాగే అడిగారు. దానికి సహచరులు రెట్టింపు ఉత్సాహంతో అవునని సమాధానమిచ్చారు. ఈ రోజు అదృష్టం ఎవరిదోనని చూస్తున్నారు. అంతలోనే నిన్న వచ్చిన పెద్ద మనిషే ఆ రోజు కూడా వచ్చాడు. అంతా చూసి ఆశ్చర్యపోయారు.

మరుసటి రోజూ ఇలాగే జరిగింది...

అబ్దుల్లా బిన్ అమర్ బిన్ ఆస్ (రజి) అనే శిష్యుడు... ఆ పెద్ద మనిషి స్వర్గానికి అర్హత సాధించేంత గొప్ప పనేం చేశాడో తెలుసుకోవాలని అనుకున్నాడు. అతని దినచర్య ఎలా ఉంటుందో చూడాలని కుతూహలపడ్డాడు. ఆ పెద్ద మనిషి దగ్గరకెళ్లి "అయ్యా, ఇంట్లో మా అమ్మ అనారోగ్యానికి గురైంది. కొన్ని రోజుల పాటు మీ ఇంట్లో నాకు ఆతిథ్యం ఇస్తారా?" అని అడిగారు.

అప్పుడా పెద్దమనిషి "తప్పకుండా మీ ఇష్టమొచ్చినన్ని రోజులు మా ఇంట్లో ఉండవచ్చు' అని అనుమతినిచ్చారు.

అమర్ బిన్ ఆస్ ఆ పెద్ద మనిషి ప్రతి పనినీ తీక్షణంగా గమనించడం ప్రారంభించాడు. మొదటి రోజు నమాజులు, అన్నపానీయాలు, మాటా మంతితో గడిచిపోయింది. రాత్రిపూట ప్రత్యేకంగా ఏమైనా ఆరాధనలు చేస్తారేమోనని అమర్ బిన్ ఆస్ తెల్లవార్లూ రెప్పవాల్చలేదు. రాత్రంతా ఆ పెద్దమనిషి నిద్రపోతూనే ఉన్నాడు. తెల్లారింది... నమాజ్ తర్వాత ఆ పెద్దమనిషి దైనందిన పనుల్లో లీనమయ్యారు. తోటపనులు చేశారు. ఎప్పటిలాగే రోజంతా గడిచింది. మూడో రోజు కూడా గత రెండురోజుల్లానే గడిచిపోయింది.

ఇక ఉండబట్టలేక అమర్ బిన్ ఆస్ ఇలా అడిగారు..' "మీరు స్వర్గవాసి అని ప్రవక్త (సఅసం) చెప్పారు. మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుని మీ అడుగుజాడల్లో నడిచేందుకు మీ ఆచరణలను చూడాలనే ఉద్దేశంతోనే నేను మీ ఇంటికి వచ్చాను" అంటూ తాను వచ్చిన విషయాన్ని బయటపెట్టారు. అప్పుడు ఆ పెద్ద మనిషి "నా దినచర్య ఏడాది పొడవునా ఇలాగే ఉంటుంది. అయితే నాలో ఓ ఆచరణ మాత్రం ఎప్పటికీ ఉంటుంది. అది బయటికి కానరాదు. దాన్ని నేను నీకు వివరిస్తాను." అంటూ తన చేతి చూపుడు వేలును గుండెవైపు చూపుతూ "ఓ అబ్దుల్లా బిన్ అమర్, నాలో ఎవరిపై ఈర్ష్య, ద్వేషం ఉండవు. కల్మషం కొంచెం కూడా లేదు. హృదయాన్ని పవిత్రంగా ఉంచుకున్నాను కాబట్టే స్వర్గ శుభవార్త ఇచ్చారు ప్రవక్త మహనీయులు' అని చెప్పారు.

హృదయ పరిశుద్ధత ఎంత అవసరమో పైగాథ తెలియజేస్తుంది. అందుకే మనసును ఎప్పుడూ పవిత్రంగా ఉంచుకోవాలన్నారు ప్రవక్త మహనీయులు. ఇనుముకు తుప్పు ఎలా పడుతుందో హృదయానికి కూడా కల్మషం పడుతుంది. దాన్ని వదిలించుకోవాలంటే దైవనామస్మరణే మార్గమని ప్రవక్త సూచించారు.

– ఖైరున్నీసా బేగం

క్రీస్తువాణి

మీరూ ఫలించండి!

భూమిపై పుట్టిన ప్రతి మనిషికీ రెండు ముఖ్యమైన రోజులుంటాయంటారు క్రీస్తు. మొదటిది పుట్టిన రోజు. రెండోది పుట్టింది ఎందుకో తెలుసుకోగలిగిన రోజు. కానీ ఈ రెండో రోజు కొందరి జీవితంలోనే వస్తుంది. వారిలో నువ్వు కూడా ఉండాలంటారాయన. జీవితం నిస్సారంగా, నిరర్థకంగా గడపడం పాపం. అది శిక్షకు అర్హమైన దోషం అని క్రీస్తు చెప్పారు. దానికి ఆయన ఓ ఉపమానం చెప్పారు. 'ఫలించని ప్రతి ద్రాక్ష తీగను తోటమాలి తీసివేస్తాడు. ప్రతి తీగా మరింత ఎక్కువగా ఫలితాలనిచ్చేలా అడ్డుపడేవాటినీ పూర్తిగా తొలగిస్తాడు'... ఇదే ఆ ఉపమానం.

ద్రాక్ష తోట ఫలించి, వృద్ధి చెందేలా చేయడమే తోటమాలి విధి. అలాగే సద్భావనలు, వృద్ధి ఉన్నవారిని దేవుడు కాపాడతాడు. ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి ఆయన సిద్ధంగా ఉంటాడు. బద్ధకస్తులు, నిస్సారంగా జీవితం గడిపేవారు, దురాలోచనలు ఉన్నవారిని ఫలించని తీగలను తోటమాలి నరికినట్లుగా తొలగించివేస్తాడు. ప్రేమ, కరుణ, స్నేహం, వృద్ధి మీ లక్షణాలుగా ఎదగండని క్రీస్తు ఉద్బోధించారు.

– ఎం.సుగుణరావు

సత్యం దర్శనం



నేడు అరవిందుల జయంతి

1872, ఆగస్టు 15వ తేదీన కోల్‌కతాలో జన్మించిన అరబిందో ఘోష్ జీవితాన్ని రెండు భాగాలుగా చూడొచ్చు. మొదటిది స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన పోరాటం. విప్లవాత్మకమైన భావాలతో, ఎన్నో అనర్గళమైన ఉత్తేజకరమైన ఉపన్యాసాలు చేశారు. ఆర్య పత్రిక స్థాపించి ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను పెంచారు.

రెండో అంకంలో భౌతిక, ఆధ్యాత్మిక సమతౌల్యంతో జీవన పరమార్థాన్ని చేరుకునే మార్గాలు చూపిన మహాయోగి అరవిందులుగా అవతరించారు. మహారాష్ట్రకు చెందిన విష్ణు భాస్కర్ లేలే అనే యోగి సమక్షంలో బ్రహ్మచైతన్య అనుభూతిని పొందిన ఆయన భారత ఆధ్యాత్మిక ప్రపంచంలో తనదైన ముద్ర వేశారు. పాండిచ్చేరిలో ఆశ్రమాన్ని స్థాపించారు. 1950లో దేహపరిత్యాగం చేశారు. ఆయన సృష్టించిన సాహిత్యం నిగూఢ ఆధ్యాత్మిక భావాల పరంపర. ఆ వివరాలు...

సావిత్రి:

'సావిత్రి' అరవిందులు సృష్టించిన అద్భుతం. మహాభారతంలోని పురాణ గాథను కథా వస్తువుగా తీసుకుని సృష్టించిన అనిర్వచనీయమైన ఆధ్యాత్మిక సాహిత్యం. భర్త ప్రాణం కోసం యముడితో పోరాడిన సాధ్వీమణిగా ఆమె మనందరికీ తెలుసు. ఓ పతివ్రతగా మాత్రమే కాకుండా సత్యం కోసం పరితపించే ఓ జీవాత్మగా భావించి అరవిందులు వర్ణించారు. ఒక ప్రారంభం, ఒక ప్రయాణం, జగజ్జనని దివ్యశక్తి, పుట్టుక, జిజ్ఞాస, ప్రేమ, అదృష్టం, యోగం. నిర్వాణం, ఆధ్యాత్మిక నిశీధి, ఉషోదయ కిరణాలు, శాశ్వతమైన రోజు... ఇలా పన్నెండు అధ్యాయాలుగా విభజించి సావిత్రిని నడిపించారు. నిగూఢమైన తత్త్వ భావనలను మానవాళికి అందించారు.

సింథసిస్ ఆఫ్ యోగా:

భారతీయ యోగ విశ్లేషణల్లో కలికితురాయి. వేదాంతం అనే పదానికి అర్థం మార్చేశారు అరవిందులు. జీవితం ఒక యోగం దాన్ని పరిపూర్ణమైన యోగమార్గంలో జీవించాలని వివరించారు. ఆధ్యాత్మిక క్రమశిక్షణ స్వయంగా ఎవరికి వారు ఏర్పరుచుకోవాలి. తద్వారా విశ్వంతో ఏకత్వం సాధించాలి. స్వయం పరిపూర్ణ యోగాను ఆయన ప్రతిపాదించారు. హఠ, రాజ, తాంత్రిక యోగాల గురించి విస్తృతంగా చర్చించారు.



లైఫ్ డివైన్:

ఆధ్యాత్మిక పరిణామక్రమం, మానవుడు దివ్యమానవుడుగా ఎదిగే క్రమంపై అద్భుత వివరణనిచ్చారు అరవిందులు. ఈ ప్రపంచంలో సమస్యలన్నిటికీ మందు ఏకత్వమే. మనుషులకు జంతువులకు సంబంధం ఉంది. జంతుజాతి ఒక సజీవ ప్రయోగశాల. మనిషికి ఆధ్యాత్మిక లక్ష్యం ఉండాలి. దానికి దివ్య జీవనమే మార్గం అని తేల్చిచెప్పారు.



– జియో లక్ష్మణ్

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

బ్యాంక్ ఆఫ్ బరోడా

బ్యాంక్ ఆఫ్ బరోడా... ఐటీ ప్రొఫెషనల్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు-ఖాళీలు: డేటా అనలిస్టు-04, డేటా మేనేజర్-02, డేటా ఇంజినీర్-04, బిజినెస్ అనలిస్టు-02, మొబిలిటీ అండ్ ఫ్రంట్ ఎండ్ డెవలపర్-06, ఇంటిగ్రేషన్ ఎక్స్‌పర్ట్-02, ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఎక్స్‌పర్ట్-04, టెక్నాలజీ ఆర్కిటెక్ట్-01. **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, ఇంజినీరింగ్ డిగ్రీ, అనుభవం. **వయసు:** 25-40 సంవత్సరాల మధ్య ఉండాలి. **ఎంపిక:** షార్ట్‌లిస్టింగ్/ క్వాలిఫయింగ్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ/ గ్రూప్ డిస్కషన్ ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ:** సెప్టెంబరు 2 **వెబ్‌సైట్:** www.bankofbaroda.in

టీఎంసీ - యాక్ట్రెక్

ముంబయిలోని టాటా మెమోరియల్ సెంటర్ (టీఎంసీ)కి చెందిన అడ్వాన్స్‌డ్ సెంటర్ ఫర్ ట్రీట్‌మెంట్, రిసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఇన్ క్యాన్సర్ (యాక్ట్రెక్) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు-ఖాళీలు: సైంటిఫిక్ ఆఫీసర్-11, మెడికల్ ఫిజిసిస్ట్-15, నర్సు (ఫిమేల్)-139, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్-02, సైంటిఫిక్ అసిస్టెంట్-23. **విభాగాలు:** బయోఇన్ఫర్మేటిక్స్, న్యూక్లియర్ మెడిసిన్, రేడియో ఫార్మసిస్ట్, రేడియేషన్ ఆంకాలజీ, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్, హెమటోపాథాలజీ, అనస్థీసియా, సర్జికల్ పాథాలజీ, రేడియో డయాగ్నోసిస్. **ఆన్‌లైన్ దరఖాస్తు:** ఆగస్టు 16 నుంచి సెప్టెంబరు 20 వరకు. **హార్డు కాపీలను పంపడానికి చివరితేదీ:** సెప్టెంబరు 27 **వెబ్‌సైట్:** www.actrec.gov.in

వాక్-ఇన్స్

ఎల్‌పీఎస్‌సీ, తిరువనంతపురం

తిరువనంతపురంలోని భారత అంతరిక్ష విభాగానికి చెందిన లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్స్ సెంటర్ (ఎల్‌పీఎస్‌సీ) అప్రెంటిస్ ఖాళీల భర్తీకి వాక్‌ఇన్ నిర్వహిస్తోంది.
పోస్టు: టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 87
విభాగాలవారీ ఖాళీలు: మెకానికల్-53, ఎలక్ట్రికల్-07, ఎలక్ట్రానిక్స్-13, కెమికల్-01, కంప్యూటర్ సైన్స్-05, సివిల్-06, ఆటోమొబైల్-02.
అర్హత: సంబంధిత బ్రాంచుల్లో ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత.
వయసు: 35 ఏళ్లు మించకూడదు. **ఎంపిక:** అకడమిక్ ప్రతిభ, ఇంటర్వ్యూ ఆధారంగా. **ఇంటర్వ్యూతేదీ:** ఆగస్టు 17 **వేదిక:** ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్, ఎర్నాకుళం, కేరళ. **వెబ్‌సైట్:** www.lpsc.gov.in

అప్రెంటిస్‌షిప్

ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్

తమిళనాడులోని ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్ (ఐఆర్‌ఈఎల్)... అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
కాలవ్యవధి: ఏడాది **ట్రేడులు:** ఫిట్టర్, వెల్డర్, కోపా, మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్. **ఖాళీలు:** ట్రేడ్-07, గ్రాడ్యుయేట్-02, టెక్నీషియన్-03.
అర్హత: సంబంధిత విభాగాల్లో ఐటీఐ, డిప్లొమా, బీఈ ఉత్తీర్ణత.
వయసు: 18-25 సంవత్సరాల మధ్య ఉండాలి. **ఎంపిక:** అకడమిక్ ప్రతిభ, మెడికల్ టెస్ట్ ఆధారంగా. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్. **చివరితేదీ:** ఆగస్టు 23
వెబ్‌సైట్: www.irel.co.in

దరఖాస్తు చేశారా?

- **స్పా విజయవాడలో నాన్ ఫ్యాకల్టీ పోస్టులు**
  అర్హత: ఇంటర్, బ్యాచిలర్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, అనుభవం; చివరితేది: ఆగస్టు 16
- **ఇండియన్ కోస్టు గార్డులో యాంత్రిక్ పోస్టులు**
  అర్హత: పదోతరగతి, ఇంజినీరింగ్ డిప్లొమా; చివరితేది: ఆగస్టు 17
- **ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల్లో విద్యుత్ సహాయకులు**
  అర్హత: పదోతరగతి, ఐటీఐ/ ఇంటర్ వొకేషనల్; చివరితేది: ఆగస్టు 17
- **సెయిల్‌లో 361 మెడికల్, పారా మెడికల్ పోస్టులు**
  అర్హత: పదోతరగతి, ఇంటర్, డిప్లొమా, బీఎస్సీ, ఎంఎస్సీ, ఎంబీబీఎస్, ఎండీ/ ఎంఎస్, అనుభవం; చివరితేది: ఆగస్టు 20
- **వైజాగ్ స్టీల్‌లో నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టులు**
  అర్హత: పదోతరగతితో పాటు ఐటీఐ/ డిప్లొమా; చివరితేది: ఆగస్టు 21

కలల కొలువుకు కొన్ని ప్రశ్నలు..!

అలారం మోగుతుంది. విసుగ్గా దాన్ని ఆపేసి, తల నిండుగా దుప్పటి కప్పేసుకుంటే.. ఇంకొకరు దాన్ని లాగేస్తారు. నిద్ర నుంచి అలా బలవంతంగా లేచిన వ్యక్తి నిరాశగా చూస్తుంటే రెండో వ్యక్తి వెళ్ల మన్నట్లుగా సైగ చేస్తాడు.

బాల్కనీలో ఎవరికీ కనపడని చోట సిగ్గుమరీ దాక్కుంటారు ఒకరు. ఇంకొకరు వారి కోసం వెతుకుతుంటారు.

బస్‌స్టాప్‌లో పోల్‌ను పట్టుకుని గట్టిగా నిల్చుంటారు ఒకరు. వారి కాళ్లు పట్టుకుని బలవంతంగా లాగుతుంటారు ఇంకొకరు.

కొద్ది సమయానికి వీరే కాదు.. ఒకరు రానంటున్నా.. ఇంకొకరు బలవంతంగా లాక్కెళుతున్నవారితో రోడ్డు నిండిపోతుంది. ఈ సన్నివేశాలన్నింటిలోనూ మొదటి వ్యక్తీ, రెండో వ్యక్తీ ఒకరే! ఒకే ముఖకవళికలతో, దుస్తులతో ఉంటారు. నచ్చని ఉద్యోగం వైపు మనసు వెళ్లనంటుంటే.. మెదడు లాక్కెళుతోందని తెలియజెప్పేలా రూపొందించిన కమర్షియల్ ప్రకటన ఇది. ప్రముఖ జాబ్ పోర్టల్ రూపొందించింది.

ఈ సన్నివేశాలు ఊహకు కొంచెం అతిశయోక్తిగా అనిపించినా...వాస్తవం అదే అని పరిశోధించి మరీ నొక్కి చెబుతున్నాయి కొన్ని సంస్థలు. అంతర్జాతీయ సంస్థ ఫోర్బ్స్ గత ఏడాది విడుదల చేసిన నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 30 శాతం మంది ఉద్యోగులు మాత్రమే తమ కొలువులను మనస్ఫూర్తిగా చేస్తున్నారు. మిగతా అందరూ అయిష్టంగా, అన్యమనస్కంగా, అవసరం కొద్దీ, మారే మార్గం తెలియక, కొన్నిసార్లు వీలవక.. ఇలా రకరకాల కారణాలతో నచ్చని కొలువులో కొనసాగుతున్నారు. ఏదైనా కొలువే కదా అని తేలిగ్గా తీసుకోవడానికి వీల్లేదు. ఇక్కడ ఉద్యోగం పట్ల ఆసక్తి లేకపోవడం వల్ల సంస్థ ప్రొడక్టివిటీ తగ్గడమే కాదు, ఉద్యోగిలోని ప్రత్యేక సృజనాత్మకతశక్తి సన్నగిల్లిపోతోంది. కాబట్టి, ఉద్యోగాన్ని అన్వేషించేటప్పుడే కాస్త సమయం కేటాయిస్తే ఇలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా చూసుకోవచ్చు.

సాధారణంగా.. జాబ్ మార్కెట్‌లోకి అడుగు పెట్టబోయే వారందరూ రెజ్యూమెను ఎంతో అందంగా, ప్రభావపూరితంగా తయారు చేసుకోవడం, జాబ్ పోర్టళ్లలో నమోదు చేసుకోవడం, నెట్‌వర్క్‌ను పెంచుకోవడం, కాంటాక్ట్‌లను ఉపయోగించడం వంటి వాటిపై దృష్టిపెడుతుంటారు. ఇవన్నీ ముఖ్యమైనవే! కానీ దీనికంటే ముఖ్యమైనది ఇంకోటి ఉంది. అదే- మీ కలల ఉద్యోగం ఏమిటో కనిపెట్టడం. ఉద్యోగానికి సిద్ధమయ్యే ముందే ప్రతి ఒక్కరూ ముందు తమ గురించి తాము తెలుసుకోవాలి. అప్పుడే చేయబోయే ఉద్యోగానికి ఎంతవరకూ న్యాయం చేయగలరో అర్థమవుతుంది. అందుకు కొన్ని ప్రశ్నలను ఎవరికి వారు వేసుకోవాలి.

> అందరూ దాదాపు కనెక్టయ్యే విషయం ఒకటుంది. అదేంటంటే ఉద్యోగం వచ్చే వరకూ ఉద్యోగం.. ఉద్యోగం.. అని కలవరిస్తారు. ఒకసారి ఉద్యోగంలో చేరగానే రోజూ ఏంటీ రొటీన్ వర్క్ అని రొద పెడతారు. ఈ పరిస్థితి అటు ఆర్గనైజేషన్‌కీ ఇటు ఉద్యోగులకీ ఏ మాత్రం మంచిది కాదు. చేసే జాబ్ ఎప్పటికప్పుడు ఉత్సాహంగా, సృజనాత్మకంగా సాగాలంటే దానిపై ఆసక్తి, అభిరుచి ఉండాలి. అలా ఉండాలంటే ఉద్యోగాన్ని వెతుక్కునేటప్పుడే ఎవరికి వాళ్లు కొన్ని ప్రశ్నలు వేసుకోవాలి.

ఏం ఆకర్షిస్తుంది?

ఒకసారి నచ్చినదేదో అర్థమైన తర్వాత.. అది నచ్చడానికి ఉన్న కారణాలను గమనించుకోవాలి. ప్రతి ప్రాథమిక అంశాన్నీ పరిగణనలోకి తీసుకోవాలి. ఉదాహరణకు- మెకానికల్ విభాగం ఇష్టమైతే.. కొత్త వాటిని ప్రయత్నించడంపై ఆసక్తా? కొత్తదాన్ని రూపొందించడాన్ని ఆనందిస్తారా? మీరు చేసినదాన్ని ఇతరులు మెచ్చుకుంటే బాగుంటుందనుకుంటున్నారా..? ఇలా ప్రతి చిన్న విషయాన్ని గుర్తించాలి. దానిలో కెరియర్‌ను నిర్మించుకోవడానికి అవసరమైన పట్టు మీకుందో లేదో చూసుకోవాలి. విద్యా సంబంధమైన అర్హతలు ఏమేం కోరుతున్నారో, అదనంగా ఇంకా ఏమేం కావాలో తెలుసుకోవాలి. అవసరమైతే సంబంధిత సర్టిఫికేషన్లను చేయాలి. తర్వాత ఆశిస్తున్న ఉద్యోగాలను అందించగల సంస్థలు ఏమున్నాయో వెతకాలి.

లాభనష్టాలేమిటి?

ఏ కెరియర్ అయితే ఎంతటి రిస్క్‌కైనా సిద్ధపడతారో.. ఆలోచించాలి. దానికి సంబంధించి ఉన్న ఉద్యోగాలపై పరిశోధన చేయాలి. అలాంటి వాటిని ఎంచుకున్నవారి జీవితం ఎలా ఉందో పరిశీలించాలి. విజయవంతమైన వారికే పరిమితం కాకూడదు. అపజయాలనూ పరిశీలించాలి. అప్పుడే పూర్తి అవగాహన వస్తుంది. వార్తాపత్రికల్లో వచ్చే కథనాలు, ఇదివరకే అందులో చేస్తున్నవారి అభిప్రాయం ఇందుకు సాయపడతాయి. కోరుకున్న కొలువులో జీతభత్యాల వివరాలూ, మీ ఆర్థిక అవసరాల గురించీ అంచనా వేసుకోవాలి. అనుకున్న చోట ఆ ఉద్యోగం దొరకుతుందో లేదో చూసుకోవాలి. పనివేళలు అనువుగా ఉండటమూ ప్రధానమే. మొత్తం సమాచారం అందుబాటులో ఉండి, అవసరాలూ సరిపోతే ఉద్యోగానికి ప్రయత్నించవచ్చు.

ఉత్సాహాన్నిచ్చేది ఏది?

డబ్బు ప్రధానాంశం కాకపోతే మీరు ఏం చేయాలనుకుంటారు? ఈ ప్రశ్నను ఒకసారి వేసుకోవాలి. ఇంకాస్త స్పష్టంగా చెప్పాలంటే.. ఉదాహరణకు- ఒక పెద్ద మొత్తంలో డబ్బులు గెలుచుకున్నారనుకుందాం.. ఏం చేస్తారు? ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెట్టుకుంటారు. చూడాలనుకున్న ప్రదేశాలన్నీ చుట్టేస్తారు.

బాగుంది.. తర్వాత? కొంత విరామం తీసుకున్నా.. బోర్ కొట్టే తీరుతుంది. ఆ పరిస్థితిని ఊహించి అప్పుడు మీకు ఏం చేయాలనిపిస్తుందో.. ఆలోచించాలి. ఆనందాన్ని ఇచ్చే పనేదో గమనించాలి.. గ్రహించాలి. పిల్లలతో కలిసి గడపడం, ఆర్ట్స్, మ్యూజిక్.. ఇలా ఏదైనా కావచ్చు. ప్రతి ఒక్కరికీ చదివిన డిగ్రీకి సంబంధించిన ఉద్యోగంపైనే ఆసక్తి ఉండాలనేమీ లేదు. ఒక్కోసారి చదివిన విభాగంపై అనాసక్తి కలగవచ్చు. ఉదాహరణకు- కొందరు మామూలు డిగ్రీ చేసినా కంప్యూటర్‌కు సంబంధించి మంచి పరిజ్ఞానం, ఆసక్తి ప్రదర్శిస్తుంటారు. కొందరు మ్యూజిక్.. ఇలా బలమైన ఆసక్తి ఉన్న దానిపై పట్టు సాధించేలా చేస్తుంది. అలా మీకు ఆనందం, ఆసక్తి కలిగించే రంగం లేదా పని ఏదో కనిపెట్టాలి.

> సాధారణంగా.. జాబ్ మార్కెట్‌లోకి అడుగు పెట్టబోయే వారందరూ రెజ్యూమెను ఎంతో అందంగా, ప్రభావపూరితంగా తయారు చేసుకోవడం, జాబ్ పోర్టళ్లలో నమోదు చేసుకోవడం, నెట్‌వర్క్‌ను పెంచుకోవడం, కాంటాక్ట్‌లను ఉపయోగించడం వంటి వాటిపై దృష్టిపెడుతుంటారు. ఇవన్నీ ముఖ్యమైనవే! కానీ వాటికంటే ప్రధానమైనది ఇంకొకటి ఉంది. అదే- మీ కలల ఉద్యోగం ఏమిటో కనిపెట్టడం.

ఎలా పరిశీలించాలి?

ఎంత నచ్చిన ఉద్యోగమైనా.. అర్హతలన్నీ మీకు ఉన్నా.. ముందుగానే పూర్తిస్థాయి ఉద్యోగంపై దృష్టిసారించొద్దు. కొన్ని అంశాలను పరిశీలించుకోవాలి. మొదట వాలంటీర్/ ఇంటర్న్‌గా చేరడం మంచిది. దీని వల్ల వాస్తవంగా ఉద్యోగం, పరిశ్రమ పనితీరు ఎలా ఉందో తెలుసుకోవచ్చు. దీని వల్ల ఇంకా ఏమైనా నైపుణ్యాలు అవసరమైతే నేర్చుకోడానికి అవకాశం ఉంటుంది. అనుభవమూ వస్తుంది. రెజ్యూమెకి ఇది అదనపు లాభాన్ని చేకూరుస్తుంది. అక్కడ తోటివారితో నెట్‌వర్క్ పెంచుకోవాలి. భవిష్యత్తులో రెకమెండేషన్లకు వీరు సాయపడవచ్చు. ఆ రంగంలో జరిగే కాన్ఫరెన్సులు, జాబ్ ఫెయిర్‌లకూ హాజరవుతుండాలి. పని ప్రదేశంలో చొరవ తీసుకోవాలి. మీపై మీకు నమ్మకం వచ్చిన తర్వాత పూర్తిస్థాయి ఉద్యోగానికి ప్రయత్నించాలి.

సరైన సమయమేది?

చాలామందికి నచ్చినవి తెలుసుకోవడంలో, వాటిని నేర్చుకోవడంలో, మెరుగుపరచుకోవడంలో ఉండే ఆసక్తి, దానిపై పని చేసేటప్పుడు ఉండకపోవచ్చు. అందుకే దేన్నైనా ప్రత్యక్షంగా పరిశీలించడం ప్రధానం. తీరా ఆ పని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టిన తర్వాత అంత ఆసక్తిగా అనిపించకపోయినా, కెరియర్‌లో వృద్ధి ఉండదని తెలిసినా నిర్ణయం మార్చుకోవచ్చు. కొంత సమయం వృథా అయినప్పటికీ అనుభవం వస్తుంది. వాస్తవం తెలుస్తుంది. కలల ఉద్యోగాన్ని కనుక్కోడానికి సరైన సమయం అంటూ ఏదీ ఉండదు. విద్యార్థులు, ఇప్పటికే ఉద్యోగం చేస్తూ దాన్ని బోర్‌గా ఫీలవుతున్నవారు ఎవరైనా, ఎప్పుడైనా ప్రయత్నించవచ్చు. విద్యార్థి దశలో అయితే ఎక్కువ సమయం అందుబాటులో ఉంటుంది. దీంతో ఒకటి విఫలమైనా, మరికొన్ని ప్రయత్నించే అవకాశం ఉంటుంది. అదే డ్రీమ్ కెరియర్‌గా అనుకున్న దానిలో ఏవైనా లోపాలుంటే మళ్లీ పాత ఉద్యోగంలో కొనసాగే వీలుండటం ఇప్పటికే ఉద్యోగం చేస్తున్నవారికి అనుకూలాంశం.



Dribs and Drabs అంటే తెలుసా?

ఏదైనా భాషపై పట్టు సాధించాలంటే దానిలో వచ్చే కొత్త వ్యక్తీకరణలపైనా దృష్టిపెట్టాలి. Dribs and drabs, Expatiating ఆ కోవకు చెందినవే. ఈవారం వీటి అర్థాలూ, వాటిని వ్యక్తీకరణల్లో ఉపయోగించే విధానాన్నీ తెలుసుకుందాం.

Jayaram: I just do not know why Madhavarao paid dribs and drabs to his cousin. They are very small amounts which Madhavarao spent on his priority amounts. (మాధవరావు తన కజిన్‌కు చిన్న మొత్తాలను ఎందుకు ఇచ్చాడో తెలీడం లేదు. అవి చాలా చిన్న మొత్తాలు. వాటిని మాధవరావు తన ముఖ్యమైన పనులకు ఖర్చు పెట్టుకుంటాడు.)

Narasimham: I don't understand why he paid such small amounts to his cousin. They are of no use to Madhavarao. (మాధవరావు తన కజిన్‌కు ఎందుకంత చిన్న మొత్తాలు ఇచ్చాడో నాకర్థం కావడం లేదు. వాటి వల్ల మాధవరావుకు ఎలాంటి ఉపయోగం లేదు).

Jayaram: Madhavarao was interested in paying his cousin very small amounts of money. His cousin told him to pay a heavy amount which Madhavarao did not do.

(తన కజిన్‌కు చాలా చిన్న మొత్తాలు చెల్లించడమే మాధవరావుకు ఆసక్తి. తనకు పెద్ద మొత్తాన్ని ఇవ్వమని కజిన్ చెప్పినప్పటికీ మాధవరావు ఇవ్వలేదు).

Narasimham: Madhavarao is quite hoity-toity and knows how to torment his cousin. (మాధవరావు చాలా పొగరుబోతు, తన కజిన్‌ను ఎలా బాధించాలో బాగా తెలుసు.)

Jayaram: He is very good at teasing his cousin and never treats him politely.

(అతడికి తన కజిన్‌ను ఏడిపించడం బాగా తెలుసు, అతడిని ఎప్పుడూ గౌరవంగా చూడడు.)

Narasimham: That is the trouble with him. He is very good at expatiation. (అదే అతడితో చిక్కు. కానీ, ఏ విషయాన్నైనా చక్కగా వివరించగలడు).

Jayaram: He knows how to trouble his cousin and always teases him. He is that sort of person.

(అతడు తన కజిన్‌ను చాలా హింసిస్తాడు, ఎప్పుడూ నస పెడుతుంటాడు. అతడు ఆ రకమైన మనిషే).

ఎం. సురేశన్

MODERN ENGLISH USAGE

Notes:

1) **Priority** = Being treated as more important than the other (ఒకదాని కంటే ఎక్కువ ప్రాధాన్యమివ్వడం)

2) **Hoity-toity** = Arrogant (పొగరుబోతు)

3) **Teasing** = make fun of someone in a playful way (ఎవరినైనా ఆటపట్టించడానికి ఎగతాళి చేయడం)

Look at the following words from the conversation

1) **Dribs and drabs** = very small amounts of money (చాలా చిన్న మొత్తంలో డబ్బులు)

Ramarao: I do not know why Sankara Rao paid such small amounts of money to his cousin. They are not at all sufficient for his books and he had to borrow money from others.

(శంకరరావు తన కజిన్‌కు ఎందుకు అంత తక్కువ డబ్బులు ఇచ్చాడో తెలియడం లేదు. అవి పుస్తకాలకే సరిపోవడం లేదు, దాంతో ఇతరుల నుంచి డబ్బులు అప్పు తీసుకున్నాడు.)

Sekhar: Sankara Rao is always miserly. He did not pay his cousin enough money to buy books. He gave him dribs and drabs and asked him to be satisfied with it.

(శంకరరావు ఎప్పుడూ పిసినారే. అతడు తన కజిన్‌కు పుస్తకాలు కొనుక్కోడానికి తగినంత డబ్బులు ఇవ్వలేదు, అతడికి చిన్న మొత్తంలో డబ్బులు ఇచ్చి, దాంతో తృప్తిపడమన్నాడు.)

2) **Expatiating** = Move/wander about intellectually (మేధస్సుతో పనిచేయడం)

Narayana Rao: Ananda Rao is very good at wandering about intellectually. He is very good at any subject.

(ఆనందరావు మేధస్సుతో చాలా పనులు చేస్తాడు. అతడు ఏ విషయంలోనైనా నిష్ణాతుడే).

Srinivasa Rao: He is quite good at expatiating any subject. He is a highly intellectual person and knows how to answer any question.

(ఏ విషయాన్నైనా చెప్పడంలో అతడు చాలా నేర్పరి. చాలా మేధస్సు గల వ్యక్తి, ఏ విషయాన్ని ఎలా విశదీకరించాలో అతడికి బాగా తెలుసు.)